ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROMTADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
2-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 302, పేజీలు : 10+4 వెల : 6.50

మిజోరంలో ఓట్ల లెక్కింపు 4న 2లో

ఒడిశాలో ఘోర ప్రమాదం: 8 మంది దుర్మరణం 5లో

# 'సాగర్' వద్ద సిఆర్‌పి దళాల మొహరింపు



## జలవివాదంపై నేడు చర్చలు
## తెలంగాణ, ఏపి సిఎస్‌తో కేంద్ర కేబినెట్ సెక్రటరీ భేటీ

**హైదరాబాద్,డిసెంబర్ 1,ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదల విషయంలో యథాతస్థితి కొనసాగించాలని కేంద్ర హోంశాఖ కార్యదరి అజయ్‌కుమార్ భల్లా ఆదేశించారు. నాగార్జున సాగర్ జలాల విడుదలపై ఏపి, తెలంగాణ మధ్యనెలకొన్న వివాదం కేంద్ర హోంశాఖ స్పందించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వ కార్యదర్శులు, డిజిపిలతో శుక్రవారం కేంద్రహోంశాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.సాగర్ జలాల విడుదల విషయంలో నవంబర్ 29కి ముందు ఉన్న పరిస్థితి కొనసాగిస్తూ డ్యామ్ నిర్వహణన బాధ్యత కృష్ణానదియాజమాన్య బోర్డుకు, రక్షణబాధ్యతలు సిఆర్‌పిఎఫ్‌కు అప్పగించస్తున్నట్లు కేంద్ర హోంశాఖ కార్యదర్శి ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలు అంగీకరించాయి. తెలంగాణ ముఖ్యకార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ నవంబర్ 29వ తేదీ రాత్రి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దాదాపు 500 సాయుధ పోలీసులు ఎన్ఎస్‌పి డ్యామ్‌పైకి వచ్చి సిసి కెమెరాలు ధ్వంసం చేయడంతోపాటు 5,7నంబర్‌గేట్లు తెరిచి దాదాపు ఐదువేల క్యూసెక్కుల నీటిని విడుదలచేశారని ఆరోపించారు. తెలంగాణశాసన సభ ఎన్నికల నిర్వహణలో ఉండగా ఏపి ప్రభుత్వం చేసిన చర్య రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య సృష్టించింది. ఏపి ప్రభుత్వం ఈ విధమైన అతక్రమణలకు పాల్పడటం ఇది రెండోసారి. ఏపి చర్యలతో హైదరాబాద్‌నగరంతోపాటు పరిసరప్రాంతాలకు చెందిన రెండు కోట్ల మంది ప్రజలతాగునీటి అసరాలపై తీవ్ర ఆటంకం కలుగుతోందని ఆమె వివరించారు. 2014 నుంచి కొనసాగుతున్న మాదిరిగానే స్టేటస్‌కోని కొనసాగించాలని శాంతికుమారి కోరారు. సిఎస్‌తో శాంతికుమారితో పాటు డిజిపి అంజనీకుమార్, నీటిపారుదల కార్యదర్శి స్మితా సబర్వాల్,సాధారణ పరిపాలన అధికారి శేషాద్రి, హోంశాఖ కార్యదర్శి ముఖ్య జితేందర్,అదనపు డిజి ఎస్కే జైన్ ఐజి షానవాజ్‌కాశీం, ఈఎన్‌సి మురళీధర్ ఓఎస్‌డీ శ్రీధర్‌పాండే హాజరయ్యారు.

**నేడు ఉదయం హైబ్రీడ్ మోడ్‌లో ఏపి,తెలంగాణ సిఎస్‌లతో కేంద్ర కేబినెట్ సమావేశం:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కృష్ణానదీజలాల వివాదంపై కేంద్రం ప్రత్యేక దృష్టిసారించింది. శనివారం ఉదయం 11గంటలకు హైబ్రీడ్‌మోడ్ లో ఏపి తెలంగాణ ముఖ్య కార్యదర్శులతో కేంద్ర కేబినెట్ సమావేశం అవుతున్నారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రెండు రాష్ట్రాల సిఎస్‌లకు సమాచారం అందింది. శ్రీశైలం,నాగర్జునసాగర్ నీటివిడుదల విషయంలో ఈ సమావేశం ఉంటుంది. నాగార్జున సాగర్ వద్ద గురువారం తెల్లవారు జామున ఆంధ్రప్రదేశ్ పోలీసులతో నీటిపారుదల శాఖ అధికారులు దౌర్జన్యం సృష్టించారని తెలంగాణ సిఎస్ శాంతికుమారి ఫిర్యాదు చేయడంతో ఈ సమావేశం ఏర్పాటుచేస్తున్నారు.ఏపిమాత్రం తాము శాంతియుతంగా గేట్లు తీయాలని కోరామని కానీ వారు గేట్లు తెరవక పోవ డంతో మేము తెరుచుకోవాల్సి వచ్చిందని వివరణ ఇస్తున్నారు.

# విద్యలో వినూత్న సంస్కరణలు

## అన్ని స్థాయిల్లో ప్రయోగాత్మక మార్పులు
## కృత్రిమ మేధలో మరిన్ని అంశాలు
## సాంకేతిక విద్యలో కొత్త కోర్సులు
## విద్యాపరిస్థితిపై సమీక్షించిన సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు1 ప్రభాతవార్తప్రతినిధి:** విద్యా వ్యవస్థలో నిర్మాణాత్మకంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.విద్యార్థుల సృజనాత్మక శక్తిని గుర్తింపులో తీసుకుని వచ్చే దిశలో మనం విద్యను అందిస్తున్నామన్నారు.మన విద్యార్థులు ఈ మార్పులను అవగతం చేసుకుని విజ్ఞానాన్ని వృద్ధి చేసుకుంటున్నారన్నారు.మనం అను సరిస్తున్న బోధనా విధానాలు అత్యంత సరళంగా మారుతున్న వ్యవస్థీకృత పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తున్నాయన్నారు.సీఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖపై సమీక్షను నిర్వహించారు. విద్యావిధానం, సంస్కరణలు తదితరంశాలపై సమీక్షలో ప్రస్తావించి పలు సూచనలు చేసారు.పభుత్వరంగంలో పూర్వ ప్రాథమిక విద్యా దశనుంచి ఉన్నత విద్యాస్థాయి వరకు అనుహ్య మార్పులు మనం తీసుకుని వస్తున్నామన్నారు.ఆర్టీఫీషియల్ ఇంటెలిజెన్స్(ఎఐ)లో మరిన్ని అంశాలను చేర్చుకు నేందుకు చర్యలు చేపట్టామన్నారు. అకడమిక్ కమ్యూనిటీలో ప్రసిద్ధసంస్థలను భాగస్వామ్యం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.మన రాష్ట్ర విద్యార్థులపై అంతర్జాతీయ స్థాయిలో దృష్టి ఉం దన్నారు.పాఠశాలలస్థాయి నుంచే ప్రపంచ స్థాయిలో విద్యను అందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ పరీక్షా విధానంలోనే అనుహ్యంగా మార్పులు ఉంటాయన్నారు. అంతర్జాతీయ స్థాయి పరీక్షా విధానాలను మనం మన విద్యా వ్యవస్థలో తీసుకుని రావాలన్నారు.ఇప్పుడు ప్రపంచ విద్యారంగంలో పోటీని సృష్టించే దిశలో మన విద్యావిధానంలో మార్పు రావాలన్నారు. విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లు తమ యూనివర్శిటీకే పరిమితం కాకుండా ఇతర వర్శిటీలతో తరచు అనుసంధానం కావాలన్నారు. సాంకేతిక విద్యలో వస్తున్న మార్పులు ఎప్ప టికప్పుడు గమనించాలన్నారు. కొత్త కోర్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్సుల విషయంలో ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వర్చువల్‌గా విద్యను అందించే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. విద్యాసంస్థల్లో మెరుగైన ప్రమాణాలను పాటించడంతోపాటు అద్భుతమైన ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని సీఎంజగన్ అధికారులకు ఆదేశించారు. కృతిమ మేధస్సు(ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్సీ)ని విస్తృత స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. కృతిమ మేధోవిధానంపై మనం తీసుకుంటున్న విధానాలు ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు.మనం పరీక్షా విధానంలో తీసుకునే మార్పుల్లో కచ్చితంగా ఓపెన్ బుక్ విధానంలో పరీక్షలు అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.జాతీయ విద్యావిధానంలో కావాల్సిన కోర్సుల, లెర్నింగ్ ఆప్షన్లపై చర్చిం చాలన్నారు. పిల్లలకు ఎక్కడా కూడా ఉపాధ్యాయులు సరిపోలేదనే భావన ఉండకూద న్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్స్(ఐఎఫ్‌పీ) ఏర్పాట్లుపైన సీఎం జగన్ సమీక్షలో ప్రస్తావిం చారు.స్కూల్ పిల్లలకు టోఫెల్ సర్టిఫికెట్ పరీక్షలపై సీఎం జగన్ అధికారులకు కీలకా దేశాలు జారీ చేసారు.3 నుంచి 5 గ్రేడ్లు ప్రైమరీ విద్యార్థులకు టోపెల్ పరీక్షలు,ఉత్తీర్ణులైన వారికి టోపెల్ ప్రైమరీ సర్టిఫికేట్ ఇస్తామన్నారు,6 నుంచి 10 గ్రేడ్లు వారికి జూనియర్ టెఫెల్ పరీక్షలు ఉంటాయన్నారు.వీరికి జూనియర్ స్టాండర్ట్ టోఫెల్ పరీక్షలు ఏర్పాటు చేస్తామన్నారు. మొత్తం మూడుదశల్లో వీరికి టోపెల్ పరీక్ష, ≫2



తిరుమలలో అభిమానులనుద్దేశించి చేయి ఊపుతున్న చంద్రబాబు

# త్వరలో కార్యాచరణ

## ప్రజలకు సేవచేసే శక్తిసామర్థ్యాలివ్వాలని తిరుమలేశుని కోరుకున్నా: బాబు

**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు జాతి ప్రపంచంలో నంబర్ ఒన్‌గా ఉండాలనేది నా ఆకాంక్ష అని, అదే సంకల్పంతో పనిచేస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. తెలుగుజాతిని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలనే నా సంకల్పానికి శక్తిని ప్రసాదించమని వేంకటేశ్వరస్వామిని ప్రార్థించానన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత నాగరికత భారతదేశం సొంతమని, అందులో తెలుగుజాతి ప్రత్యేకమన్నారు. తెలుగుజాతి అగ్రస్థానంలో ఉండాలని స్వామి వారిని వేడుకున్నానని ≫2

# కరవు నుంచి కాపాడండి

## గవర్నర్ నజీర్‌కు విన్నవించిన కాంగ్రెస్ నేతలు



శుక్రవారం గవర్నర్ నజీర్‌కు వినతిపత్రి అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

**విజయవాడ, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఏపి గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితిపై ఏపిసిసి శుక్రవారం మెమొరాండం సమర్పించింది. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో కరువు కాటకాలనుండి తలెత్తుతున్న అత్యంత దుర్భరమైన పరిస్థితులను చక్కదిద్దడంలో గవర్నర్ వెంటనే జోక్య చేసుకోవాలని కోరారు. 12 జిల్లాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం వుందని, ఇతర జిల్లాల్లో కరువు ప్రభావితం చేస్తుందన్నారు. అలాగే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందున ఈ సంక్షోభం నెలకొన్నదన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రకటించిన ప్రాజెక్టులను ఇప్పటివరకు పూర్తి చేయలేదని, పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులన్నీ రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. ఇప్పటికే రైతులు ఆత్మహత్యలు పరిస్థితి తీవ్రతను తెలుపుతోందన్నారు. ఈ సీజన్ లోనే ఇలా వుంటే వేసవి వస్తే మరింత నీటి కరువు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో వైసిపి ప్రభుత్వం 7 జిల్లాల్లోని 103 మండలాలు మాత్రమే కరవు బారిన పడినట్లు ప్రకటించిందన్నారు. కానీ దాదాపు 450 మండలాలు దెబ్బ తిన్నాయని, పల్నాడు, మాచర్ల, వెల్దుర్తి మండలాల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి దాపురించిందన్నారు. శ్రీకాంత్ అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే తాను రు.50వేల ఆర్థిక సాయం చేశానన్నారు. నివారణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అలాగే రైతు రుణమాఫీ ప్రకటించాలన్నారు. ఈ సందర్భంగా మొత్తం 6 డిమాండ్లతో కూడిన మెమొరాండాన్ని గవర్నర్‌కు అందించారు. 450 మండలాలను కరువు పీడిత మండలాలుగా గుర్తించాలని, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు రు.25 లక్షల ఆర్థిక సాయం చేయాలని, కరవు వల్ల పంట నష్టపోయిన రైతుకు రూ.50 వేలు ఇవ్వాలని, కౌలు రైతులకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని, కూలీలు వలస వెళ్లకుండా 100 ≫2

# జనసేనకు పటిష్టమైన యువసేన

## జెఎస్పీ నేత పవన్ కల్యాణ్
## ఆరు లక్షలమంది యువ కార్యకర్తలున్నారు
## అవమానమైనా, దెబ్బపడినా మరువలేను: పవన్



**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనకు ఉన్న యువశక్తిని చేసి భారతీయ జనతా పార్టీ నేతలు ఆశ్చర్యపోయారని జెఎస్పీ వ్యవస్థాపకుడు,చలనచిత్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ కొణిదల వ్యాఖ్యానించారు. మన పార్టీ కార్యకర్తల చిత్తశుద్ధి వల్లే జనసేనకు ఢిల్లీలో గుర్తింను వచ్చింది.ఆరు లక్షలమంది యువ కార్యకర్తలున్న పార్టీ మనదేనన్నారు.మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాయలయంలో జరిగిన పార్టీవిస్తృత స్థాయి సమావేశంలో పవన్ కల్యాణ్ అత్యంత ఉద్వేగంతో మాట్లాడుతూ తనను,తన భావజాలాన్ని నమ్మే యువత వెంట వస్తున్నారన్నారు.ఇంత మంది అభిమానుల బలం మనకు ఉందన్న గర్వం రాకూడదన్నారు. పొరుగు రాష్ట్రాల యువత కూడా మనకు మద్దతిస్తున్నారన్నారు.యువత ఆదరణ చూస్తే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 8చోట్ల పోటీ చేసామన్నారు. ఖమ్మం, మధిర, కూకట్‌పల్లి, దుబ్బాక ఎక్కడికి వెళ్లినా యువత పెద్దఎత్తున తరలివచ్చారన్నారు.వైకాంగ్రెస్‌కు భావజాలం అంటూలేదు, ఎందుకోసం వారు పనిచేస్తున్నారో వారికే తెలి యదన్నానరు.అన్న ముఖ్యమంత్రి కావాలని, అందుకోసం పని చేస్తున్నామని చెబుతున్నామన్నారు.తాను ఏం చేసినా దేశ సమగ్రత గురించే ఆలోచిస్తానన్నారు. సమాజాన్ని ఎలా చూస్తున్నామనే దానిపై జనసేనలో స్పష్టమైన అవగాహన ఉందన్నారు.హైదరాబాద్‌లో యువత ఓటింగ్‌కు దూరంగా ఉండటం చాలా బాధ అన్పించిందన్నారు. తన సినిమాల ఆపేసినా, తాను బసచేసిన హోటల్‌కు వచ్చి బెదిరించి ఇబ్బంది పెట్టినా, మన పోరాటం మనమే చేసుకున్నామన్నారు.తమపై జరిగిన దాడులు, ఇతర అరాచకాల గురించి ఏనాడు జాతీయ స్థాయి నాయకుల వద్దకు వెళ్లి మీ సహాయం కావాలని చేయిచాచి ఆడగలేదన్నారు. ఎందుకంటే ఇది మన నేల, మన పోరాటం కుదిరితే మనం వారికి బలం అవ్వాలన్నారు.మనం బలం చూపించకపోతే గుర్తింపు ఇవ్వరు, పోరాటం చేసేయ వాళ్ళనే వారు గుర్తిస్తారు,.స్వార్థం వదిలేయాలని నాయకులను కోరుతున్నా, చేసే పని,పోరాటమే మనకు గుర్తింపు ఇస్తుందన్నారు.వైకాంగ్రెస్ పార్టీ నేతలు వేసే కులాల ఉచ్చులో చిక్కుకోవద్దని పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ సూచించారు. ఏపీ సుస్థిరత,సమైక్యత,అభివృద్ధికోసమే తెలుగుదేశంతో పొత్తు పెట్టుకున్నామన్నారు. ≫2

# రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిన భూమి రిజిస్ట్రేషన్లు

## సర్వర్ ఇబ్బందులే కారణం!

**విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్లు నేడు నిలిచిపోయాయి,దాదాపు రాష్ట్రమంతటా భూలావాదేవిల నిమిత్తం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చిన వారు పెద్ద సంఖ్యలో ఇబ్బంది పడ్డారు.ఆధార్ కేవైసీ రిజిస్ట్రేషన్ సమయంలో సర్వర్ ఓపెన్ అవకపోవడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయినట్లు ఆయా రిజిస్ట్రేషన్ కార్యాలయాల అధికారులు చెబు తున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ఇదిగో ,అదిగో సర్వర్ ఓపెన్ అవుతుందంటూ భూ క్రయ, విక్రయదారులు గంటల తరబడి ఎదురు చేసారు.ఈ రోజు ఉదయం సర్వేర్లు ఓపెన్ అవుతున్న సమ యంలో సాంకేతికసమస్యంటూ ఒక్క సారిగా నిలిచిపోయాయి.ఆ తరువాత అదే సమస్య కొనసాగింది. ఎప్పుడో ఉదయమే రిజి స్ట్రేషన్ల కోసం రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చిన వారు చేసేది లేక ఊసు రోమంటూ తిరిగి వెళ్ళారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా సాంకేతిక సమస్య కారణంగా ఈ పరిస్థితి ఏర్ప డినట్లు సమాచారం. రాత్రికి సమస్య పరిష్కారమవుతుందనే ఆశాభావాన్ని అధికారులు వ్యక్తం చేసారు. ఏపీలో తరచు సర్వర్లు తెరుచుకోలేదనే కారణంతో రిజిస్ట్రేషన్లు తరచు నిలిచిపోతున్న పరిస్థితులు న్నాయి. అవి తెరుచుకునే సమయానికి సాయంత్రం దాటిపోవడంతో ఏపీలో రాత్రుళ్లు కుడా రిజిస్ట్రేషన్లు చేస్తున్న పరిస్థితులున్నాయి.

# ఐఆర్‌ఆర్ కేసు జనవరి 5కు వాయిదా

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఐఆర్ ఆర్ కేసులో విపక్షనేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు శుక్రవారం విచారణ జరిపింది.అమరావతిలో ఐఆర్ రోడ్డు అనలైన్ మెంటు వ్యవహారంలో అప్పటి పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ వ్యక్తిగత ప్రయోజనాల కోసం,తమ బంధువులకు,మిత్రులకు మేలు చేసుకున్నారన్న సీఐడీ ఆరోపణ. చంద్రబాబు విజయవాడ సమీపంలో ఉండవల్లి కరకట్టపై నివాసముండే ఇళ్లను ఆయన ద్వారా లబ్దిపొందిన లింగమనే రమేష్ ఇచ్చారన్నది సీఐడి ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే చంద్రబాబు విషయంలో తొందరపాటు పడవద్దని ఆదేశించింది. మరో వైపు విజయవాడ ఏసీబి కోర్టులో సీఐడీ చంద్ర బాబుపై వేసిన పిటివారెంట్‌లపై ≫2

# తాడిపత్రిలో మళ్లీ వేడెక్కుతున్న రాజకీయం

## సవాళ్లు, ప్రతిసవాళ్లతో జెసి, పెద్దారెడ్డి వర్గాలు
## జెసి ఇల్లును ముట్టడిస్తామన్న పెద్దారెడ్డి వర్గీయులు
## చేతనైతే మా ఇంటి ముట్టడికి రావాలని జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రతి సవాల్



**అనంతపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఎమ్మెల్యే పెదారెడ్డి-మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి వర్గాల మధ్య మళ్లీ సవాళ్లు, ప్రతి సవాళ్లు మొదలయ్యాయి. రెండు వర్గాల సవాళ్లు, ప్రతి సవాళ్లతో తాడిపత్రిలో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న టెన్షన్ వాతావరణం మళ్లీ చోటు చేసుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. తాడిపత్రిలోని పుట్లూరు రోడ్డులో జగనన్న లేఔట్ల పథకం కింద గృహ నిర్మాణం పనులను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు గృహ నిర్మాణ శాఖ అధికారులు పరిశీలించారు. జగనన్న లేఔట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశించారు. ఇదిలా ఉండగా టిడ్కో ఇళ్ల ముట్టడికి డిసెంబర్ 4న తరలి రండి అంటూ టిడిపి నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సోషియల్ మీడియాలో పోస్టర్ విడుదల చేసినట్లు తెలుస్తోంది. టీడీపీ వారు విడుదలచేసిన ఈ పోస్టర్‌పై వైసీపీ నాయకుడు కందిగోకుల మురళీ ప్రసాద్‌రెడ్డి స్పందిస్తూ తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంచి పనులు చేస్తుంటే జెసి ప్రభాకర్‌రెడ్డి అడ్డుకుంటున్నారని, ఇటీవల తాడిపత్రిలో సామాజిక సాధికర బస్సు యాత్ర విజయవంతం కావడంతో జెసి సోదరులకు నిద్ర పట్టడం లేదని ధ్వజమెత్తారు. డిసెంబర్ నెలాఖరులోపు టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించేందుకు ఎమ్మెల్యే నిర్మాణం పనులను వేగవంతం చేస్తుంటే ఆయనకు మంచి పేరు వస్తుందని టిడ్కో ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారని కందిగోకుల మురళీ వివరించారు. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి టిడ్కో ఇళ్ల ముట్టడి చేపడితే, తాము జెసి ప్రభాకర్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని సవాల్ చేశారు. దీనిపై మళ్లీ శుక్రవారం రాత్రి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ≫2



ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ శుక్రవారం దుబాయిలో ప్రధాని మోడీతో భేటీ దృశ్యం

# మిచౌంగ్ తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో వానలు!

## అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాల సిఎస్‌లకు కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ సూచన

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళా ఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం తఫానుగా మారొచ్చని విజయవాడ(అమరావతి) వాతావరణ కేంద్రం అధికారులు స్పష్టం చేసారు. ఈ ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. అల్పపీడరం అది శనివారానికి తీవ్రవాయిగుండంగా మారుతుందని తెలిపారు. ఈ విషయంలో ఒక స్పష్టత ఉందని వివరించారు. క్రమంగా తుఫానుగా మారుతుంది. రాగల నాలుగైదు రోజుల పాటు రాష్ట్రం సాధారణ వాన జల్లుల నుంచి భారీ వర్షాలు కురుస్తాయి. మంగు(ముసురు)'వాతవరణ ఏర్పడే అవకాశం ఉంది. పశ్చిమ- వాయవ్య దిశగా కదులుతూ ఆదివారానికి ఈ వాయుగుండం తుఫాను మారే అవకాశాలు అధికంగా ఉన్నాయని చెబుతున్నారు. మిచౌంగ్ తుఫానుకు అధికారు పేరునె పెట్టారు. మిచౌంగ్ తుఫాను సోమవారం సాయంత్రానికి చెన్నయి- మచిలీపట్టణం మధ్య తీరం తాటే అవకాశం ఉందంటున్నారు. తుఫాను ప్రభావంతో ఆదివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే సూచనలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ తుఫాపుప్రభావంతో సముద్రంలో అల్లకల్లోల పరిస్థితులు. తీర ప్రాంతంలో ఈదురుగాలు భారీ వేగంతో వీచేఅవకాశం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్ళోద్దని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. తుఫాను ప్రభావంతో కోస్తా ,ఉత్తర కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో పాటు రాష్ట్రంలోని ఇతరప్రాంతాల్లోను వానలు కురుస్తాయి. ఈ పరిణామాల నడుమ మన రాష్ట్రంతో పాటుగా తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలపై తఫాన్ ప్రభావం అధికంగా ఉండే అవకాశాలు ఉండటంతో ఆయా రాష్ట్రాల సీఎస్‌లకు కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసారు. వీడియో కాన్ఫ్రెన్స్‌లో కచ్చితంగా ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా ప్రత్యమ్నాయ, పునరావాస చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో మన రాష్ట్రం పక్షాన ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహార్‌రెడ్డి, డీజీపీ కె. రాజేంద్రనాథ్‌రెడ్డి, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి, సీసీఎల్‌ఏ జి, సాయిప్రసాద్, అదనపు డీజీ ఎస్. బాగ్చి. ఎస్ఇబీ డైరెక్టర్ రవి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5కు వాయిదా

విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను జనరి 5వ తేదీకి వాయిదా వేసింది.

## దేశంలో కరోనా తాజా కేసులు-71

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 71 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,02,015కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,365మంది కోలుకోగా 352 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# విద్యలో వినూత్న సంస్కరణలు

ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష జరుగుతుందన్నారు. ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష జరిగిందన్నారు. జూనియర్ స్టాండర్డ్ స్థాయిలో లిజనింగ్, రీడింగ్, స్పీకింగ్ నైపుణ్యాల పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్షల కోసం విద్యార్ధులను, టీచర్లను సన్నద్ధం చేసేలా ఇ- కంటెంట్ రూపొందించాలని సీఎం జగన్ ఆదేశించారు. విద్యార్థులకు ట్యాబులు పంపిణీ, వారు వినియోగిస్తున్న తీరుపై సీఎం జగన్ అధికారులు వివరించారు. ట్యాబులు ఎక్కడ మరమ్మత్తు వచ్చినా వెంటనే దానికి రిపేరు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఎస్ఓపీ తయారు చేసామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ట్యాబులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా, వెంటనే ఫిర్యాదు చేయడానికి వీలుగా ఒక ఫిర్యాదు నంబరును స్కూల్లో ఉంచాలన్నారు. ఏ సమస్య వచ్చినా, రెండు మూడు రోజుల్లో పరిష్కరించి తిరిగి విద్యార్ధులకు అప్పగిస్తున్నామని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి టెన్త్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని అధికారులు వెల్లడించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందిగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఎక్కడా ప్రశ్నా పత్రాల లీకేజీలకు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. నో మెబైల్ జోన్స్ గా పరీక్షా కేంద్రాలను మార్చామన్నారు. ఎవ్వరికి కుడా మొబైల్ అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఈ చర్యలు కారణంగా టెన్త్ పరీక్షలు సమస్యలు లేకుండా జరుగుతున్నా యన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లోను ఇలాంటి చర్యలే తీసుకున్నామన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ కొన సాగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ పూర్తి స్థాయిలోచేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 1000 ప్రభుత్వ పాఠశాలలు సీబీఎస్ఈఅఫిలియట్ అయ్యాయన్నారు. మిగిలిన స్కూళ్ళలో కుడా చేసేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు, నేడు కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రాధాన్యతాక్రమంలో పనులు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. విద్యావ్యవస్థలో మనం తీసుకుని వస్తున్న మార్పులు మంచి ఫలితాలను తీసుకుని వస్తున్నాయని సీఎం జగన్ అన్నారు. పేద విద్యార్ధులకు ఈ మార్పులు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. ప్రతి విద్యార్ధి ఇంగ్లీషు మాధ్యమంలో చదువుకుంటున్నాడన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం లేదనే దిశలో విపక్షాలకు అనుకూల మాధ్యమాలు కట్టుకథలు అల్లుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధుల్లో ఎంతో మార్పు వస్తుందన్నారగ్లోబల్‌గా ఎడ్యుకేషన్ మాప్‌లో ఏపీ ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించాలన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి జరగాలని, అందుకు విధానంలో మార్పులు కావాలన్నారు. ఉన్నత విద్యలో విజ్ఞాన సృష్టి, సృజనాత్మకత అధికంగా ఉండాలని సీఎం సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారు(విద్యాశాఖ) ఆలూరి సాం బశివారెడ్డి, ఏపీఈడబ్ల్యుఐడీసీ చైర్మన్ నాగార్జున యాదవ్. పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్య దర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్‌కుమార్, ఆర్ధికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, పాఠశాల విద్యాశాఖ(మౌలికసదుపాయాలు) కమిషనర్ కాటమనేని భాస్కర్, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ కె. హేమచంద్రారెడ్డి, ఎస్ఎస్ఏ ఎస్పీడీ బి.శ్రీనివాస రావు, ఏపీఎస్ఎఫ్ఎల్ ఎండీ మధుసూదనరెడ్డి, గవర్నమెంట్ ఎగ్జామ్స్ డైరెక్టర్ డి.దేవానందరెడ్డి, నాడు, నేడు టెక్నికల్ డైరెక్టర్ మనోహారరెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కరవు నుంచి కాపాడండి

రోజుల కంటే ఎక్కు వగా ఉపాధి చర్యలు చేపట్టాలని, వేసవిలో రాబోయే నీటిఎద్దడిని కట్టడి చేసే చర్యలు వెం టనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి సిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు మస్తాన్ వలీ, సుంకర పద్మశ్రీ, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి గురునాథం, సిటి కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో మళ్లీ వేడెక్కుతున్న రాజకీయం

వైసీపీ వారికి సవాల్ విసరడం చర్చనీయాంశంగా మారింది. వైసీపీ వారికి దమ్ముంటే మా ఇంటి ముట్టడికి రావాలంటూ కందిగోకుల మురళీ ప్రకటనపై మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సవాల్ విసిరారు. టిడ్కో ఇళ్ల లబ్దిదారులతో కలిసి తన ఇంటిని ముట్టడిస్తామని వైఎస్ఆర్‌సిపి నాయకులు చెబుతున్నారని తన ఇంటి వద్దకు వస్తే లబ్దిదారులకు ఇవ్వాల్సిన మొత్తాలను చెల్లించాల్సి ఉంటుందన్నారు. టిడ్కో ఇళ్లకు డబ్బులు కట్టిన వారికి ఎర్రగుంటపల్లి స్థలాలు ఇస్తామని అధికారులు చెబుతున్నారని, ఇక్కడ బబ్బులు కట్టిన వారికి అక్కడ ఎలా ఇస్తారో చెప్పా లని ఆయన సవాల్ విసిరారు. టిడ్కో ఇళ్ల లబ్దిదారుల సొమ్మును ప్రభుత్వం వాడుకుందని నోటీసులు ఇవ్వకుండా 670 లబ్దిదారుల ప్లాట్లను రద్దు చేశారని జెసి ప్రభాకర్‌రెడ్డి వివరించారు.



తిరుమల శ్రీవారి ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు

## త్వరలో కార్యాచరణ

అన్నారు. భారతదేశం ప్రపంచంలో అగ్ర స్థానంలో ఉండాలనేది నా ఆకాంక్ష అన్నారు. కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాదాలచెంత పుట్టి, అంచెలంచెలుగా ఎదిగి ప్రజాసేవకు అంకితమయ్యానన్నారు. త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తానని చంద్రబాబు వెల్లడించారు. ప్రజలకు సేవచేసే శక్తి, సామర్థ్యాలు ఇవ్వాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నానన్నారు. ధర్మాన్ని కాపాడాలని ప్రార్థించానన్నారు.

**మా ఇంటిదైవం వేంకటేశ్వరస్వామి:** వేంకటేశ్వరస్వామి మా ఇంటిదైవమని, ధర్మం ప్రకారం ఆయన చెంత పెరిగానని, ఏ పనైనా ఆయన్ను తలచుకునే ప్రారంభిస్తానన్నారు. 2003లో శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సమయంలో అలిపిరిలో తనపై దాడి జరిగినపుడు 24క్లైమోర్‌మైన్స్ నుండి తనను రక్షించి ప్రాణ బిక్షపెట్టాడని గుర్తుచేశారు. మొన్ననాకు కష్టం వచ్చినపుడు కూడా వేంకటేశ్వరస్వామికి మొక్కుకున్నానని, మొదటగా ఆయన దర్శనం చేసుకున్న తరువాతే మిగతా కార్యక్రమాలు చేపట్టాలని అనుకున్నానన్నారు. నా కష్టసయంలో తెలుగురాష్ట్రాల ప్రజలతో బాటు ప్రపంచంలోని వివిధ దేశాలలోని తెలుగుప్రజలు మద్దతుగా నిలిచారన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. మనంచేసే పనులకు దైవసంకల్పం, సహకారం ఉండాలని, అప్పుడే అవి విజయవం తం అవుతాయని బాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

**సాంప్రదాయాలు పాటిస్తూ:** అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఆయన సాంప్రదాయాలు పాటిస్తూ ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. అదే తరహాలో శుక్రవారం ఉదయం సతీమణి నారాభువనేశ్వరి, మాజీమంత్రులు గంటా శ్రీనివాసరావు, ఎన్, అమరనాధరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, గాలి భానుప్రకాశ్, బొజ్జల సుధీర్‌రెడ్డి, తిరుపతి, చిత్తూరు జిల్లాకు చెందిన రాష్ట్రపార్టీ నాయకులతో కలసి చంద్రబాబు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయం మహాద్వారం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయం లోపల తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన చంద్రబాబు దంపతులు ఆనందనియంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జనసేనకు పటిష్టమైన యువసేన

పొత్తు గురించి వ్యతిరేకంగా మాట్లాడే వారు వైకాంగ్రెస్ కోవర్టులేనన్నారు. తాను మొదటి నుంచి పదవులు కోరుకోలేదన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రజలకు సేవ చేయాలనుకున్నా అన్నారుస్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ కలిసి పనిచేసాయన్నారు. వైకాంగ్రెస్‌ను తట్టుకునేందుకు టీడీపీ జనసేన కలిసి పనిచేస్తున్నాయన్నారు. వీళ్ళు మన జనబలం చూసి జడుసుకుంటు న్నారన్నారు. అందుకే అక్రమమార్గాల్లో మన కార్యకర్తలను బెదిరించాలని చూస్తున్నారన్నారు. మెగాస్టార్, సూపర్‌స్టార్‌ను కుడా వీళ్ళు బెదిరిస్తారన్నారు. అవమానం జరిగినా, దెబ్బపడినా ఎప్పటికి మరిచిపోను అన్నారు. ఒక కులం మీద రాజకీయాలు నడపలేం అన్నారు. అది సాధ్యం కాదన్నారు. ఓడిపోయినప్పుడు మనకు అండగా ఎవ్వరుంటారో అన్నదే ముఖ్యం అన్నారు. పార్టీ నుంచి వెళ్ళిపోతామని అనేక మంది బెదిరించారు. ఇష్టం లేకుంటే వెళ్ళి పోవాలన్నారు. ఆ నాయకులకు చెప్పా. మాకు ప్రజలు ముఖ్యం నాయకులు కాదని స్పష్టం చేసానన్నారు. మనం టీడీపీతో కలిసి నడుస్తున్నామన్నారు. వెనుక నడవడం లేదన్నారు. షణ్ముక వ్యూహంతో చెప్పినవన్ని అమలు చేస్తామన్నారు. జగన్ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడాలని ప్రయత్నించినా, దొంగ ఓట్లు చేర్పించినా ప్రజాబలం తలదించుకోక తప్పదన్నారు. పార్టీ నాయకులు నాగేంద్రబాబు కొణిదేల, మనోహర్ నాదెండ్ల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 02-12-2023, శనివారం
శ్రీ శోభకృత నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
పంచమి సా.5.14,
పుష్యమి సా.6.54, వర్జ్యం లేదు,
దు.ఉ.6.21-7.05
శుభసమయం లేదు, అనురాధ కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

# మిజోరంలో ఓట్ల లెక్కింపు 4న

**ఐజ్వాల్,డిసెంబరు 1:** ఈశాన్యరాష్ట్రం మిజోరమ్ లో ఓట్లలెక్కింపు తేదీని ఎన్నికల సంఘం మార్చింది. మొత్తం ఐదు అసెంబ్లీలకు జరిగిన పోలింగ్ తర్వాత ఓట్లలెక్కింపు మూడో తేదీ జరుగుతుందని ముందుగానే ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం మిజోరమ్ రాష్ట్రంలో మాత్రం నాలుగో తేదీనే ఓట్లలెక్కింపు జరుగుతుందని ప్రకటించింది.

మిజోరమ్ ఎన్‌జిఒ కోఆర్డినేషన్ కమిటీ నిరసనన ప్రదర్శనలు అధికంగా ఉన్నం దున శాంతిభద్రతలను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని, అందువల్లనే ఓట్లలెక్కింపును ఒకరోజు వాయిదా వేయకతప్పలేదని వెల్లడించింది. ఓట్లలెక్కింపు ఆదివారం రోజు వచ్చిందని, ఆరోజు క్రైస్తవులకు పర్వదినం అని ఓట్ల లెక్కింపును మార్చాలని ఎన్‌జిఒసిసిడిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించి వివిధ గ్రూపుల నుంచి అనేక విజ్ఞప్తులు, ఫిర్యాదులు వచ్చాయని, తేదీని మార్చాలని ఒక్కటే డిమాండ్‌గా వచ్చి నందున నాలుగోతేదీ ఎన్నికల ఓట్లలెక్కింపు నిర్వ హించేందుకు నిర్ణయించామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

# తెలంగాణలో రీపోలింగ్ లేదు

**49 కేంద్రాల్లో కౌంటింగ్**

**ఈసారి 13వేల కేసులు నమోదు**

**తొలుత పోస్టల్ బ్యాలట్‌ల లెక్కింపు**

**మీడియాతో సిఇఒ వికాస్‌రాజ్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్1:** తెలంగాణలో 2018 ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ దాదాపు 3శాతం తగ్గిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) వికాస్‌రాజ్ తెలిపారు. ఈ ఎన్నికల్లో ఇప్పటి వరకు అందిన వివరాల ప్రకారం 71.34శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయిందని, థర్డ్ జెండర్ వాళ్లు కూడా ఎక్కువ సంఖ్యలో ఓటు వేశారని వివరించారు. శుక్రవారం ఆయన బిఆర్‌కెఆర్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయిందని, పరిశీలకుల సమక్షంలో పోలైన ఓట్ల వివరాల పరిశీలన కొనసాగుతోంది, ఇది పూర్తవగానే పోలింగ్ శాతం పూర్తి స్పష్టత వస్తుందని తెలిపారు. 79 నియోజకవర్గాలలో 75శాతానికి పైగా పోలింగ్ జరిగిందని, డిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపు కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని, మొత్తం 49 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. రాష్ట్రంలో రీపోలింగ్‌కు అవకాశం లేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇప్పటి వరకు అందిన వివరాల మేరకు రాష్ట్రంలో అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 90.03 శాతం, అత్యల్పంగా 46.56శాతం పోలింగ్ నమోదైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16,005 మంది వృద్దులు, 9,459 మంది దివ్యాంగులు హోం ఓటింగ్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 1,80,000 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని, థర్డ్ జెండర్ కూడా ఎక్కువ సంఖ్యలో ఓటు వేశారు. 27,094 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, 7591 కేంద్రాల వెలుపల సీసీటీవీ సదుపాయం కల్పించామన్నారు. లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని, 40 కంపెనీల బలగాలతో భద్రత కల్పిస్తున్నామని, స్ట్రాంగ్ రూంల వద్ద సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. లెక్కింపు కేంద్రాల్లో 1766 లెక్కింపు టేబుళ్లు, 131 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఉంటాయని తెలిపారు. ఆరు నియోజకవర్గాలలో 500కి పైగా పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ 28 టేబుళ్లు ఉంటాయని తెలిపారు. కౌంటింగ్ రోజు ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమవుతుందని, 8-30 గంటల నుంచి ఈవీఎంల లెక్కింపు మొదలవుతుందని స్పష్టం చేశారు. మొదటి ఆధిక్యం 10.30 ప్రాంతంలో తెలిసే అవకాశం ఉందని తెలిపారు. చిన్న నియోజకవర్గాల్లో ఉదయం 10.30కు తొలిరౌండ్ ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ప్రతి టేబుల్‌పై మైక్రో అబ్జర్వర్, ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు అసిస్టెంటు ఉంటారు. ప్రలోభాలు, ఉల్లంఘనలకు సంబంధించి గతం కంటే ఈసారి ఎక్కువ కేసులు నమోదయ్యాయి. 2018లో 2,400 కేసులు ఉంటే, ఇప్పుడు 13,000 కేసులు నమోదయ్యాయి. కొందరు మంత్రులపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారని ఆయన వివరించారు.

## వార్తాఫలం

**మేషం :** ఉన్నతాధికారులతో సంబంధాలను బలపరచుకుంటారు. ఆర్థికంగా అదనపు భారం ఉండవచ్చు.

**వృషభం :** కుటుంబ పురోభివృద్ధికి విశేషంగా కృషి చేస్తారు. ఋణాలు సద్వినియోగం అవుతాయి.

**మిథునం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలు మీకు అనుకూలంగానే ఉంటాయి. వాహన యోగం.

**కర్కాటకం :** జీవితభాగస్వామికి విలువైన బహుమతులు కానుకగా ఇస్తారు. ఋణాలు చేస్తారు.

**సింహం :** పొదుపు పై దృష్టి సారించి మంచి ఫలితాలు సాధిస్తారు. వాహన సౌఖ్యం.

**కన్య :** విద్యా విషయాలకు సంబంధించిన కృషి ఫలిస్తుంది. సంతాన పురోగతి బాగుంటుంది.

**తుల :** మీపై వైరివర్గం చేసే ప్రచారాలు మీ మీద ఏమాత్రం ప్రభావం చూపవు. ధనలాభం.

**వృశ్చికం :** వృత్తి, ఉద్యోగాల పరంగా అదనంగా బాధ్యతలు నిర్వహించవలసి వస్తుంది.

**ధనుస్సు :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. దూరప్రాంత వ్యవహారాలు అనుకూలం.

**మకరం :** వ్యాపారంలో రొటేషన్ బాగుంటుంది. ప్రతి రోజూ హనుమాన్ చాలీసా పఠించండి.

**కుంభం :** నామినేటెడ్ పదవులు లభించే సూచనలు ఉన్నాయి. శాశ్వత విరోధం కొందరితో తప్పదు.

**మీనం :** ఆత్మీయ వర్గం, మీరు ఆశ పెట్టుకున్న వాళ్ళు మీ ఊహలను తలక్రిందులు చేస్తారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కెం, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:01/12/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 368859
2nd Prize Rs.7000/- 36710
3rd Prize Rs.3500/-
03464 06165 07228 08357 09045
35076 52733 57565 63038 96123
4th Prize Rs.200/-
1057 1253 3583 3688 4189 5393 5941
6193 6273 8694
5th Prize Rs.100/-
1063 3752 4637 5253 5460 5512 5716
7017 8134 9218
6th Prize Rs.50/-
0032 1455 2515 3990 6013 7714 9250
0162 1517 2654 4162 6022 7771 9254
0166 1599 2727 4380 6156 7927 9276
0187 1683 2809 4593 6280 7965 9359
0222 1712 2856 4738 6345 8015 9372
0469 1754 3015 5125 6599 8239 9457
0528 1783 3028 5394 6667 8334 9546
0850 1804 3061 5560 6934 8504 9847
1005 1814 3108 5606 6946 8508 9896
1033 1986 3329 5693 7066 8522 9998
1047 2221 3373 5737 7122 8549
1145 2255 3406 5818 7263 8700
1335 2308 3534 5823 7321 8759
1416 2432 3953 5850 7591 8942
1454 2460 3956 5976 7606 9184

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 415193
2nd Prize Rs.7000/- 21430
3rd Prize Rs.3500/-
00193 05072 16977 19376 40478
55279 63295 84676 94526 98230
4th Prize Rs.200/-
0789 1169 2654 3048 4624 5038 5712
6744 7635 9998
5th Prize Rs.100/-
0958 2927 4058 4255 4286 4496 5978
6762 6934 8409
6th Prize Rs.50/-
0259 1987 3072 4459 5865 7592 8805
0282 2002 3368 4633 5925 7639 8814
0549 2108 3379 4649 6046 7658 8869
0592 2165 3457 4756 6081 7662 8894
0722 2252 3462 4826 6119 7665 9083
0795 2277 3510 4847 6270 8000 9242
0834 2293 3788 5223 6838 8169 9384
0961 2297 3930 5291 6873 8194 9583
0972 2406 3966 5384 6932 8338 9654
1009 2526 4046 5388 6945 8349 9842
1062 2567 4158 5393 6978 8364
1382 2793 4167 5467 7053 8498
1450 2797 4196 5689 7140 8570
1568 2851 4328 5702 7158 8778
1837 3014 4429 5818 7206 8804

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:01/12/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 682964
2nd Prize Rs.7000/- 91051
3rd Prize Rs.3500/-
00625 19029 46925 47877 53064
60501 65951 73854 84229 93284
4th Prize Rs.200/-
0929 1254 2163 3039 3714 4488 6736
7111 7233 9443
5th Prize Rs.100/-
0035 2818 5012 6778 7248 7418 8246
8386 8460 9517
6th Prize Rs.50/-
0168 2255 3423 4155 5676 7047 8335
0386 2329 3555 4408 5722 7070 8438
0947 2339 3641 4728 5780 7451 8511
0957 2489 3666 4763 5820 7464 8769
0971 2538 3667 4809 5953 7733 8890
1354 2597 3676 4892 6008 7781 9008
1379 2713 3814 5033 6017 7783 9138
1596 2962 3828 5103 6278 7835 9338
1709 2976 3831 5195 6545 7858 9626
1745 3098 3845 5334 6611 7875 9793
1774 3112 3862 5347 6617 7925
1929 3116 3867 5405 6650 8123
2039 3210 3934 5497 6675 8133
2207 3313 4085 5547 6847 8145
2237 3330 4107 5589 7007 8225

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 574351
2nd Prize Rs.7000/- 53560
3rd Prize Rs.3500/-
24588 34829 56489 56499 66522
66940 69555 70709 83623 96550
4th Prize Rs.200/-
0160 2366 2443 2909 5804 6683 6841
7740 7932 8905
5th Prize Rs.100/-
0093 1039 2811 3891 4494 5822 6845
6962 8995 9559
6th Prize Rs.50/-
0106 0801 2521 4273 6559 7738 9363
0185 0808 2941 4704 6574 7775 9415
0203 1283 3059 5063 6603 8160 9494
0260 1290 3248 5173 6718 8166 9560
0293 1397 3301 5184 6792 8185 9742
0346 1458 3354 5211 6799 8379 9776
0363 1459 3418 5240 6910 8413 9786
0418 1670 3427 5242 7093 8516 9891
0428 1735 3440 5372 7199 8662 9991
0449 1918 3541 5522 7244 8684 9998
0616 1927 3565 5606 7273 8688
0661 2051 3854 5619 7431 8779
0685 2138 3914 5826 7524 8933
0698 2452 4034 6170 7544 9270
0774 2512 4036 6283 7547 9349

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:01/12/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 316435
2nd Prize Rs.7000/- 70027
3rd Prize Rs.3500/-
19601 24230 31871 32835 34514
44601 51857 53242 58802 92662
4th Prize Rs.200/-
0332 0950 2060 2972 3443 5901 6171
6324 7369 8935
5th Prize Rs.100/-
0396 1701 1950 2155 2345 3587 5484
6097 8237 9722
6th Prize Rs.50/-
0057 1576 2725 4035 5601 7301 9375
0310 1581 2814 4093 5623 7426 9488
0347 1705 2938 4137 5777 7545 9571
0359 1830 2974 4152 5903 7731 9580
0478 1892 3060 4247 6414 8124 9674
0579 2041 3142 4355 6501 8598 9678
0685 2192 3237 4389 6579 8648 9681
0697 2208 3293 4475 6600 8679 9887
0734 2212 3322 4476 6897 8725 9902
0869 2237 3400 4651 6957 8858 9938
0908 2273 3577 4819 6985 8991
1077 2413 3620 4932 7182 9046
1244 2487 3657 5275 7202 9053
1286 2643 3663 5324 7234 9282
1306 2701 4024 5419 7281 9302

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 952673
2nd Prize Rs.7000/- 87111
3rd Prize Rs.3500/-
18942 27063 40019 41995 43947
46390 55025 61232 62232 95804
4th Prize Rs.200/-
0323 1369 1505 1647 1851 4530 5255
6245 8349 9657
5th Prize Rs.100/-
0187 1445 1565 2076 5339 6858 7262
7452 8982 9767
6th Prize Rs.50/-
0225 1550 3007 4392 5606 7335 9052
0245 1592 3119 4413 5838 7421 9069
0314 1604 3285 4444 5861 7591 9139
0340 1681 3291 4646 5952 7754 9215
0444 1886 3318 4704 6345 7903 9328
0463 1917 3372 4778 6381 7920 9535
0481 1958 3378 4919 6505 8054 9777
0639 2070 3579 4983 6541 8067 9780
0783 2267 3609 5050 6549 8178 9840
1165 2315 3759 5226 6680 8193 9904
1310 2591 3774 5264 6975 8405
1374 2628 3806 5300 7097 8445
1386 2847 3948 5375 7099 8575
1404 2856 4329 5393 7160 8888
1531 2903 4356 5527 7254 9012

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:01/12/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 771882
2nd Prize Rs.7000/- 18625
3rd Prize Rs.3500/-
06534 20033 33385 72209 72987
83543 90746 94275 94524 99893
4th Prize Rs.200/-
0245 3565 4183 4350 6828 7003 9074
9146 9589 9805
5th Prize Rs.100/-
0373 0902 1144 1264 1611 1847 3025
8291 8304 9104
6th Prize Rs.50/-
0047 1511 2484 4473 5679 7747 8883
0077 1630 2556 4554 5700 7754 8922
0276 1638 2734 4680 5730 8186 8948
0363 1650 2735 4792 5882 8242 9056
0452 1869 2764 4807 6026 8362 9068
0485 1879 2986 4821 6443 8364 9115
0643 1905 2993 4887 6549 8537 9183
0656 1943 3261 4976 6584 8562 9255
0757 1951 3331 5142 6773 8586 9710
0851 2281 3507 5152 6928 8609 9945
0876 2297 3561 5187 7116 8631
1166 2374 3648 5306 7239 8745
1174 2404 4252 5382 7477 8765
1440 2406 4351 5606 7546 8784
1485 2468 4375 5622 7580 8835

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 863475
2nd Prize Rs.7000/- 62410
3rd Prize Rs.3500/-
13583 28456 41859 53072 53801
58463 63207 84939 92873 99640
4th Prize Rs.200/-
0022 0201 0480 1326 2295 3408 5357
7425 7460 8114
5th Prize Rs.100/-
3397 4216 4416 4879 6842 7349 7484
8099 8403 8758
6th Prize Rs.50/-
0020 2004 3090 4103 5428 7663 9206
0241 2017 3108 4143 5537 7856 9222
0255 2072 3140 4461 5581 7865 9253
0497 2137 3144 4580 5805 7967 9384
0531 2180 3405 4680 6121 8075 9423
0548 2322 3424 4747 6181 8266 9511
0672 2400 3447 4762 6295 8282 9571
0732 2589 3467 4769 6472 8395 9579
0889 2918 3476 4831 6523 8520 9677
0971 2949 3477 4860 6526 8590 9739
1136 2950 3485 5040 6614 8657
1672 2951 3497 5086 6782 8803
1687 2991 3523 5090 7358 9019
1754 3003 3920 5381 7404 9033
1811 3009 4089 5385 7473 9175

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:01/12/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 724210
2nd Prize Rs.7000/- 38871
3rd Prize Rs.3500/-
23483 25598 34677 44034 63227
74004 74969 75439 92273 95259
4th Prize Rs.200/-
1015 1959 2192 2386 2516 4179 6014
8222 8766 9056
5th Prize Rs.100/-
1551 2950 4050 4415 4749 6032 6440
6632 7500 7669
6th Prize Rs.50/-
0002 2180 3400 4704 5956 7348 8892
0101 2223 3422 4719 5990 7404 8899
0563 2257 3429 4759 6009 7432 8919
0688 2309 3562 4767 6042 7468 8961
0738 2670 3575 4774 6070 7480 9009
1033 2770 3622 4920 6218 7769 9143
1079 2777 3695 5048 6290 8027 9257
1334 3027 3846 5249 6303 8071 9743
1370 3064 3918 5273 6382 8228 9845
1378 3083 4120 5310 6657 8329 9859
1647 3174 4187 5316 6882 8389
1730 3184 4207 5367 6977 8432
1764 3225 4213 5497 6994 8454
1859 3263 4540 5581 7034 8465
1918 3304 4661 5872 7224 8672

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 132727
2nd Prize Rs.7000/- 53780
3rd Prize Rs.3500/-
01569 12365 16860 49074 63128
75354 84589 84932 85696 88852
4th Prize Rs.200/-
0543 0976 0985 1757 1940 2515 7116
7920 8904 9171
5th Prize Rs.100/-
0195 1066 1346 1875 2144 2187 2251
2585 3426 5269
6th Prize Rs.50/-
0063 1367 2773 4950 5842 6782 8700
0333 1439 3097 4970 5974 7117 8777
0397 1494 3148 5169 6025 7287 8813
0570 1552 3197 5196 6089 7606 8834
0600 1905 3269 5207 6263 7610 8907
0883 2216 3559 5236 6310 7628 9033
1005 2247 3631 5345 6396 7632 9104
1089 2287 3655 5381 6490 7646 9557
1099 2380 3779 5411 6532 7699 9635
1188 2517 3782 5416 6598 7749 9878
1254 2608 3787 5610 6629 7801
1279 2656 4163 5614 6683 7951
1290 2658 4279 5789 6694 7953
1295 2676 4466 5815 6721 8042
1356 2741 4654 5820 6748 8560

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:01/12/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 929746
2nd Prize Rs.7000/- 86243
3rd Prize Rs.3500/-
18701 29420 31330 42430 53505
64303 75204 75613 86925 97262
4th Prize Rs.200/-
0768 2087 2395 3588 3698 4916 6021
6823 7273 8714
5th Prize Rs.100/-
0881 0886 2056 5804 6140 6211 6795
6854 7945 8357
6th Prize Rs.50/-
0188 2202 3609 5316 6614 7899 8864
0249 2307 3644 5511 6627 7953 8871
0369 2428 3706 5572 6654 8010 8905
0453 2548 3793 5616 6679 8062 8919
0493 2635 3969 5628 7008 8089 9002
0778 2725 4369 5636 7263 8166 9238
0829 2821 4487 5700 7270 8201 9250
0970 2887 4505 5857 7321 8354 9340
0975 2976 4540 5905 7391 8401 9811
1018 3016 4592 6132 7394 8404 9816
1434 3052 4623 6330 7499 8459
1505 3257 4673 6391 7522 8506
1848 3284 4855 6419 7738 8570
1927 3389 5073 6463 7763 8736
1933 3433 5177 6543 7855 8859

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 241848
2nd Prize Rs.7000/- 63745
3rd Prize Rs.3500/-
17480 28501 39549 41217 52456
63544 74264 85792 96359 96894
4th Prize Rs.200/-
0210 0501 1714 2634 3843 4346 4696
5884 6949 7115
5th Prize Rs.100/-
1188 1702 3812 4030 5784 6635 8119
8127 8794 9347
6th Prize Rs.50/-
0032 1861 2957 4040 5319 6614 8458
0051 1950 2967 4053 5349 6697 8520
0096 1960 2979 4267 5361 6836 8541
0540 1982 2983 4271 5427 6901 8587
0587 2062 3006 4287 5434 6952 8686
0783 2227 3070 4359 5644 7127 9058
0916 2235 3384 4550 5698 7133 9310
0917 2263 3553 4564 5922 7139 9430
0939 2367 3639 4723 5982 7378 9670
1043 2416 3724 4871 5999 7626 9675
1503 2504 3729 5049 6003 7659
1517 2574 3737 5109 6135 7684
1649 2578 3844 5153 6256 7842
1689 2892 3924 5244 6362 7885
1774 2928 3991 5309 6466 7988

# భావోద్వేగాలు రెచ్చగొడితే భవిష్యత్ పరిణామాలకు జగన్‌దే బాధ్యత



**సాగునీటి నిర్వహణలో వైఎస్సార్సీ ప్రభుత్వం పూర్తిగా విఫలం**

**చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఇరిగేషన్ మంత్రి యత్నం**

**సాగునీటి కేటాయింపులు, ఖర్చు, పూర్తయిన ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**మీడియా సమావేశంలో మాజీమంత్రి దేవినేని**

**అమరావతి, డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** సాగునీటి నిర్వహణలో పూర్తిగా విఫలమైన జగన్‌రెడ్డి తన అసమర్ధత, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవటానికి కొత్తనాటకాలు మొదలుపెట్టి, చంద్రబాబుపై దుష్ప్రచారం చేస్తున్నారని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు.. శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా జలాలతో ఏ జిల్లాలో ఎంత ఆయకట్టు సాగులోకి వస్తుందో కూడ తెలియని, కెఆర్ఎంబి కార్యాలయాన్ని సముద్రం పక్కన విశాఖలో పెడతానన్న తెలివితక్కువ సిఎం పాలనలో తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం రాష్ట్ర రైతాంగానికి ఏకోశానా లేదని దేవినేని అన్నారు.. ఒక నేరస్తుడు సిఎం అయితే పోలీసు యంత్రాంగం ముద్దాయిగా మారుతుందనటానికి నాగార్జునసాగర్ వివాదమే నిదర్శనమని అన్నారు. చేసిన తప్పుని కప్పిపుచ్చుకుంటూ స్వామి మాలలో ఉన్నామనే ఇంగితం మరిచి మంత్రి రాంబాబు అబద్ధాలు చెబుతూ, మీసాలు తిప్పుతున్నారన్నారు.. చంద్రబాబు తన హయాంలో కేఆర్ఎంబితో ఎలాంటి వివాదాలు లేకుండా రాష్ట్రానికి రావాల్సిన నీటిని సాధించారనే వాస్తవాన్ని తెలుసుకోవాలన్నారు. టిడిపి హయాంలో ఏ సంవత్సరం ఏ ప్రాజెక్టు నుంచి ఎంతెంత నీరు ఇచ్చామనే వివరాలను తాము ఆధారాలతో ప్రజల ముందు ఉంచుతామన్నారు. జగన్‌రెడ్డికి, మంత్రి అంబటికి దమ్ము ధైర్యం ఉంటే సాగునీటి కేటాయింపులు, ఇరిగేషన్ రంగానికి నాలుగున్నరేళ్లలోచేసిన బడ్జెట్ కేటాయింపులు, పెట్టిన ఖర్చు, పూర్తయిన ప్రాజెక్టులకు సంబంధించిన పూర్తి సమాచారంతో శ్వేతపత్రం విడుదల చేయగలరా? అని ప్రశ్నించారు.. కృష్ణాజలాలపై రాష్ట్ర హక్కులను కాపాడటానికి బ్రిజేష్‌కుమార్ ట్రిబునల్ ముందు వాదనలు విన్పించలేని ఈ చేతగాని సిఎం ఎక్కడుంటే ఏంటి? అని అన్నారు. భావోద్వేగాలు రెచ్చగొట్టిపబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తే. జరగబోయే పరిణామాలకు జగన్‌రెడ్డి బాధ్యులవుతారని అన్నారు. స్వప్రయోజనాల కోసం ఏకంగా రాష్ట్ర రైతాంగానే బలిపెట్టారు: జగన్‌రెడ్డి తెలివితక్కువతనం అసమర్ధత ఇప్పటిప ఎపి రైతులకు పూర్తిగా అర్ధమైందన్నారు. ఇలాంటి వ్యక్తిని ఉన్నపళంగా ఒక్కసారిగా , పక్క రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో రాష్ట్ర రైతులు నీటి అవసరాలు గుర్తుకురావటం విచిత్రంగా ఉందన్నారు. పక్క రాష్ట్ర సిఎం 2019 ఎన్నికల సమయంలో తనకు అందించిన సహాయ సహకారానికి ప్రతిఫలంగా ఏకంగా రాష్ట్ర జీవనాడి అయిన పోలవరాన్నే గోదాట్లో ముంచేసిన ఘనుడు జగన్ స్వయంగా పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రే ... జగన్‌రెడ్డి జగన్నాటకాన్ని తెలంగాణ అసెంబ్లీలో బయటపెడితే ఈ సిఎం, మంత్రి అంబటి పట్టనట్టు కూర్చున్నారన్నారు.. 54 నెలలుగా చోద్యంచూసి, రాష్ట్రానికి రావాల్సిన కృష్ణాజలాలను పొరుగువారికి ధారాదత్తం చేసి స్వప్రయోజనాల కోసం ఏకంగా రాష్ట్ర రైతాంగాన్ని బలిపెట్టారని దేవినేని ధ్వజమెత్తారు.. సిఎం జగన్ అసమర్ధత వల్లే కేంద్రం ఇరు రాష్ట్రాలకు గతంలో కేటాయించిన కృష్ణాజలాల కేటాయింపుపై పున: సమీక్షకు ఆదేశించిందన్నారు. తమ నాయకుడు చంద్రబాబు ఐదేళ్లలో సాగునీటి రంగానికి రూ.68,293 కోట్లు ఖర్చుపెట్టారని, 23 ప్రాజెక్టులను పూర్తిచేసి 32 లక్షల ఎకరాలు స్థిరీకరించి, 7లక్షల ఎకరాలకు టిడిపి ప్రభుత్వంలోనీళ్లందించామని అన్నారు. నాలుగున్నరేళ్లలోజగన్‌రెడ్డి ఏం చేశారోచెప్పాలన్నారు.

# తిరుమల సమాచారం

## టిటిడికి రెండు బస్సులు విరాళం



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతి దేవస్థానమ్ అవసరాలకు ,కొండపై భక్తులను ఒకచోటనుండి మరోచోటుకు తరలించేందుకు వీలుగా అవసరమైన మరో రెండు బస్సులు దాత విరాళంగా అందించారు. తమిళనాడు చెన్నైకి చెందిన ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపకులపతి ఆచార్య నారాయణరావు కలసి 80లక్షల రూపాయలు విలువైన రెండు బస్సుల తాళాలను టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డికి అందజేశారు. ఆలయం ముందు శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, రవాణా జిఎం శేషారెడ్డి, డిఐ జానకిరామిరెడ్డి పాల్గొన్నారు.

# 17నుండి తిరుమల ఆలయంలో తిరుప్పావై

## - 23నుండి వైకుంఠద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు

## -12 నుండి అధ్యయనోత్సవాలు



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర ధనుర్మాసంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజామున మేల్కొలిపే సుప్రభాతం స్థానంలో తిరుప్పావై ప్రవచనాలు పఠిస్తారు. డిసెంబర్ 17వతేదీ నుండి 2024 జనవరి 14వతేదీ వరకు ఉదయం సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నెలరోజులు తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి,భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు. 23వతేదీ నుండి మొదలయ్యే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి తెలిపారు. జనవరి 1వతేదీ వరకు పదిరోజులు పాటు ఆలయంలోపల వైకుంఠ ద్వారాలు తెరచి టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను అనుమతిస్తామన్నారు. ఇప్పటికే ఈ దర్శనాలకు సంబంధించి 2.25లక్షల ప్రత్యేక ప్రవేశ దర్శనాలటిక్కెట్లు, రోజుకు 2వేల టిక్కెట్లు శ్రీవాణి కోటాను విడుదల చేయడంతో భక్తులు అందుకున్నారన్నారు. ఈనెల 12వతేదీ నుండి ఆలయంలో అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం పరిపాటి. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమానికి ముందు టిటిడి జెఇఒ సదాభార్గవి, సివిఎస్ఒ నరసింహాకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితర అధికారులతో కలసి భక్తుల నుద్దేశించి ఇఒ మాట్లాడారు. 23వతేదీ నుండి జనవరి 1వతేదీ వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులు క్యూలైన్లలో చలికి ఇబ్బందులు పడుతూ ,ఎక్కువ సమయం వేచివుండటాన్ని నివారించేందుకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నామన్నారు. 22వతేదీ నుండి ఈ టోకెన్లు తిరుపతి,తిరుమలలో 94కౌంటర్ల ద్వారా 4.23లక్షల టోకెన్లు ఆఫ్‌లైన్‌లో ఇవ్వనున్నామన్నారు. దర్శన టిక్కెట్లు లేని భక్తులు తిరుమల రావచ్చని, దర్శనానికి అనుమతించలేమని తెలిపారు. డిసెంబర్ 22వతేదీ నుండి 24వరకు, తిరిగి డిసెంబర్ 31వతేదీ నుండి జనవరి 1వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం సేవలను రద్దుచేశామన్నారు. 25వతేదీ నుండి 30వరకు ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు. అలాగే ఈనెల 23వతేదీ నుండి 1వరకు సహస్రదీపాలంకార సేవను ఏకాంతంగా నిర్వహిస్తా మన్నారు.

23వతేదీ వైకుంఠ ఏకాదశిన మలయప్పస్వామి స్వర్ణరథంపై విహరిస్తారు. 24వతేదీ ద్వాదశిన చక్రస్నానం ఉంటుంది. నవంబర్‌నెలలో 19.73లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా కానుకల రూపంలో హుండీకి సమర్పించిన మొక్కుబడుల ద్వారా 108.46కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. 97.47లక్షల లడ్డూలు విక్రయాలు జరిగాయి.

# ఎపిలో ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పెంపు

**విజయవాడ,డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు శుభవార్త తెలిపింది.గత నెలలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు గడువును పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఉత్తర్వులు ద్వారా ఈ నెల 5వ తేది వరకు విద్యార్థులు ఎటువంటి పెనాల్టీ లేకుండా ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించింది.ఏపీలో ప్రస్తుం ఇంటర్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 2024 మార్చిలో జరుగబోయే వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లించేందుకు వాస్తవానికి నవంబరు30వ తేది గడువు ముగిసింది.అయితే విద్యార్థుల సౌకర్యార్ధం ఫీజు గడువు తేదిని పెంచుతూ నిర్ణయం తీసుకుంది.పెంచిన గడువు తేది లోపు కుడా ఫీజు చెల్లించని విద్యార్థులకు రూ.1000 జరిమానాతో చెల్లింపుకు అవకాశం కల్పించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంటర్‌బోర్డు కార్యదర్శి సౌరభ్‌గౌర్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.విద్యార్థుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# విశాఖపట్నం శ్రీవారి ఆలయంలో భక్తులకు ఆర్జితసేవల అవకాశమివ్వండి

## - వరంగల్‌లో రంగనాథస్వామి ఆలయం జీర్ణోద్ధారణకు సహకారం అందించండి

## డయల్ యువర్ ఇఒకు భక్తులు



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆర్జితసేవలు ఏకాంతంగా నిర్వహిస్తున్నారని, భక్తులు పాల్గొనే అవకాశం కల్పించాలని విశాఖ నుండి అప్పన్న కోరారు. అన్నప్రసాదాలు కూడా అందించాలని, తిరుమల ఆలయంలో ప్రసాదంతోబాటు అక్షింతలు కూడా ఇవ్వండని సూచించారు. ఈ ప్రశ్నకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానంగా విశాఖపట్నంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే అన్ని ఆర్జితసేవల్లో భక్తులు పాల్గొనే అవకాశం త్వరలో కల్పిస్తామన్నారు. తిరుమల ఆలయంలో కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులకు అక్షింతలు అందిస్తున్నామన్నారు. దర్శనానంతరం భక్తులకు అక్షింతలు అందించే విషయమై ఆగమ సలహామండలితో చర్చిస్తామన్నారు. హైదరాబాద్ నుండి విజయలక్ష్మి మాట్లాడుతూ వరంగల్‌లో పురాతన రంగనాథస్వామి ఆలయం జీర్ణోద్ధారణకు సహకారం అందించాలని కోరారు. దీనిపై ఇఒ స్పందిస్తూ శ్రీవాణి ట్రస్ట్ నుండి సహాయసహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. టిటిడి జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్టేట్ అధికారి మల్లికార్జున, డిప్యూటీ ఇఒలు శెల్వం, భాస్కర్, రాజేంద్ర, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఒ నీలిమ తో కలసి భక్తులు అడిగిన ప్రశ్నలకు ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానలిచ్చారు. హైదరాబాద్‌నుండి శంకర్‌గౌడ్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశికి తిరుమల,తిరుపతిలో గదులు విడుదల చేయలేదని, లడ్డూలో కలకండ ఎక్కువగా ఉందని అన్నారు. దీనిపై ఇఒ స్పందిస్తూ 23,24తేదీల్లో గదుల అడ్వాన్స్‌రిజర్వేషన్ లేదని, తిరుమలలో వసతికోసం సిఆర్ఒ వద్ద పేర్లు రిజిష్టర్ చేసుకుని గదులు పొందవచ్చన్నారు. పోటు కార్మికులతో మాట్లాడి లడ్డూ నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చెన్నై నుండి ధనుంజయ్ మాట్లాడుతూ 25సంవత్సరాల ముందే దూర దృష్టితో ఆలయ నాలుగుమాఢవీధులను విస్తరించి అద్భుతంగా రూపొందించారని, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టుకు ప్రత్యేక అధికారిని నియమించండని కోరారు. దీనిపై స్పందించిన ఇఒ 2004-06 మధ్యకాలంలో తిరుమల మాఢవీధుల్లో ఉన్న దాదాపు600 ప్రైవేటు ఆస్తులను తీసుకుని నాలుగుమాఢవీధులను విస్తరించి గ్యాలరీలు ఏర్పాటు చేశామన్నారు.ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టుకు కాంట్రాక్టు పద్ధతిలో అధికారి ఉన్నాడు. రాజమండ్రినుండి కుమార్ మాట్లాడుతూ తిరుమలలో లగేజీ కౌంటర్ల వద్ద డబ్బులు అడుగుతున్నారని, ఇవ్వలేదని బ్యాగ్‌లు విసిరేస్తున్నారన్నారు. నా బ్యాగులోని కొన్ని దుస్తులు కనిపించలేదన్నారు. ఇఒ స్పందిస్తూ ఇలాంటి సంఘటలపై భక్తులు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వివరాలు తీసుకుని సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటారన్నారు. హైదరాబాద్‌నుండి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయం మహద్వారం వద్ద కాళ్ళు శుభ్రం చేసుకునేందుకు కొన్నిసార్లు నీళ్ళు రావడం లేదని, కల్యాణకట్టలో అపరిశుభ్రంగా, దుర్గంధ భరితంగా ఉంటుందన్నారు. ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా ఆలయ మహద్వారం వద్ద నిరంతరాయంగా నీళ్ళు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, కల్యాణ కట్టలో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామన్నారు.

# తొలి రోజే 85శాతానికి పైగా వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ

## - సుమారు 65.33 లక్షల మందికి రూ.1800.96కోట్లు వరకు పెన్షనులు పంపిణీ

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ శుక్రవారం తెల్లవారు జామునే పంపిణీ ఆరంభమైంది.ఉదయం 8గంటల కల్లా సుమారు 30శాతం పెన్షన్లు పంపిణీ చేసారు.19.53లక్షల మందికి 537.40కోట్లు అందజేసారు.సాయంత్రం నాలుగు గంటల ప్రాంతానికి సుమారు 50లక్షల మందికి రూ.1100కోట్లు అందజేసారు, సాయంత్రానికి 85శాతానికిపైగానే గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది పెన్షనులను పంపిణీ చేసింది.ప్రభుత్వం రాష్ట్రంలో అవ్వతాతలు, వితుంతు, దివ్యాంగులతో పాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఏపీలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీను పంపిణీ చేస్తుంది.65.33లక్షలకు పైగా పెన్షనరులకు ఈ నెల 1800.96 కోట్లు నిధులు విడుదల చేసింది.. గ్రామ,వార్డు సచివాలయాల వారిగా ఆ ప్రాంతంలోని లబ్దిదారురుల సంఖ్య ఆధారంగా పెన్షన్ డబ్బును ప్రభుత్వం ఆయా సచివాలయాల బ్యాంకు ఖాతాల్లో జమచేసింది. ఎటువంటి సాంకేతిక కారణాలతో ఏ ఒక్క లబ్దిదారునికి పెన్షన్ అందలేదనే మాట రాకూడదన్న సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి నేటి తెల్లవారు జాము నుంచే గ్రామ/వార్డు సచివాలయాల వాలంటీర్లు రంగంలోకి దిగారు. సాధ్యమైనంత వరకు నేడే 90శాతానికిపైగా పెన్షనులు అందించాలని ,మొదటి వారంలో అయిదురోజుల లోపు మొత్తం లబ్దిదారులు అందరికి పెన్షన్ అందజేసేందుకు వీలుగా వారు పంపిణీని ఆరంభించారు.

## రాబోయే రోజుల్లో రాష్ట్రానికి అంతా మంచే :చంద్రబాబు ట్వీట్

అమరావతి, డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీవారి అనుగ్రహం.. ప్రజల ఆశీర్వాదం..రాబోయే రోజుల్లో రాష్ట్రానికి అంతా మంచే జరుగుతుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం ఆయన ట్వీట్ చేశారు. తిరుమల శ్రీవారి దర్శనం, విజయవాడలో ప్రజల స్వాగతం ఫోటోలను కూడ చంద్రబాబు ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు.

# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

## - ఉప్పెనలా తరలివచ్చిన నిరుద్యోగ యువతీ యువకులు

## - ఉద్యోగార్థులకు ఆశాకిరణంగా మారిన ఆడారి




**విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త** పశ్చిమ నియోజకవర్గం లో మహోన్నత కార్యక్రమానికి వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త ఏపి ఎంఎస్ఎం ఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ శ్రీకారం చుట్టారు. పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి సంక్షేమం అభివృద్ధి విద్య ఆరోగ్యంకు తన సొంత నిధులు వెచ్చిస్తూ ప్రభుత్వం తరపున సాంకేతిక కారణంగా పెన్షన్లు అందని వేల మందికి తన సొంత నిధులతో ప్రతినెల ఒకటో తారీఖున ఫెన్సన్ ఇస్తూ తమ కుటుంబానికి పెద్ద కొడుకుగా నిలుస్తూ నిరంతరం ఒక యోధుడిలా పనిచేస్తూన్న వ్యక్తి ఆడారి ఆనంద్‌కుమార్ అందులో భాగంగానే గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా ఆయన దృష్టికి వచ్చిన నిరుద్యోగ సమస్యను పారద్రోలడానికి కంకణం కట్టుకున్నారు. ఇందులో భాగంగా పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ని నిరుద్యోగులకు ఉపాధి లక్ష్యంగా ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌ఫేర్ కు విశేష స్పందన లభించింది వివిధ రంగాలకు చెందిన 85కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్ మేళాకు పశ్చిమ నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు ఉప్పెనలా తరలివచ్చారు జాబ్ మేళాకు హాజరవుగా సుమారు 7వేల హాజరవ్వగా 1256మందికి ఆయా రంగాల్లో ఉద్యోగాలు పొందారు దీనికి ముందుగా డిసెంబర్ 1 అండ్ 2 తేదీల్లో రెండు రోజులపాటు ఎంఎవిపి జూనియర్ కళాశాల (ఆండాలమ్మ కాలేజీ) ఆల్వార్ పాలిటెక్నిక్ జింక్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాను శుక్రవారం ఉదయం 10.30గంటలకు వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఆడారి ఆనంద్‌కుమార్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ఎంతమంది కి ఉద్యోగులు ఉన్నారో అంతమందికి ఉద్యోగాలు ఉన్నారో అంతమందికి ఉద్యోగాలు ఇచ్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆడారి ఆనంద్‌కుమార్ ఈ జాబ్ మేళా ఏర్పాటు చేయడం ఆనందాయకమన్నారు.తీసుకుంటుందని స్పష్టం చేశారు కేంద్ర ప్రభుత్వం డిఫెన్స్ కనెక్టివ్ కారిడార్ ప్రపోజల్ తీసుకురాగా 75శాతం స్థానికులకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తామని చెబితేనే కనెక్టివ్ కారిడార్ వచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్య మంత్రి చెప్పిందన్నారు. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోర్టు త్వరలో అందుబాటులో కి రావడంతో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని ఆయన తెలియజేశారు. విశాఖ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వ తరపున ఇలాంటి జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు జాయినింగ్ లెటర్లను ఆడారి ఆనంద్‌కుమార్ లెటర్లను ఆడారి ఆనంద్‌కుమార్ కలిసి ఆయన అందజేశారు. ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ గా రావడం వలన మనకు నిరుద్యోగ సమస్య తీరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్లేస్మెంట్లు పొందని నిరుద్యోగులు ఎవరు నిరుత్సాహ పడకూడదు అటువంటి వారికి మరొక ప్రయత్నం చేసి ఆడారి ఆనంద్‌కుమార్ తన సొంత ఖర్చులతో నైపుణ్య శిక్షణ అందించి ఇదే రీతిలో మరొక జాబ్ మేళాను ఏర్పాటు కు కృషి చేస్తారని చెప్పారు. సీడాప్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 27స్కిల్ కాలేజీల్లో 67 కోర్సులు నిర్వహించడం జరుగుతుంది దీనిలో ఈ ఏడాది 1162 మంది శిక్షణ పొందితే 1110 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఇంకా ఈకోర్సులో 1676మంది శిక్షణ పొందుతున్నారు. అదేవిధంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన లో దేశంలో తొలి ఐదు రాష్ట్రాల్లో ఏపీ 3వస్థానంలో ఉండగా ప్లేస్మెంట్లో రెండో స్థానం సాధించడం చాలా హర్షనీయం దీంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ24868 మందిశిక్షణ పొందితే 90221 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. ఇక ఏపిఎస్ఎస్‌డిసి ద్వారా ఏడాది 230జాబ్ మేళాలు నిర్వహిస్తే 17,692 మంది హాజరైతే 90శాతం మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. 82రంగాల్లో 25950మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. వీటిలో 2529మందికి శిక్షణ ఇవ్వగా 255 మంది ఆయా రంగాల్లో ఉద్యోగాలు పొందారు ముఖ్యమంత్రి కలల స్వరాజ్యమైన స్కిల్ డెవలప్మెంట్ శాఖపై ప్రత్యేక దృష్టి సాదించి రాష్ట్రంలోని 26జిల్లాల్లో ఆయా పార్లమెంట్ నియోజకవర్గం కేంద్రాలతో పాటు నియోజకవర్గాల వారీగా స్కిల్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇండస్ట్రీయల్‌కి అనుకూలంగా ప్రభుత్వ పరంగ ఆకాకుండా ప్రైవేట్ రంగాల్లో స్థిరపడేందుకు అన్నీ రకాల శిక్షణ ఇవ్వటం జరుగుతుందని వివరించారు. 50కంపెనీలతో ఈజాబ్ మేళాను నిర్వహించాలని భావించామని భావించనప్పటికీ వివిధ పరిశ్రమలు కూడా ఈజాబ్ వేళాలో పాల్గొనేందుకు ఆసక్తి కనపరచిగా సుమారు 90కంపెనీలతో ఈజాబ్ మేళా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాకు ఆన్లైన్లో ద్వారా సుమారు 7వేల మంది రిజిస్ట్రార్ అయ్యారని ఆయన సభ వేదికగా తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగ సమస్యలను ఆరికట్టడానికి ఒక సంవత్సరం కాలంలోనే 230జాబ్ మేళాలు పెట్టడం జరిగిందని అన్నారు. కొనసాగే ఈ జాబ్ ఫేర్ కు సంబందించి మరిన్ని వివరాలు ఇస్తామన్నారు.

# రూ.5కోట్లతో విద్యుత్ గాలిమర విరాళం



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో పవనవిద్యుత్ ఉత్పత్తితయారు చేసేందుకు వీలుగా జిఎన్‌సి ప్రాంతంలో గాలిమర ఏర్పాటుకు ముంబైకి చెందిన దాత 5కోట్ల రూపాయలు విలువైన పరికరాలు విరాళంగా అందించారు. ముంబైకి చెందిన విష్‌విండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ 800కిలో వాట్ల విద్యుత్ ఉత్పత్తిచేసే గాలిమరను శుక్రవారం ఉదయం అందజేశారు. దీన్ని అమర్చేందుకు, పనిసామర్థ్యం మొదలుపెట్టే ప్రక్రియ లాంఛనంగా ప్రారంభించారు. ఈ విద్యుత్ గాలిమర సంవత్సరానికి 18లక్షల యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల ప్రతి ఏడాది టిటిడికి కోటి రూపాయలు ఆదా అవుతుంది.

ఇప్పటికే టిటిడి అవసరాలకు 15సంవత్సరాల క్రితమే ఈ కంపెనీ 1.03మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే రెండు గాలిమరలను ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ బాధ్యతను ఈ కంపెనీయే చూసుకుంటోంది. టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావుతోకలసి ఆ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తిరుమలలో చంద్రబాబును చూసి భావోద్వేగానికి గురైన మహిళ - ఓదార్చిన బాబు

**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత, మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం తిరుమల పర్యటనలో ఆలయం ముందుకు వచ్చిన ఆయనను చూసి ఓ మహిళ బావోద్వేగానికి గురయ్యారు. శ్రీవారి దర్శనానంతరం సతీమణి నారాభువనేశ్వరితో కలసి ఆలయం ముందుకు వచ్చిన బాబును భక్తులు చూసి గోవింద నామంతో పలకరించారు. ఆలయం ముందు పరిసరాల్లో గుమికూడిన భక్తులు, అభిమానులు చంద్రబాబుకు అభివాదం చేశారు. ఇదే సమయంలో నడచుకుంటూతన వాహనం వద్దకు వెళ్ళేటపుడు ఓ మహిళ (50)చంద్రబాబును చూసేందుకు చేయి చూపి దగ్గరకు వచ్చారు. కన్నీటిపర్యంతమైన ఆమెను హత్తుకున్న బాబు ఆమెను ఓదార్చి మాట్లాడారు. దేవుడున్నాడని, అంతా మంచి జరుగుతుందని అన్నారు.



వార్త


గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్ రోగర్స్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?


జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశాం, చేస్తూనే ఉన్నాం. అటు కేంద్ర ప్రభుత్వంకానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశ పెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యలగూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అందరికీ ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నట్లుగా చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడులపరంపర కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యంకావడం లేదు.ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవ జాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారావీరా అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్తకొత్త మందులు, చికిత్సలు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకురెట్టింపు స్థాయిలో కొత్తకొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. మొన్నటివరకు ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా బారినపడినవారు మందుల ప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. ఇవికాక దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీకావు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధకశక్తి ఉన్నవారు బయటపడిన అవకాశాలు ఉన్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లేకాదు ఆయుర్వేదం హోమియో, తదితర అన్ని విభాగాల డాక్టర్లు,వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. అయితే ప్రజలకు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు. ఈ రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్కరోజులోనో, వారంలోనో, నెలరోజుల్లో పెరిగేదికాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు.అర్థాకలితో అలమటిస్తున్న వారు కోట్ల సంఖ్యలోనే ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? మరోకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. కాలుష్యనియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయు,నీటి కాలుష్యాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి.మొన్న ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపుతప్పిపోవడంతో పాఠశాలలకు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఢిల్లీని చలికాలంలో వాయు కాలుష్యం చుట్టుముట్టడం ఇది మొదటిసారి కాదు. ప్రతియేడాది జరుగుతున్నదే. ఎందరో అనారోగ్యానికి గురై బలైపోతున్నారు. ఒక్క ఢిల్లీయే కాదు భారతదేశంలో దాదాపు వందనగరాలకుపైగా వాయుకాలుష్యంతో అతలాకుతలం అవుతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. మరోకపక్క వాహనాలు వదులుతున్న పొగ దీనికితోడవుతున్నది. ఇంకొకపక్క ధూమపానం కూడా ప్రజారోగ్యాన్ని పాడుచేస్తున్నది.ప్రపంచవ్యాప్తంగా 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నట్లు చెబుతున్నారు. భారత్‌లో ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ.బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల మైనర్లు కూడా ఈ బీడీలకు అలవాటుపడడం ఆందోళన కలిగించేఅంశం.దేశంలో దాదాపు ఐదువేల మందికిపైగా కొత్తగా ధూమపానానికి అలవాటుపడుతున్నారని అనేక అధ్యయనాలువెల్లడిస్తున్నాయి. బీడీ, చుట్టా, సిగరెట్, హుక్కా రూపురేఖలు విలాసాల్లో తేడాలే కానీ వాటన్నింటికి మూలంపొగాకే. ప్రపంచ వ్యాప్తంగా అనారోగ్యకారణాల్లో ధూమపానం ఇప్పుడు రెండో స్థానానికి చేరుకున్నది. ధూమపానం చేసే వారికే కాదు వారి చుట్టుపక్కల ఉన్నవారికి కూడా రకరకాల వ్యాధులను వ్యాపింప చేయగల శక్తిదానికి ఉంది. సిగరెట్‌పొగలో దాదాపు నాలుగువేల ఎనిమిదివందలకు పైగా విషవాయువులు ఉన్నట్లు గుర్తించారు.ఇవి అనేకరోగాలకు కారణాలు అవుతున్నాయి. మద్యపానం కూడా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తున్న విషయం పెద్దలకు తెలియందికాదు.ప్రజాసంక్షేమమే తమ లక్ష్యమని పదేపదే చెప్పుకునే పాలకపెద్దలు ఆ ప్రజారోగ్యాన్ని పణంగాపెట్టి ధనార్జన చేయడం ఎంత వరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఇవేకాదు కల్తీకూడా ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్నది. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యాలకు కారణాలవుతున్నాయి. రోగనిరోధకశక్తి తగ్గిపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధకశక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో పాలకపెద్దలు మనస్సుపెట్టి ఆలోచించాలి.

సంపన్నమైన హృదయం లేనప్పుడు, ఎంత సంపద ఉన్నప్పటికి అది వికారమైన బిచ్చగాడిలా కన్పిస్తుంది.



ఎమర్సన్

భూమి మీద నరకం అంటూ ఉంటే అది విషాదంలో మునిగిన మనిషి హృదయంలోనే ఉంటుంది.



రాబర్ట్ బర్టన్

## ప్రజావాక్కు

### ధరల పెరుగుదల మధ్యతరగతికి అశనిపాతం

నియంత్రణలేని ధరలపెరుగుదల ప్రజలబతుకులను నిర్వీర్యం చేస్తోంది.అక్షరాస్యత లేని కుటుంబాలైతే పూట గడవడం కోసం ఇంటిల్లపాది రోజువారి కూలిపనులకు వెళ్లి సంపాదించవలసి వస్తోంది. మధ్యతరగతి వాళ్లైతే కనీసం భార్యాభర్తలిద్దరూ పని చేస్తేనే మోతుకు తినగలిగేది.ఒకప్పుడు ఉత్పత్తి తక్కువైతే వేరే ప్రాంతం నుండి దిగుమతి చేసుకున్న వస్తువులకు మాత్రమే ధరలు పెరిగేవి.కానీనేడు అన్ని వస్తువులు ఉత్పత్తి మనదేశంలోనే నాలుగింతలు పెరిగినా ఉత్పాదక వ్యయం పెరగడం, పెరిగినజనాభా డిమాండ్‌కు సరిపోకపోవడం కారణంగా కూడా ధరలు పెరుగుతున్నాయి.దశాబ్దాల క్రితం గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చులేని సేంద్రీయ ఎరువులు, పురుగుమందులతోను, సకాలంలో వర్షాలు పడడంతో తక్కువ ఖర్చుతో పంటలు పండేవి. కానీ నేడు విత్తనాలు, ఎరువులు పురుగుమందులు ఎక్కువ భాగం దిగుమతి చేసుకోవడం,ఆఖరుకు మనవద్ద నీటి లభ్యత సైతం ఖర్చుతో కూడుకున్నదై వ్యవసాయ రంగంలో వ్యయం బాగా పెరిగిపోయింది.వర్షాభావం, అకాల వర్షం, పంటనష్టం, పంట దిగుబడి తగ్గడం ఇవన్నీ రేట్లు పెరగడానికి కారణం.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### రహదారులు బాగు చేయండి

ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లు గోతులమయంతో కూడుకొని ఉండటమే. నిరంతరం రద్దీగా ఉండే విజయనగరం జిల్లా రాజాం నుండి పాలకొండ వెళ్లే రహదారి మరీఘోరాతిఘోరం.ప్రజలు పాలకులను తిట్టుకుంటూ భయం భయంగా ప్రయాణాలు చేస్తున్నా పాలకులు మాత్రం స్పందించడంలేదు. ప్రభుత్వం స్పందించి త్వరిత గతిన రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### విమాన సౌకర్యం కల్పించాలి

తెలుగురాష్ట్రాల నుండి అమెరికా దేశంలో స్థిరపడ్డవారు, ఉన్నత విద్యకోసంవెళ్లే వారిసంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది.నిత్యం అనేక మంది అమెరికాకు ప్రయాణం చేస్తూ ఉన్నారు.హైదరాబాద్ నుండి అమెరికా దేశానికి నేరుగా విమానసౌకర్యంలేదు. హైదరాబాద్ నుండిఖతార్, జర్మనీ, లండన్,దోహాల మీదుగా అమెరికా వెళ్లడానికి ఎక్కువసమయం పడుతుంది. ప్రయాణం కన్నా ఆయా విమానాశ్రయంలలో ఆగే సమయం ఎక్కువగా ఉంది. లగేజీ మళ్లీ వేరే విమానంలోకి మార్చడం, ఎక్కడం ఇబ్బందిగా ఉంది.

-ఎన్.కిష్టయ్య, నల్గొండ జిల్లా

### వృద్ధులను ఆదుకోవాలి

నేడు వృద్ధులు సమాజానికి పెద్ద బరువు అయ్యారని అనుకుంటున్నారు వారిపిల్లలు. వారిని రోడ్లమీద, రైల్వే మెట్లపై దూరంగా తీసుకువెళ్లి ఎక్కడో వదిలి వేసి, వారి భారం తగ్గించుకుంటున్నారు.కాస్తో, కూస్తో మానవత్వం ఉన్నవాళ్లు డబ్బులు చెల్లించి వృద్ధులగృహంలో చేరుస్తున్నారు. ఇక పింఛన్ వచ్చే వృద్ధులకు ఏసమస్యా లేదు. పేద వృద్ధులు వేలకు వేలు చెల్లించి, వృద్ధాశ్రమంలో ఉండలేరుకదా. కనుక వాళ్లకు ప్రభుత్వం ఉచిత వృద్ధాశ్రమం నెలకొల్పాలి.ఉచితంగా భోజన, వైద్యసదుపాయాలు కల్పించాలి. ఉచిత గ్రంథాలయం, భక్తి ప్రవచనాలు కల్పించాలి. ఓల్డ్ ఈజ్‌గోల్డ్ అనే నానుడితో ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు వృద్ధులకు ఆసరా కల్పించాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

### సామాజిక భద్రత కల్పించాలి

సామాజిక భద్రతలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలకింద దేశంలోని వయోధికులకు వితంతువులకు ఒంటరి మహిళలకు దివ్యాంగులకు,ఇతరులకు వారు ఇతరులపై ఆధారపడకుండా ఉండటానికి సగౌరవంగా జీవనయానం సాగించడం కోసం కొంత మొత్తం ప్రతినెల చెల్లిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆసరాపథకం కింద ప్రతినెల కొంత మొత్తాన్ని ఏవిధమైన ఆసరాలేని వ్యక్తులకు చెల్లిస్తున్నది.బొగ్గు ఉద్యోగులు దేశీయంగా బొగ్గు డిమాండ్‌ను తీర్చడం, దేశంలోని అన్ని గృహాలను విద్యుదీకరించడానికి దిగుమతిని తగ్గించడం వంటి సవాళ్లను స్వీకరిస్తున్నారు. ఇది ప్రభుత్వం ఆశించిన విధంగా పెరుగుతోంది. బొగ్గు మైనింగ్ చాలా ప్రమాదకరమైన ఉద్యోగం. ఇక్కడ ప్రతిరోజూ మైనింగ్ పరిస్థితి మారుతుంది. జీవితం ఎల్లప్పుడూ ప్రమాదంలో ఉంటుంది.బొగ్గుగనుల భవిష్యత్తు నిధిపై 2021లో ఉభయ సభలలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికను వివరణాత్మకంగా సమర్పించారు. కానీ ఈ నివేదిక ప్రకారం ఇప్పటికి కూడా కేంద్రప్రభుత్వం తగు చర్యలు తీసుకొనడం లేదు.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

### రైతు భరోసా డబ్బులేవి?

ఈయేడాది రెండోవిడత వైయస్సార్ రైతుభరోసా సాయాన్ని గతనెలఏడున అట్టహాసంగాముఖ్యమంత్రి జగనోమోహన్ రెడ్డి బటన్ నొక్కి అమౌంట్ విడుదల చేసినా ఇంతవరకు రైతులఖాతాల్లో అమౌంట్ జమ కాలేదు. బ్యాంక్‌ల చుట్టూ రైతులు డబ్బులు పడ్డాయో లేదో అని పదేపదే తిరిగి ఇదేం రైతుప్రభుత్వం అని విసుగు చెందుతున్నారు.ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలి.

-టి. రమణ, రాజాం, విజయనగరం జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇవిఎంల చుట్టూ అంతరంగాలు!

పథకాలు, పాపాలు పక్కనపెట్టి కొన్ని ప్రాంతాల్లో అభ్యర్థులను కులప్రాతిపదికన చూసి ఓట్లు వేసినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఓటు ఎటో చెప్పలేని స్థితి. పైకి ఎంత గంభీరంగా కన్పించినా పత్రికావిలేకరుల సమావేశాలు పెట్టి తమ పార్టీకే విజయమని ఎవరికివారు చెప్పుకుంటున్నా ప్రతి నాయకుడిలో అనుమానం, భయం రాజ్యమేలుతున్నది. దీనికితోడు కొందరిలో ఇవిఎంల మీద కూడా అనుమానాలున్నాయి. వాటి భద్రత విషయంలో ఎన్నికల కమిషన్ ఎంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా నమ్మకం లేక తమ పార్టీకి చెందిన కార్యకర్తలను ఇరవైనాలుగు గంటలపాటు స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ కేంద్రాలకు తీసుకువచ్చే వరకు కాపలా ఉండేవిధంగా ఎవరికివారు ఏర్పాటు చేసుకుంటున్నారు.

దామెర్ల సాయిబాబ

టెన్షన్...టెన్షన్ అందులోనూ మామూలు టెన్షన్ కాదు.కొందరు రాజకీయ నాయకులకు, కార్యకర్తలకు, బెట్టింగ్ రాయుళ్లకు నరాలు చిట్లిపోయే టెన్షన్. ఒకటి, రెండు గంటలు కాదు. ఏకంగా డెబ్బై,ఎనభై గంటలకుపైగా టెన్షన్ భరించడం అనేది మామూలు విషయం కాదు. అది అనుభవించే వారికే తెలుస్తుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాలకు ఒక ఎత్తైతే తెలంగాణలో జరిగిన ఎన్నికల ఫలితాలపై పెరుగుతున్న టెన్షన్ అంతా ఇంతా కాదు. గురువారం రాత్రి పోలింగ్ ముగిసినప్పటి నుండి కొందరు రాజకీయ నాయకులు పడిన, పడుతున్న మానసిక సంఘర్షణ మాటల్లో వర్ణించలేం. టెన్షన్ తగ్గించుకునేందుకు ఎన్నెన్నో ప్రయత్నాలుచేస్తున్నా మనసును మరల్చేందుకు ఎంతగా ప్రయత్నించినా వారి అంతరంగాలు మాత్రం ఇవిఎంల చుట్టే తిరుగుతున్నాయి. గురువారం రాత్రి నుంచే లెక్కల మీద లెక్కలు, అంచనాల మీద అంచనాలు, కాగితాలపై వేయడం, చించడం, అటూఇటూ తిప్పి తమకు అనుకూలంగా తయారు చేసుకోవడం, గెలుపు మనదే అన్నట్లు తాత్కాలికంగా తృప్తిచెందడం, మరుక్షణంలోనే అనుమానం, ఇతరులు వేసిన లెక్కలపైనే కాదు తాము రాత్రింబవళ్లు వేసుకున్న లెక్కలపైనే సందేహం. ఇక సెల్‌ఫోన్‌లకు విరామం లేకుండాపోతున్నది. అనుచరులకు, అభిమానులకు కార్యకర్తలకు నిర్విరామంగా ఫోన్ చేయడం, గ్రామాలవారీగా, బూత్‌లవారీగా పోలింగ్ అయిన ఓట్ల వివరాలు సేకరించడం,తమ పార్టీకి ఎన్ని ఓట్లు పడి ఉంటాయో తెలుసుకోవడం, అడిగిందే అడగడం, చెప్పే మాటలతో సంతృప్తి చెందడం,మళ్లీఅంతలోనే అనుమానం. ప్రత్యర్థిపార్టీ లెక్కలు ఎలా ఉన్నాయో ఆరాతీయడం, ఆదివారం మధ్యాహ్నం వరకు ఈ టెన్షన్ భరించాల్సిందే. అంతేకాదు కౌంటింగ్ సమయం దగ్గరకు వచ్చేసరికి టెన్షన్ మరింత పెరుగుతుంది. పోటీలోఉన్న అభ్యర్థులేకాదు, పార్టీనేతలు,సహచరులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పడుతున్న టెన్షన్ వర్ణనాతీతం. ఎక్కడికి వెళ్లినా, ఎవరిని కదలించినా ఎన్నికల ముచ్చటే తప్ప మరో ప్రశ్నకు తావులేకుండాపోతున్నది. ఏ పార్టీ గెలుస్తుందోననే ప్రశ్నలే. పలాన పార్టీగెలిచే అవకాశంలేదని చెబితే అలా ఎందుకుని లెక్కలు వేసి, వాదనలు వినిపించి ఏదోఒకటి, రెండు శాతం ఓట్ల మెజార్టీతోనైనా గెలవదా? గెలుస్తుందనే విధంగా మెప్పించి, ఒప్పించి వారికివారే సంతృప్తి చెందుతున్నారు. ఇక రాజకీయ పరిశీలకులు, పత్రికావిలేకరులు, కేంద్ర,రాష్ట్ర నిఘా విభాగం అధికారులు ఎవరికితోచిన అంచనాలు వారు జనంపైకి వదులుతున్నారు. వాట్సాప్‌లు అందుబాటులో ఉండ డంతో అంచనాలకు అంతులేకుండాపోతున్నది. ఇవి చాలవన్నట్లు ఎవరికివారు సొంత సర్వేలు చేయించుకొని లెక్కలువేసుకొని సంతృప్తి చెందుతున్నారు. కేవలం కొన్ని గంటలవ్యవధిలో ఆదివారం ఫలితాలు వెలువడుతున్న దశలో సర్వేలతో, అంచనాలతో ఆటలాడుకోవడం ఎంత సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి.ఈదశలో వారు ప్రకటించిన అంచనాలు, ఫలితాలు తారు మారైతే వారి పరిస్థితి ఏమిటి? బాధ్యతగల పదవుల్లో ఉన్ననేతలు సైతం ఈసర్వేలపై మాట్లాడడం దురదృష్టకరం. ఈ సర్వేలు పూర్తిగా బోగస్ అన్నట్లుగా ఒక పార్టీ నేత వ్యాఖ్యానిస్తే, మరొకరు ఆ సర్వేల ఆధారంగా తాము అధికారంలోకి వస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఎవరు ఎన్ని సర్వేలు చేసినా అవన్నీ వాస్తవానికి ఏమేరకు దగ్గరగా ఉంటాయో చెప్పలేం. సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందిన అమెరికా లాంటి దేశంలో మొదటిసారి డొనాల్డ్‌ట్రంప్ పోటీచేసినప్పుడు ఆయన అధ్యక్షపీఠాన్ని అధిష్టిస్తారని ఒక్కసర్వే కూడా అంచనా వేయలేకపోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఒక రాజకీయ నాయకుడు నిర్వహించిన ఒకటి, రెండు సర్వేలు దాదాపు ఫలితాలకు దగ్గరగా ఉండడంతో ఆయన సర్వేలకు ఎక్కడలేని ప్రాధాన్యత వచ్చింది. ఆ తర్వాత ఆయన జరిపిన సర్వేలు ఘోరంగా విఫలం కావడంతో జీవితంలో సర్వేలు చేయనని రాజకీయాల నుంచే విరమించుకుంటున్నానని, అన్నమాట ప్రకారం నిష్క్రమించారు. గతంలో ఎన్నోసార్లు అంచ నాలలో అపార అనుభవం ఉన్న

ఒక్క మాట

కొమ్ములు తిరిగిన పండితులు సైతం బోర్లపడిన సంఘటనలు కోకొల్లలు. అలాని అన్నిసర్వేలు తప్పని చెప్పడంలేదు. కొన్నిసార్లు కరెక్ట్ అయి ఉండవచ్చు. రకరకాల సర్వేలు వెల్లడైనప్పుడు ఏదో ఒక సర్వే నిజంకాక తప్పదు. ప్రస్తుతం తెలంగాణలో ప్రధానంగా మూడు పార్టీలు పోటీపడు తున్నాయి. అందులోనూ కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ప్రధాన పార్టీలనే చెప్పొచ్చు. భారతీయ జనతాపార్టీ కొన్ని స్థానాల్లోనే పోటీ ఇస్తు న్నది. ప్రధానంగా పోటీపడుతున్న బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లో ఎవరోఒకరు అధికార పీఠాన్ని దక్కించుకుంటారు. అధికశాతం సర్వేలు కాంగ్రెస్‌కు మేజిక్‌మార్క్ ఇస్తున్నాయి. ఒకటి,రెండు సర్వేలు మాత్రం హంగ్‌వైపు మొగ్గుచూపుతున్నాయి. బిఆర్‌ఎస్‌కు కేవలం రెండు సర్వేలు మాత్రమే అనుకూలంగా ఉన్నాయి. ఏదోఒకటి కచ్చితంగా నిజంకాకతప్పదు. కరెక్ట్ అయినవారు తమ సర్వేనే వాస్తవమని, తాము ఎంతో సైంటిఫిక్‌గా సర్వేలు నిర్వహించామని పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటారు. అంచనాలు తప్పినవారు రకరకాల కారణాలు వెతికి సమర్థించుకునే ప్రయత్నం చేస్తారు.ప్రజలు కూడా పెద్దగా పట్టించుకోరు. గత రెండు,మూడు దశాబ్దా లుగా జరుగుతున్న తంతు ఇదే. మొత్తం మీద కొందరి నేతలకు కలలో కూడా ఇవిఎంలు కన్పిస్తున్నాయి. ఓటర్లు మాత్రం చాలా గుమ్మనంగా ఉన్నారు. ఎవరు మీటింగులు పెట్టినా తండోపతండా లుగా వెళ్లారు. ఎవరు అడిగినా మీకే మా ఓటు అన్నారు. ఎవ రెన్ని డబ్బులు ఇచ్చినా తీసుకున్నారు. మరికొందరు ఎందుకుఇంత తక్కువ ఇస్తున్నారని నిలదీశారు. ఓటు మాత్రం ఎవరికి వేశారో ఆ పరమాత్ముడికే తెలియాలి. ఎన్ని నిబంధనలు ఉన్నా, మరెంత నిఘా ఉన్నా పెద్దఎత్తున డబ్బు వెదజల్లారు.మద్యం పారించారు. చివరి రెండు రోజులు ఇంటింటికి డబ్బులుపంచారు.కోట్లాది రూపాయలు గుమ్మరించినా,వేలాదిలీటర్ల మద్యం పారించినా మరోకపక్క అంతోఇంతో ఓటు బ్యాంకు ఉందని చెప్పుకున్నా,కచ్చితంగా గెలుస్తామనే నమ్మకం చాలామంది నేతల్లో లేదు. మనకే ఓటువేశారా? పోటీచేస్తున్న అందరి అభ్యర్థుల వద్ద డబ్బులు తీసుకున్నారని, మనకే ఓటు వేశారనే నమ్మకం ఏమిటి?తదితర ప్రశ్నలు అన్నిపార్టీలను కలవర పరుస్తున్నాయి. అంతేకాదు తాము పంపిణీ చేసిన డబ్బు ఓటర్లకు చేరిందా? మధ్యలోవారు భోంచేశారా?అనే అనుమాలు తీర్చుకోవడం కోసంమళ్లీ పరిశీలకులను పంపుతున్నారు. వీళ్లు చెప్పేది వాస్తవమా? కాదా? మళ్లీ అనుమా నమే.ఒక జిల్లాలో అభ్యర్థి ఓటుకు రెండువేల చొప్పున పంచాలని డబ్బుఇచ్చి పంపితే కానీ పంచింది వెయ్యి రూపాయలని తెలియడంతో విస్తుపోయారు.చేసేదిఏమీలేక మిగిలిన వెయ్యి రూపాయలు తానేస్వయంగా పంపిణీచేసివచ్చారు ఓ అభ్యర్థి.ఎన్నో నియోజకవర్గాల్లో మధ్యవర్తులు లక్షలాది రూపాయలు భోంచేసినట్లు ఆరోపణలు రావడంతో ఘర్షణలు కూడా జరిగాయి.కొన్ని పోలీసు స్టేషన్‌వరకు వెళ్లాయి. మరి కొన్నిసార్లు రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు పట్టుకున్న డబ్బును నిందితులు తారుమారు చేసి కొంత స్వాహా చేసినట్లుకూడా కొన్ని ప్రాంతాల నుంచి సమాచారం.పోలీసుల లోపాయికారీతనంతో చేతులు కలిపి డబ్బులు భోంచేసినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. ఈసారి తెలంగాణలో కులాలవారీగా కూడా ఓట్లుచీలిపోయినట్లు చెబుతున్నారు. పైకి కన్పించకపోయినా ఓట్ల రూపంలో ఇవి ఎంలలో చేరుకున్నట్లు చెబుతున్నారు. సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతూ అణగదొక్కబడుతున్న వర్గాలన్నింటినీ ఏకం చేయాలనే ప్రయత్నం ఈసారికూడా సఫలీకృతంకాలేదనే చెప్పొచ్చు.ఏదిఏమైనాపథకాలు, పాపాలు పక్కనపెట్టి కొన్నిప్రాంతాల్లో అభ్యర్థులను కులప్రాతిపదికన చూసి ఓట్లు వేసినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఓటు ఎటోచెప్పలేనిస్థితి. పైకి ఎంతగంభీరంగా కన్పించినా పత్రికావిలేకరుల సమావేశాలుపెట్టి తమపార్టీకే విజయమని ఎవరికివారు చెప్పుకుంటున్నా ప్రతి నాయకుడిలో అనుమానం,భయం రాజ్యమేలుతున్నది. దీనికితోడు కొందరిలో ఇవిఎంల మీద కూడా అనుమానాలున్నాయి.వాటి భద్రత విషయంలో ఎన్నికల కమిషన్ ఎంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా నమ్మకం లేక తమ పార్టీకి చెందిన కార్యకర్తలను ఇరవైనాలుగు గంటలపాటు స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్‌కేంద్రాలకు తీసుకు వచ్చేవరకు కాపలా ఉండే విధంగా ఎవరికివారు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక ఈ ఎన్నికల ఫలితాలపై కోట్లాది రూపాయల పందాలు కడుతున్నారు. తెలంగాణవారే కాదు పొరుగునున్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి వచ్చి కోట్లాది రూపాయల బెట్టింగ్ కాస్తున్నారు. కొందరు క్రికెట్ బుకీ లను రంగంలోకి దించినట్లు చెబుతున్నారు. మొత్తం మీద ఈ ఎన్నికల్లో పెట్టిన ఖర్చు, పంపిణీ జరిగిన తీరుతో ప్రస్తుతం పడుతున్న టెన్షన్ చూస్తే మన ప్రజాస్వామ్యం ఎలా వర్ధిల్లుతున్నదో అద్దంపడుతున్నది. ●

# తాత్కాలిక ఉపశమనం శాశ్వతం కావాలి


డి.కోలాహలం రామ్‌కిశోర్

ఇజ్రాయెల్ తన బలమైన సైనిక శక్తితో గాజాపై ప్రతీకార దాడులతో విరుచుకుపడింది. గాజాలోని హమాస్ తీవ్రవాదులను అంతం చేస్తున్నామనే నెపంతో గాజా పౌరులపై కూడా దాడులు చేసింది. బాంబుల వర్షం కురిపించింది. మహిళలు,వృద్ధులు, చిన్న పిల్లలు వేల సంఖ్యలో మరణించారు. మొత్తంగా 13వేల మంది చనిపోయారని చూచాయగా లెక్క తేలింది. అసలు ఎన్ని మరణాలు సంభవించాయో ఇంకా పూర్తి సమాచారం గణాంక వివరాలతో బయటకు రాలేదు. ప్రస్తుతం తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కాస్త గాజా ప్రజలకు ఊపిరిపీల్చుకునే అవకాశం దక్కింది. యుద్ధ విరమణకు మరో రెండు రోజులు పొడిగించేందుకు ఇజ్రాయెల్ హమాస్‌ల మధ్య తాజాగా తాత్కాలిక అంగీకారం కుదరటం మంచిదే అయింది. సుమారు 23 లక్షల గాజా ప్రజలకు తాత్కాలిక ఉపశమనం దొరికింది. ఇరుపక్షాలు బందీలను విడుదల చేయడం మంచిదే. ఆ సంఖ్య సంపూర్ణంగా జరగాలి. గాజా బాధితులకు ఈ శాంతి యుత పరిణామాలు కొంత ఊరటను కలిగించాయి. పలు దేశాలు అందించే మానవతా సహాయం ఎలాంటి ఆటంకాలు లేకుండా బాధితులకు చేరటంలో అనేక అవరోధాలు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం అరకొర సహాయం వారికి ఏ మాత్రం సరిపోవడం లేదు. ఐక్యరాజ్యసమితి విభాగాలు, ఇతర దేశాలు తమకు తోచిన సహాయం చేస్తున్నాయి. ఆహారం, మెడిసిన్, పాలు, దుస్తులు, నీరు, పెట్రోలు, ఇతర నిత్యావసర వస్తువులు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నాయి. మన భారతదేశం కూడా తనవంతు సహాయం నిండుమనసుతో చేస్తుంది. యుద్ధ మారణకాండను చూసి ప్రపంచ ప్రజల సానుభూతి వెల్లువలా గాజా బాధితుల పక్షాన నిలిచింది. ఇజ్రాయెల్ జనవాసాలపై, ఆస్పత్రులపై, స్కూళ్లపై విచక్షణారహితంగా బాంబుల వర్షం కురిపించటాన్ని ప్రపంచ ప్రజలు ర్యాలీలు నిర్వహిస్తూ తమ నిరసనను తెలుపుతున్నారు. యుద్ధం పూర్తిగా ఆగిపోవాలి. ఇజ్రాయెల్ ఆగడాలను పూర్తిగా బలపరుస్తున్న అమెరికా, ఇతర ఐరోపా దేశాలు తమ దృష్టి కోణాన్ని మార్చుకోవాలి. గాజాలో శాశ్వత శాంతికోసం ఇజ్రాయెల్‌పై తమ ఒత్తిడిని పెంచాలి. ఇజ్రాయెల్‌పై యుద్ధ నేరారోపణలను చేయాలి అని వారి స్వదేశ పౌరులు ప్రదర్శనల ద్వారా వారి ప్రభుత్వాలను డిమాండు చేస్తున్నాయి. అలాగే హమాస్, ఇజ్రాయెల్‌పై చేసిన అమానుష, ఆకస్మిక దాడులను జరిపి మారణకాండను, కిడ్నాపింగ్‌లను కూడా బలంగా ప్రపంచ దేశాలు ఎలాంటి శషభిషలు లేకుండా ఖండించాలి. దానితోపాటు ఈ దాడులకు గత 76 యేళ్లుగా ఇజ్రాయెల్ పాలస్తీనా ప్రజల పట్ల అనుసరించిన అక్రమ నిర్బంధాలు, అణచివేతలే కారణమన్న సత్యాన్ని కూడా ప్రపంచ ప్రజలకు ఆదేశాలు ప్రకటించాలి. గడిచిన చరిత్ర తేటతెల్లగా ప్రపంచం ముందు ఉంది. చరిత్రను ఎవరు వక్రీకరించినా నిజాలు దాగవు. సత్యాన్ని ఎవరు ఎన్ని రకాలుగా తమ మీడియాల శక్తి ద్వారా మసిబూసి మారేడు కాయ చేయాలన్నా అది నేటి ఆధునిక యుగంలో అసాధ్యం. సత్యాన్ని ప్రకటించడానికి అదేశాలకు ధైర్యం, నిజాయితీ కావాలి. తమ దేశాల ఆర్థిక ప్రయోజనాల కోసం ఆ దేశాలు ఇజ్రాయెల్‌ను బలపరుస్తున్నాయనేది ప్రపంచానికి తెలుసు. మొదటి నుంచి అమెరికా ప్రపంచ దేశాలపై తన గుత్తాధిపత్యం కోసం నాటో కూటమి ద్వారా చేస్తున్న ప్రయత్నాలు ప్రపంచానికి తెలిసిందే. ఇందులో దాపరికం లేదు. ఇజ్రాయెల్‌ను బలపర్చడంలో నాటో కూటమి ఆర్థిక సామ్రాజ్య విస్తరణనే కారణం.యుద్ధ విరమణ సంధికాలం ముగిసిన వెంటనే తమ సైన్యం గాజాను తిరిగి చెరపడతామని, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చేసిన ప్రకటన ఆయన తన కర్కశత్వాన్ని,క్రూరత్వాన్ని, మరోసారి వెల్లడిచేశారు. ఈ యుద్ధోన్మాది ప్రకటన పశ్చిమాసియాతోపాటు ప్రపంచ శాంతి సుస్థిరతకు కూడా తీవ్రంగా చేటుచేస్తాయి. ఈ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే, వాస్తవాలను విస్మరిస్తే ప్రపంచానికే ప్రమాదం. ఈ పరిస్థితులు మరింతగా దిగజారకుండా ఉండాలంటే మరో ప్రపంచ యుద్ధం జరగకూడదనుకుంటే తాత్కాలిక ఒప్పందాలు లాంటి కంటితుడుపు చర్యలు సరిపోవు. గాజాలో మారణకాండ పూర్తిగా ఆగిపోవాలి. తక్షణం యుద్ధ విరమణ పూర్తిస్థాయిలో జరగాలి. మొన్న స్పెయిన్‌లో ఈయూ, అరబ్, ఉత్తర ఆఫ్రికా దేశాలు పిలుపిచ్చినట్లు ఇజ్రాయెల్ తన యుద్ధోన్మాదాన్ని తక్షణం విరమించాలి.గాజా పునర్నిర్మాణానికి, శాంతికి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రపంచదేశాల సహకారం అవసరం. ఈ విషయంలో అమెరికా, నాటో కూటమి కూడా మానవత్వంతో ముందుకు రావాలి. ●

# బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడమే మార్గం!

ఎస్. కిష్టయ్య

ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లలతో బలవంతంగా పనిచేయించుకోవడం, బలవంతపు పెళ్లిళ్లు, ఇళ్లల్లో వెట్టిచాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపు వృత్తి,పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయపెట్టి హింసించి, మోసగించి, బెదిరించి వివిధ రకాలుగా శ్రమదోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన. ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధిలేక బాలకార్మికులుగానే ఉండిపోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడిపడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్తోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు.వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు.కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి, వెట్టిచాకిరి చేస్తున్న బాలలకు విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగంలోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసిపిల్లల బంగారు కలలు చెదిరిపోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత



పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించకపోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజ్యాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగచేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించుకోవడం అపరాధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో గనులలో ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని శక్తికి మించిన పనులలో నియమించరాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియమించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలా మంది పిల్లలు బాలకార్మికులుగానే మిగిలిపోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈ నాటికీ ఫలించని కలగానే మిగిలిపోతున్నది. ప్రపంచ బాలకార్మికుల్లో మూడో వంతు మంది మనదేశంలోనే ఉన్నారని ఒకఅంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఐదు నుండి పదిహేను సంవత్సరాలలోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మానివేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండుగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబరు 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత యేటా ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తూనే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడంలేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి,నిర్బంధప్రాథమిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది.ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవగాహన కల్పించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధారపడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి. ●

### అమెరికాలో ఘోరం: భారతీయ విద్యార్థిని బంధించి..

# పైపులతోకొట్టి హింసించిన దుండగులు



**వాషింగ్టన్, డిసెంబరు 1 :** అమెరికాలో కొన్ని నెలలపాటు కొందరు వ్యక్తుల చేతిలో తీవ్ర హింసలకు గురైన భారత విద్యార్థిని పోలీసులు రక్షించారు. ఏడు నెలలపాటు తీవ్ర వేదనకు గురైన ఒక భారతీయ విద్యార్థిని తాజాగా అమెరికా పోలీసులు రక్షించారు. అతడిని బంధించి మూడు ఇళ్లలో బలవంతంగా పని చేయించారని, కనీసం అతడికి బాత్రూమ్ సదుపాయం లేకుండా వేదనకు గురిచేశారని గుర్తించారు. పీవీసీ పైపులతో అతడిని శారీరకంగా హింసించినట్లు తెలుస్తోంది. మిస్సోరి రాష్ట్రంలోని సెయింట్ చార్లెస్ కౌంటీలో జరిగిన ఈ ఘటనలో పోలీసులు ముగ్గురు వ్యక్తుల్ని అరెస్టు చేశారు. వారిపై కిడ్నాప్, మానవ అక్రమ రవాణా, దాడి వంటి నేరాభియోగాలు మోపారు. ప్రస్తుతం బాధితుడిని రక్షించిన పోలీసులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడు వెల్లడించిన వివరాలు, కోర్టు పత్రాల ప్రకారం బాధితుడి పేరును పోలీసులు బయటకు వెల్లడించలేదు. అతడు మిస్సోరి యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో చదువుకునేందుకు ఎన్నో ఆశలతో గతేడాది అమెరికా వచ్చాడు. ఈ ఏప్రిల్‌లో సదరు విద్యార్థిని నిందితుడు వెంకటేశ్ ఆర్ సత్తారు తన ఇంటికి తీసుకువచ్చాడు. వారిద్దరూ బంధువులు కూడా. ఆ తర్వాత నుంచి బలవంతంగా ఇంటి పనులు చేయించడం మొదలు పెట్టాడు. రోజంతా పనిచేయాల్సి వచ్చేదని బాధితుడు తెలిపాడు. సత్తారు తన ఐటీ సంస్థతోపాటు అతడికున్న మూడు ఇళ్లలో కూడా పనులు చేయించేవాడు. గత ఏడు నెలలుగా అతడిని ఒక బేస్‌మెంట్‌లో బంధించారు. అక్కడే కాంక్రీట్ ఫ్లోర్‌పైనే నిద్రించాల్సి వచ్చేది. అక్కడ కనీసం బాత్రూమ్ సదుపాయం లేదని ఆ అభియోగాలను బట్టి తెలుస్తోంది. కేవలం మూడు గంటలు మాత్రమే నిద్రపోనిచ్చేవారని, సరిగా తిండి కూడా పెట్టలేదని బాధిత విద్యార్థి తెలిపాడు. బంధించి కూడా తనపై సిసికెమెరాల ద్వారా నిఘా పెట్టారన్నాడు. ఇచ్చిన పని సరిగా చేయకపోతే, ముగ్గురు నిందితులు అతడిని తీవ్రంగా కొట్టేవారు. కొన్నిసార్లు దుస్తులు తీయించి, ఒళ్లంతా కుళ్లబొడిచేవారు. ఎలక్ట్రిక్ వైర్లు, పివిసి పైపులతో దాడి చేసేవారు. అతడి ఒంటిపై గాయాలున్నాయని, పలుచోట్ల ఎముకలు చిట్లాయని, ఇదొక అమానవీయ ఘటన అని కోర్టు పత్రాల్లో అధికారులు పేర్కొన్నారు. 911 వచ్చిన ఫోన్ కాల్ ద్వారా పోలీసులు సత్తారు ఇంటికి వెళ్లారు. అయితే వారిని లోపలికి రానివ్వలేదు. అదే సమయంలో బేస్‌మెంట్ నుంచి బాధిత విద్యార్థి పరిగెత్తు కొచ్చాడని, అప్పుడు అతడు ఒంటినిండా గాయాలతో, వణుకుతూ కనిపించాడని వెల్లడించారు. సత్తారుతోపాటు మిగతా ఇద్దరు నిందితులు నిఖిల్‌వర్మ, శ్రావణ్ వర్మ తన స్టూడెంట్ వీసా కోసం సహకరిస్తున్నారని భావించానని, అయితే వారు తన పత్రాలను ధ్వంసం చేశారని ఆ విద్యార్థి ఆరోపించాడు.

సత్తారు ధనవంతుడని, భారత్‌లోని రాజకీయ నేతలతో సంబంధాలున్నట్లు చెప్పాడు. అతడు ఒక రింగ్‌లీడర్ అని పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం అతడిపై మానవ అక్రమ రవాణాకు దోహదం చేసేలా పత్రాలను దుర్వినియోగం చేస్తున్నాడనే అభియోగాలను మోపారు.



### కైలాస దేశంతో ఒప్పందం..

# పరాగ్వేలో కీలక అధికారి పదవికి గండం!

**బ్యూనస్ ఎయిర్స్, డిసెంబరు 1:** వివాదాస్పద స్వామిజీ నిత్యానంద మళ్లీ వార్తల్లో నిలిచారు. ఆయన స్థాపించిన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాసతో ఒప్పందం చేసుకున్నందుకు పరాగ్వే వ్యవసాయ శాఖమంత్రి పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఇదే తరహాలో నిత్యానంద దక్షిణ అమెరికాలోని పలువురు ప్రభుత్వాధికారులను తప్పుదోవ పట్టించినట్లు సమాచారం. ఈ యేడాది మొదట్లో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస ప్రతినిధులు జెనీవాలో నిర్వహించిన ఐరాస సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కైలాసతో దౌత్యసంబంధాల ఏర్పాటుకు కృషి చేస్తానని అంతర్జాతీయ వేదికలపై కైలాసదేశ సార్వభౌమత్వానికి గుర్తింపు లభించేలా మద్దతు ఇస్తామని పరాగ్వే వ్యవసాయ మంత్రిత్వశాఖలోని ముఖ్యఅధికారి ఆర్నాల్డ్ చమర్రో ఓ ప్రకటనపై సంతకం చేశారు. అయితే దీనిపై పరాగ్వేలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. మరోవైపు ఇదో కుంభకోణమని ఆరోపిస్తూ నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో తూర్పారపట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆర్నాల్డ్ తన పదవికి రాజీనామా చేశారు. అమెరికా, కెనడాకు చెందిన స్థానిక నాయకులతో కూడా కైలాస ప్రతినిధులు ఇదే తరహాలో పలు ఒప్పందాలు చేసుకున్నట్లు సమాచారం. ఈ ప్రకటన గురించి ఆర్నాల్డ్ చమర్రో స్థానిక వార్తాసంస్థతో మాట్లాడుతూ 'యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస ఎక్కడుందో నాకు తెలియదు. మౌలిక సదుపాయాలు, నీటి పారుదలకు సంబంధించి పరాగ్వేకు సాయం చేస్తామని కైలాస ప్రతినిధులు ముందుకు రావడంతో నేను ప్రకటనా పత్రాలపై సంతకం చేశాను' అని తెలిపారు. మరోవైపు పరాగ్వేలోని స్థానిక మున్సిపాలిటీలతో చేసుకున్న ఒప్పందాలకు సంబంధించిన ప్రతులను కైలాస సామాజిక మాధ్యమ ఖాతాల్లో ఉంచడంతో దానిపై తీవ్ర దుమారం చెలరేగింది. గతంలో అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలోని నెవార్క్ నగర యంత్రాంగాన్ని కూడా కైలాస ప్రతినిధులు ఇదే తరహాలో మోసం చేశారు. ఈ మేరకు నెవార్క్ నగర యంత్రాంగం ఒక ప్రకటన విడుదల చేసింది.


నిత్యానంద భారత్‌లో అత్యాచారం సహా వివిధ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే ఆయన 2019లో దేశం విడిచి పారిపోయారు. తర్వాత ఈక్వెడార్ సమీపంలోని ఓ ద్వీపంలో ఉన్నట్లు ఇంటర్‌పోల్ వర్గాలు తెలిపాయి. ఆ ద్వీపానికే యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస అని పేరు పెట్టి తనను తాను ప్రధానిగా ప్రకటించుకున్నారు. కైలాసకు సొంతంగా డాలర్, రిజర్వ్ బ్యాంకు, జెండా, పాస్‌పోర్టును తీసుకొచ్చారు. అనంతరం కైలాస ప్రతినిధిగా చెబుతూ విజయప్రియ నిత్యానంద అనే మహిళ ఈ యేడాది ఫిబ్రవరిలో జెనీవాలో జరిగిన ఐరాస సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ నిత్యానందను భారత్ వేధిస్తోందని ఆరోపించారు.

## మణిపూర్‌లో భారీ చోరీ రూ.18.85కోట్లు దోచుకెళ్లిన సాయుధ దుండగులు


**ఇంఫాల్,డిసెంబరు 1 :** గత కొన్ని నెలలుగా రెండు జాతుల మధ్య నెలకొన్న ఘర్షణలతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో భారీ చోరీ జరిగింది. గత కొన్నినెలలుగా రెండు జాతుల మధ్య నెలకొన్న ఘర్షణలతో అట్టుడు కుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో భారీ చోరీ జరిగింది. ఉఖ్రుల్ జిల్లాలలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో దుండగులు కోట్ల కొద్దీ నగదు దోచుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బ్యాంక్ మేనేజర్, సిబ్బంది రోజు లావాదేవీలు, డిపాజిట్ కార్యకలాపాలను ముగించారు. కస్టమర్లు లోపలికి రాకుండా బ్యాంకు బయట ఉన్న మెయిన్ డోర్‌ను మూసేసి లోపల పనిచేసుకుంటున్నారు. ఆ సమయంలో సుమారు 10 మంది గుర్తు తెలియని సాయుధ దుండగులు అకస్మాత్తుగా లోపలికి ప్రవేశించారు. స్ట్రాంగ్ రూమ్ దగ్గర విధుల్లో ఉన్న బ్యాంక్ మేనేజర్, సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేశారు. అనంతరం బ్యాంకులో ఉన్న రూ.18.85కోట్ల నగదును దోచుకుని అక్కడి నుంచి ఉడాయించారు. ఈ దొంగతనానికి సంబంధించిన దృశ్యాలు బ్యాంకులోని సీసీటీవీ ఫుటేజ్‌లో నిక్షిప్తమయ్యాయి. దుండగులు ఏకే రైఫిల్స్ సహా పలు ఆయుధాలతో లోపలికి ప్రవేశించినట్లు సీసీటివిలో రికార్డయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దుండగుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, మే3న జాతి ఘర్షణలు చెలరేగిన తర్వాత మణిపూర్ రాష్ట్రంలో ఇది మూడో భారీ బ్యాంకు దోపిడీ ఘటన కావడం గమనార్హం.

### ఎక్కువ మంది పిల్లల్ని కనండి..

# రష్యన్ మహిళలకు పుతిన్ విజ్ఞప్తి



**మాస్కో,డిసెంబరు 1 :** రాబోయే రోజుల్లో రష్యా జనాభా పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలని దేశ మహిళలను అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విజ్ఞప్తి చేశారు. రష్యా రాజధాని మాస్కోలో జరిగిన వరల్డ్ రష్యన్ పీపుల్ కౌన్సిల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ 1990 నుంచి రష్యాలో జననాల రేటు పడిపోయిందని, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి సుమారు మూడు లక్షలకు పైగా ప్రాణనష్టం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో రష్యా జనాభాను పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలని దేశ మహిళలను కోరారు. పాత తరంవారు నలుగురు, ఐదుగురు పిల్లల్ని కనడం వల్ల మన సమాజం బలంగా ఉంది. మన అమ్మమ్మలు, నానమ్మలకు ఏనిమిది మంది పిల్లలు ఉండేవారనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఈ సంప్రదాయాన్ని మనం కాపాడుకుందాం. పెద్ద కుటుంబాలుగా ఉండటం అనేది దేశంలో ప్రామాణికంగా మారాలి. కుటుంబం అనేది కేవలం సమాజానికి పునాది మాత్రమే కాదు. ఆధ్యాత్మికతకు, నైతికతకు నిదర్శనం. భవిష్యత్తు తరాలు రష్యా జనాభాను పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. ఇది ప్రపంచంలో రష్యాని బలోపేతం చేస్తుంది అని పుతిన్ తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇరువైపులా సుమారు లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని బ్రిటన్ రక్షణ మంత్రిత్వ శాఖ అంచనా వేస్తోంది. సుమారు ఎనిమిది నుంచి తొమ్మిది లక్షల మంది సాధారణ పౌరులు దేశం వీడి ఉంటారని 'రష్యా పాలసీ గ్రూప్' తెలిపింది. మరోవైపు ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా పలు పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షల కారణంగా రష్యా తీవ్రమైన కార్మికుల కొరతను ఎదుర్కొంటోంది. ఇది ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనానికి కారణమవుతోందని అంతర్జాతీయ ఆర్థికరంగ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



### ఆహ్వానం అందక.. అరగంటపాటు

# విమానం డోర్ వద్దే నిల్చున్న అధ్యక్షుడు!

**దోహా,డిసెంబరు 1 :** జర్మనీకి ఖతార్ నుంచి దౌత్యపరమైన ఎదురు దెబ్బ తగిలింది. అయితే, అది ఉద్దేశపూర్వకంగా జరిగిందా? లేదా తేలియాల్సి ఉంది. విదేశీ నేతలకు వారి స్థాయి ప్రకారం ప్రొటోకాల్ స్వాగతం ఉంటుంది. ఇందుకోసం ముందస్తు ఏర్పాట్లు ఉంటాయి. అయితే ఇటీవల ఖతార్ పర్యటనకు వెళ్లిన జర్మనీ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ స్టీన్ మీర్‌కు ఇదే విషయంలో చేదు అనుభవం ఎదురైంది. అందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇటీవల జర్మనీ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ ఖతార్ రాజధాని దోహాకు వెళ్లారు. అయితే, ఆ సమయంలో విమానం వద్ద ఆయన్ను ఆహ్వానించేందుకు ఖతార్ అధికారులు ఎవరూ లేరని మీడియా కథనాలు వెలువడ్డాయి. దాంతో వాల్టర్ విమానం డోర్ వద్దే ఆగిపోయారు. అర్ధ గంట పాటు చేతులుకట్టుకొని అక్కడే నిల్చుండిపోయారు. అయితే అప్పటికే అక్కడ ఖతార్‌లోని జర్మనీ దౌత్యవేత్తతో పాటు గౌరవవందనం ఇవ్వడానికి సిబ్బంది సిద్ధంగానే ఉన్నప్పటికీ ఈ పరిస్థితి ఎదురైంది. ఖతార్ విదేశాంగ శాఖకు చెందిన మంత్రి ఒకరు వచ్చే వరకు జర్మనీ అధినేత ముందడుగు వేయలేదు. దీని తర్వాత కూడా ఆయన అనుకున్న సమయానికే వాల్టర్.. ఖతార్ పాలకుడు షేక్ తమీమ్ బిన్ హామద్ అల్‌థనీతో భేటీ అయ్యారు. కేవలం మూడుగంటలపాటు జరిగిన పర్యటనలో ఆయన హమాస్ చెరలో ఉన్న జర్మనీ పౌరుల గురించి ప్రధానంగా చర్చించారు. వారి విడుదలకు ఖతార్ తన వంతు కృషి చేస్తుందని అనుకుంటున్నాను. క్లిష్టమైన చర్చల సమయంలో.. ఎవరూ హామీలు ఇవ్వలేదరు అని భేటీ అనంతరం మీడియాతో అన్నారు. అక్టోబర్ 7వ తేదీన హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి జరిపి 240 మందిని బందీలుగా తీసుకెళ్లింది. వారిలో ఇజ్రాయెల్ వాసులతోపాటు విదేశీయులు కూడా ఉన్నారు. గాజాలో ఇజ్రాయెల్ కాల్పుల విరమణ, బందీల విడుదలకు ఖతార్ రెండు వర్గాల మధ్యవర్తిత్వం చేస్తోంది. ఈ క్రమంలో తమదేశీయులు విడిపించుకునేందుకు వాల్టర్ ఖతార్ వచ్చారు. అయితే, ప్రస్తుత పరిణామం షెడ్యూల్ లోపంవల్లా? లేక ఉద్దేశపూర్వకమా? అనేది స్పష్టత లేదు.

# భారత్‌లోనే కర్బన ఉద్గారాలు తక్కువ

## కాప్28 సదస్సులో మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ, డిసెంబరు 1 :** ప్రపంచవ్యాప్తంగా కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు సమిష్టికృషితో ముందుకురావాల్సి ఉందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రీన్‌క్రెడిట్ కార్యాచరణ అనేది సాధ్యం అవుతుందని, కర్బన ఉద్గారాల తగ్గింపులో ప్రజలభాగస్వామ్యం కూడా అనివార్యమన్నారు. దుబాయిలో జరిగిన కాప్28 వాతావరణ సదస్సులో ప్రధానిమోడీ ప్రసంగించారు. జనాభా తక్కువ ఉన్న ఇతర దేశాలతోపోలిస్తే భారత్‌లో కర్బన ఉద్గారాలు అత్యంత తక్కువ అని అన్నారు. ప్రపంచ జనాభాలో 17శాతంగా భారత్ జనాభా ఉందని, ప్రపంచస్థాయి కర్బన ఉద్గారాల విడుదలలో భారత్ వాటా కేవలం నాలుగుశాతం మాత్రమేనన్నారు. ఎన్డీసీ లక్ష్యాల సాధనలో భారత్ శరవేగంగా ముందుకు వెళుతోందన్నారు. శిలాజ ఇంధన లక్ష్యాలను గడువుకు తొమ్మిదేళ్ల ముందే సాధించామని ప్రధానిమోడీ అన్నారు. గతశతాబ్దంచేసిన తప్పులను సవరించుకునేందుకు మనకు ఎంతో సమయం లేదని, ప్రతి దేశం కూడా ఇందుకోసం ఎన్డీసీ లక్ష్యసాధనకోసం శరవేగంగా ముందుకు కదలాలని సూచించారు. కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్(కాప్)అనేది ఐక్యరాజ్య సమితి పరానయవరణ పరిరక్షణ, వాతావరణలో మార్పులపై చేసే కార్యాచరణను రూపకల్పనలో నిర్ణయాత్మక మండలిగా పనిచేస్తోంది. పర్యావరణ మంత్రిత్వశాఖ ఇప్పటికే భారత్‌లో సానుకూలథృక్పథంతో ముందుకు పోతున్నట్లు మోడీ తెలిపారు. జీవనశైలి పర్యావరణ ఉద్యమాన్ని నడపించేందుకు మోడీ 2021లోనే స్వయంగాప్రకటన చేసారు. ఎన్డీసీ నిర్ణయించిన భూతాపం కట్టడికి భారత్ ముందుగానే కృషిని ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా భూతాపం 1.5 డిగ్రీలు సెల్సియస్‌గా ఉండేవిధంగా కృషిజరగాలని ఎన్డీసీ నిర్ణయించింది. ఈ సదస్సులో మోడీతోపాటు కాప్ 28 అధ్యక్షుడు సుల్తాన్ అల్‌జబేర్, సమితి వాతావరణ మార్పుల కమిటీ అధ్యక్షుడు సైమన్ స్టీల్‌కూడా పాల్గొన్నారు. సంపన్న దేశాలు తమ వద్ద ఉన్న సాంకేతికపరిజ్ఞానాన్ని ఇతర దేశాలకు అందించాలని, దీనివల్ల వాతావరణ మార్పులపై అన్ని దేశాలు సమిష్టికృషి చేసేందుకు వీలుకలుగుతుందనిమోడీ నొక్కిచెప్పారు.

# మహిళా శక్తిని తొక్కిపెడుతున్న ఆర్‌ఎస్‌ఎస్

## కేరళలో వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ



**వాయనాడు, డిసెంబరు 1:** బిజెపీ సైద్ధాంతిక గురువు ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పుడూ కూడా రాజకీయాల్లో మహిళలు ఎదగాలనికోరుకోలని, అధికారంలో మహిళల భాగస్వామ్యాన్ని వ్యతిరేకించిందని రాహుల్ గాంధీ అన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ అయితే అధికారంలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ముందునుంచీ కోరుకుంటున్నదని పేరొనకన్నారు. వచ్చే పదేళ్లలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పదిశాతం మహిళలకు కేటాయిస్తుందని అన్నారు. కేరళ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించినసదస్సులో రాహుల్ మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ మొత్తం చరిత్రలో మహిళల భాగస్వామ్యం కోరుకున్న దాఖలాలులేవని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ విభాగాల్లోని వివిధ పదవుల్లోకి మహిళలను ఇప్పటివరకూ అనుమతించలేదన్నారు. తాను ఇదే ప్రస్తావనకు తెస్తే ఆర్‌ఎస్‌ఎస్ నాయకత్వం తమకు మహిళా విభాగాలూ ఉన్నాయని చెప్పారని గుర్తుచేసారు. అయితే వారికి ఇలాంటి మహిళా సంఘాలు ఉన్నాయా అన్నది కాదని, ఆర్‌ఎస్‌ఎస్ అధికారపదవుల్లో మహిళల భాగస్వామ్యం ఉన్నదా అన్నదే ప్రశ్నిస్తున్నామని రాహుల్ అన్నారు. తమ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా వచ్చే పదేళ్లలో కనీసం 50 శాతం మంది మహిళలు ముఖ్యమంత్రులు కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పార్టీకి ఇదొక మంచి లక్ష్యమని లక్ష్యసాధనకు కృషిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నేటినుంచి పదేళ్లలోపే ఈ లక్ష్యం సాధనకు కార్యోన్ముఖం అవుతుందన్నారు. ప్రస్తుతం మనకు ఒక్కరు కూడా మహిళా ముఖ్యమంత్రి లేరని అయితే కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహిళా నేతల్లో మంచి లక్షణాలున్నవారున్నారని, వారికి ముఖ్యమంత్రి అయ్యే సాధన సంపత్తి కూడా మెండుగా ఉందన్నారు.

# గాజాపై ఇజ్రాయెల్ కృత్రిమమేధతో టార్గెట్ల ప్రయోగం



**గాజా(పాలస్తీనా), డిసెంబరు 1:** ఇజ్రాయెల్, పాలస్తీనా హమాస్ మధ్య జరుగుతున్న పోరాటంలో గాజా ప్రాంతం నలిగిపోతోంది. వారం రోజుల తర్వాత మళ్లీ ఇజ్రాయెల్ కాల్పులు, బాంబుదాడులు ముమ్మరం కావడంతోప్రజలు భీతిల్లిపోతున్నారు. రెండు నెలలుగా జరుగుతున్న పోరాటంలో ఇప్పటివరకూ 14 వేలమంది వరకూ చనిపోయినట్లు తెలుస్తోంది ఇజ్రాయిల్ గాజాపై వైమానిక దాడులకు పూనుకోవడంతో అనేకమంది సమిధలుగా మారిపోతున్నారు. అటు భూమిపై నుంచి గగనతలం మీదునుంచి కూడా దాడులు నిర్వహించడంతో గాజా వాసులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. 11రోజుల పోరాటంలో కూడా ఫస్ట్ కృత్రిమ మేధ వార్‌'గా పిలుస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంలో ఇజ్రాయిల్ రక్షణశాఖ మొత్తం కృత్రిమ మేధను వినియోగిస్తోంది. టార్గెట్లను ఎంచుకునేందుకు ఎఐఎంతో ఉపకరిస్తోందని చెపుతోంది. గాస్పెల్, ఆల్కెమిస్ట్, డెప్త్ ఆఫ్ విజ్‌డమ్ వంటి వ్యవస్థలను ఇందుకోసం వినియోగించింది. గాస్పెల్ వనయవస్థలో ఆటోమేటిక్ ఆయుధాలు లక్ష్యం ఛేదించేందుకు శరవేగంగా కదులుతాయి. ఇజ్రాయిల్ డిఫెన్స్ పరంగా చూస్తే ఇప్పటికే 27 రోజుల్లో 12వేల టార్గెట్లు ఛేదించామని చెపుతోంది. సగటున రోజుకు 444 టార్గెట్లు ఛేదించామని వెల్లడించింది. హమాస్‌వేట కోసం, హమాస్ స్థావరాలకోసం కూడా ఈ గాస్పెల్ టార్గెట్లనే వినియోగిస్తోంది. 30వేలనుంచి 40వేలమందివరకూ సందేహాస్పద మిలిటెంట్లు ఉన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ డేటా విభాగం అనుమానిస్తోంది. వీరందరినీ అంత మొందించడమే లక్ష్యంగా ఇపుడు ఇజ్రాయిల్ గాస్పెల్ ఎఐ వ్యవస్థను వినియోగిస్తోంది. గతంలో ఇజ్రాయిల్ ఏరోస్పేస్ ఇం డస్ట్రీస్‌కు మ్యాట్రిక్స్ డిఫెన్స్ భాగస్వామ్యంతో కృత్రిమ మేధ టూల్స్ అభివృద్ధి చేసారు. టార్గెట్లను అవే ఎంపిక చేసుకుని లక్ష్యాలను ఛేది స్తుంటాయి. స్పైస్ బాంబుల్లోకి ఇప్పటికే రాఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ కృత్రిమ మేధనుచొప్పించింది. బాంబుల విభాగంతోపాటు నిఘాకోసం వినియోగించి అన్ని టెక్నాలజీల్లోను కృత్రిమమేధను అమలు చేస్తోంది.


## ఒడిశాలో ఘోరప్రమాదం, ఎనిమిది మంది మృతి



**భువనేశ్వర్,డిసెంబరు 1:** ఒడిశాలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. కియోంఝర్ జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఆగి ఉన్న ట్రక్కును వేగంగా దూసుకొచ్చిన వ్యాన్ ఢీకొట్టడంతో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. 20వ జాతీయ రహదారి బలిజోడి గ్రామ సమీపంలో ఉదయం ఐదు గంటలకు ఈప్రమాదం జరిగింది. ఈఘటనలో 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. వీరిలో ముగ్గురిపరిస్థితి విషమంగా ఉండటంతో కలకత్తా ఆసుపత్రికితరలించారు. ప్రమాదంధాటికిజీపు ముందుభాగం నుజునుజ్జుఅయింది. ప్రమాదానికి కారణమయిన వ్యాన్‌డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ఆతని కోసం గాలిస్తున్నారు. ఘటగావ్‌లో ఉన్న మాతాతారిణి ఆలయానికి వెళుతుండగా ఈప్రమాదం జరిగిందన్నారు. మృతుల్లో ముగ్గురు మహిళలున్నారని వారంతాగంజాం జిల్లాలోని పొడమరి గ్రామానికి చెందినవారని అన్నారు. బాధితుల్లో పలువురు మాజీ రాజ్యసభ సభ్యుడురేణు బాలప్రధాన్ బంధువులు ఉన్నారని పోలీసులు చెప్పారు.

## బెంగళూరులో 44 స్కూళ్లకు బాంబు బెదరింపులు

**బెంగళూరు,డిసెంబరు 1:** బెంగళూరులో పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. రెండు విడతలుగా ఈ బెదిరింపులు రావడం సంచలనంగా మారింది. కర్ణాటక రాజధాని



బెంగళూరులోని పదుల సంఖ్యలో పాఠశాలలకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయని పోలీసులు తెలిపారు. పాఠశాలల్లోనే బాంబులు పెట్టామని సదరు ఈ మెయిళ్లలో పేర్కొనడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వణికిపోయారు. నేటి ఉదయం తొలుత ఏడు ప్రైవేటు స్కూళ్లకు ఈ బెదిరింపు మెయిళ్లు రాగా ఆ తర్వాత కొద్దిసేపటికే మరికొన్ని విద్యాసంస్థలకు అదే తరహాలో బెదిరింపులు వచ్చాయి. తొలుత ఆ సంఖ్య15 అని ఉండగా తర్వాత 44కు చేరింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులను పాఠశాలలను నుంచి బయటకు పంపించారు. తర్వాత వారు బాంబుస్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. వైట్‌ఫీల్డ్, కొరెమంగళ, బసవేశ్వరనగర్, యెళహంక సదాశివకుమార్‌లోని పాఠశాలలకు ఈ బెదిరింపులు వచ్చాయి. ఒక స్కూల్ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాసానికి అతి సమీపంలోని పాఠశాలకు కూడా ఈ మెయిల్ రాగా .. ఆయన స్వయంగా అక్కడకు వెళ్లి దానిని పరిశీలించారు. ఈ క్రమంలో ఒక పాఠశాల విద్యార్థి తల్లిదండ్రులకు అడ్వైజరీ జారీ చేసింది.ఎఈ రోజు మన పాఠశాల అనూహ్య పరిస్థితిని ఎదుర్కొంది. గుర్తు తెలియని వర్గాల నుంచి ఒక మెయిల్ వచ్చింది. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని.. తక్షణమే వారిని ఇళ్లకు పంపివేయాలని నిర్ణయించుకున్నా అని పేర్కొంది. గత ఏడాది కూడా బెంగళూరులోని ఏడు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. అయితే, తర్వాత అవి నకిలీ బెదిరింపులే అయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే ఈ మెయిళ్లు పంపిన వారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు బెదిరింపులు వచ్చిన పాఠశాలల సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తోంది.



## సిబిఎస్ఇ 10,12వ తరగతి ఫలితాల్లో మార్కుల డివిజన్ ప్రకటించం: బోర్డు

**న్యూఢిల్లీ,డిసెంబరు 1 :** 10,12వ తరగతి పరీక్షల ఫలితాల్లో మార్కులకు సంబంధించి ఎటువంటి డివిజన్లు/డిస్టింక్షన్ తాము కేటాయించమని సెంట్రల్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ స్పష్టం చేసింది. మార్కుల శాతాన్ని కూడా పేర్కొనమని స్పష్టం చేసింది. ఒకవేళ ఐదుకంటే ఎక్కువ సబ్జెక్టులను ఎంచుకున్న విద్యార్థుల విషయం కూడా వారు తర్వాత చేరాలనుకున్న ఉన్నత విద్యాసంస్థలు/కంపెనీలే వాటిలో ఉత్తమ పరిగణనలోకి తీసుకొని నిర్ణయం వెలువరిస్తాయని పేర్కొంది. ప్రస్తుతం సీబీఎస్ఇ మార్కులు, పొజిషనల్ గ్రేడ్‌లు ఇస్తున్న విషయం తెలిసిందే. బోర్డు పరీక్షల్లో మార్కుల శాతాన్ని గణించే విధానం గురించి తెలియజేయాలంటూ కొందరు విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై సీబీఎస్ఈ పైవిధంగా స్పందించింది. ఫలితాల్లో భాగంగా ఎటువంటి డివిజన్, డిస్టింక్షన్ లేదా మార్కుల శాతాన్ని ప్రకటించం. ఒకవేళ విద్యార్థి ఐదుకంటే ఎక్కువ సబ్జెక్టులను ఎంచుకున్నట్లయితే వాటిలో ఐదు ఉత్తమ సబ్జెక్టులను గుర్తించడంపై సదరు ఇన్‌స్టిట్యూట్ లేదా నియామక సంస్థ నిర్ణయం తీసుకోవచ్చు అని సీబీఎస్ఈ ఎగ్జామినేషన్ కంట్రోలర్ సన్యమ్ భరద్వాజ్ పేర్కొన్నారు. మార్కుల శాతాన్ని లెక్కించడం, ప్రకటించడం లేదా వెల్లడించడం వంటివి బోర్డు చేయదని భరద్వాజ్ స్పష్టం చేశారు. ఉన్నత విద్యా లేదా ఉద్యోగ సమయంలో ఒకవేళ మార్కుల శాతం అవసరమైతే సదు ఇన్‌స్టిట్యూట్/నియామక సంస్థ వాటిని గణించుకోవచ్చన్నారు. ఇక మెరిట్‌లిస్ట్ ప్రకటించే విధానానికి బోర్డు గతంలోనే స్వస్తి చెప్పిన విషయం తెలిసిందే.

## పాస్‌పోర్ట్ పోయినది

పీతాని ఇమ్మానుయేలు S/O వెంకటరత్నం, రామన్నపేట,అత్తిలి గ్రామం,అత్తిలి మండలం నేను ఇంటి వద్ద నుండి పాస్‌పోర్ట్ (P0256784) స్కానింగ్ పంపుటకు అత్తిలి మీ సేవకి వెళ్ళుచుండగా మార్గమాధ్యలో పడిపోయినది. దొరికితే ఈ నెంబర్‌కి తెలుపగలరు

7569578857


# పాత భవనం తొలగింపులో బయటపడిన ఇనుప పెట్టె

## - సీజ్ చేసిన తహసిల్దార్ - ఈనెల 23న తెరవడం జరుగుతుంది

ఆగిరిపల్లి డిసెంబరు 1 ప్రభాతవార్త. : మండల కేంద్రమైన ఆగిరిపల్లి బ్రాహ్మణ వీధిలో దశాబ్దాల కాలం నాటి పాత భవనాన్ని తొలగిస్తుండగా ఇనుప పెట్టి బయటపడింది. ఇంటి యజమాని దేవులపల్లి కృష్ణ ఈ పురాతన భవనాన్ని ఎండూరు శివరామకు విక్రయించటం జరిగింది. ఇటీవల పురాతన భవనాన్ని తొలగిస్తుండగా ఇనుప పెట్టె ఆరు చిన్న ఇనుప పెట్టెలు లభ్యమైనాయి వాడిని కొట్టి చప్పుడు కాకుండా భద్రపరిచారు. విషయం తెలుసుకున్న పోలీసులు శుక్రవారం ఉదయం తాసిల్దార్ ఉదయభాస్కర్ ఏఎస్ఐ శ్రీనివాస్ రావు సిబ్బందితో వెళ్లి వాటినిఅధీనంలో తీసుకున్నారు. తమ ఆధీనంలో ఉన్న పెట్టెలను ఈనెల 23న ప్రార్థన భవన యజమాని పురావస్తు అధికారుల



సమక్షంలో తెరవబడుతుందని తాసిల్దార్ ఉదయభాస్కర్ తెలిపారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# వై ఎన్ కళాశాల లోఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ



ప్రభాతవార్త నరసాపురం : స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో యన్.ఎస్.ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిధి గా స్థానిక చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు విచ్చేసి 'ఎయిడ్స్ హెచ్ఐవీపై ఇప్పటికీ ఇంకా ఎన్నో అపోహలు, అనుమానాలు ఉన్నాయి. శరీర ద్రవాలు అంటే రక్తం, వీర్యం, యోని ద్రవాలు, తల్లి పాలు ద్వారా తప్ప ఇతరత్రా హెచ్ఐవీ సోకదని ఇప్పటికే నిర్ధరణ అయింది.తాకినా, ముద్దు పెట్టుకున్నా, కౌగలించుకున్నా, ఒకరి వస్తువులు ఒకరు వాడుకున్నా హెచ్ఐవీ సోకదు.సంప్రదాయ వైద్యం ఎయిడ్స్ ను తగ్గించదు. దోమలు, ఇతర కీటకాల ద్వారా హెచ్ఐవీ వ్యాపించదు. మీకు అనుమానం కలిగినపుడు హెచ్ఐవీ పరీక్ష చేయించుకుని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎయిడ్స్ ఉన్న వారికి మనం మనో ధైర్యం కల్పిస్తే వారు ఎక్కువ రోజులు జీవించడానికి ఆస్కారం ఉంది. కావున మీ విధ్యార్థులంతా దీనిపై అవగాహన చేసుకుని మిగిలిన వారికి అవగాహన కల్పించినట్లైతే ఎయిడ్స్ రహిత సమాజాన్ని తయారు చేయవచ్చని ' అన్నారు. తదనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు.విధ్యార్థిని విధ్యార్థులందరు ఎయిడ్స్ అవగాహనపై నినాదాలు చేస్తూ స్థానిక అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. చింతపల్లి కనకారావు, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, సంస్కృత విభాధిపతిరాలు డా. కె.వి.ఆర్.బి.వరలక్ష్మి, సామాజిక సేవా విభాగ కో-ఆర్డినేటర్ బి.ప్రసాద్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ యాకోబు, ఈ. వంశీ, చింతా సోమేశ్వరి, ఎన్ సి సి ఎ ఎన్ ఒ లు రమణ రామారావు, అలీషా, సునీత మరియు విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

అత్తిలి - డిసెంబర్ 1( ప్రభాత వార్త ):ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర పౌరసరఫరాలు,వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా తణుకు జిల్లా కేంద్ర ఆసుపత్రి ఆవరణలో ఇంచార్జ్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కారుమూరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొత్త కేసులు నమోదు కావడం బాధాకరమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు. వ్యాధిగ్రస్తులు పట్ల వివక్ష చూ పరాదని వారిని కూడా మనతో సమానంగా చూసుకోవాల్సి బాధ్యత ఉందన్నారు. క్రమం తప్పకుండా సక్రమంగా మందులు వాడితే వారి జీవన కాలం పెరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ సీనియర్ వైద్యులు డాక్టర్ తాతిన రామబ్రహ్మం అందరితో ప్రతిజ్ఞ చేయించగా మంత్రి కారుమూరి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి వెంకట సుబ్బారావు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, ఏఎంసీ చైర్మన్ నత్త కృష్ణవేణి, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు మంగిన సూర్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూకల కనకదుర్గ, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సంఘం అధ్యక్షురాలు ఫహిమా, ఐ ఎం ఏ అధ్యక్షులు డాక్టర్ ఎం రఘు, కార్యదర్శి డాక్టర్ రమేష్ కుమార్, డాక్టర్ సేఫ్ కేర్ సెంటర్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పాల రాజేశ్వరి, వైద్యాధికారి డాక్టర్ సుంకవల్లి రామకృష్ణ ఆసుపత్రి వైద్యులు సేఫ్ కేర్ సెంటర్, ఐసిటిసి సిబ్బంది, తణుకు మండలం పి.ఎం.పి అసోసియేషన్ నాయకులు, జెడ్పి బాయ్స్ హై స్కూల్ ఎన్ సీ సీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎస్ కే ఎస్ డి మహిళా కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

సేవలకు గుర్తింపే అవార్డులు............


రోగులకు మానవత్వం తో అందించే సత్వర సేవలు గుర్తింపునకు గౌరవాన్ని తెచ్చి పెడతాయని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా తణుకు సేఫ్ కేర్ సెంటర్ కు బెస్ట్ అవార్డు దక్కడంతో శుక్రవారం సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సుంకవల్లి రామకృష్ణ , సిబ్బందిని మంత్రి కారుమూరి వెంకట



నాగేశ్వరరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డులు బాధ్యతను పెంచుతాయని విషయాన్ని గుర్తు చేశారు. తన ప్రాంతంలో సేఫ్ కేర్ సెంటర్ కు అవార్డు దక్కడం సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ వెలగల అరుణ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సుందర రామరాజు, సేఫ్ కేర్ సెంటర్ ఆఫీసర్ డాక్టర్ పుష్పాల రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ పై అవగాహన సమావేశం

ప్రభాతవార్త నర్సాపురం : "పెండింగ్ లో ఉన్న రాజీ చేసుకోదగ్గ క్రిమినల్ కేసుల్లో రాజీ చేసుకుంటే కలిగే ప్రయోజనాలను కక్షిదారులకు వివరించి ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా పోలీసులు కృషి చేయాలని" నరసాపురం పదవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా సంస్థ ఛైర్మన్ పి విజయ దుర్గ అన్నారు. డిసెంబర్ 9వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ అయ్యే క్రిమినల్ కేసుల గురించి నరసాపురం టౌన్, రూరల్, మొగల్తూరు, యలమంచిలి, నరసాపురం ఎక్సైజ్ పరిధిలోని పోలీసు అధికారులతో న్యాయమూర్తి పోలీసు సమావేశం నిర్వహించారు. ఏ ఏ పోలీసు స్టేషన్ల పరిధిలో ఎన్ని కేసులు కోర్టుల్లో పెండింగ్లో ఉన్నాయి, ఎన్ని రాజీకి గుర్తించారు, ఎన్ని కేసులు రాజీ అవుతాయి అన్న వివరాలను పోలీసులు నుండి తెలుసుకున్నారు. ఎక్కువ కేసులు రాజీకి తీసుకోవలసిన చర్యలు గురించి సూచనలు చేసారు. మొగల్తూరు పోలీసు పరిధిలో ఎక్కువ కేసులు పెండింగ్లో ఉ



న్నందున వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో 1వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్, నరసాపురం ఇంఛార్జి పైడేశ్వరరావు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్.హమీద్, నరసాపురం టౌన్, రూరల్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, నరసాపురం టౌన్, రూరల్, మొగల్తూరు, యలమంచిలి సబ్ ఇన్స్పెక్టర్ లు, కోర్టు లైజనింగ్ అధికారి, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయండి : ఆళ్ల నాని

ప్రభాతవార్త-ఏలూరు : జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల నాని అధికారులను ఆదేశించారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై లే-అవుట్ ల వారీగా ఆయన శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గ పరిధిలో 33 వేల మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేశామని ఇప్పటివరకు ఆయా కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులు ఏఏ దశల్లో ఉన్నాయని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఆయా లేఅవుట్ ల వారీగా పక్కా ప్రణాళిక ప్రకారం ఇళ్ల నిర్మాణ పనులు ముందుకు సాగాలని, పునాది స్థాయి దాటిన ఇళ్లన్నీ రానున్న రెండు నెలల్లో పూర్తి చేయాలని, ఈ మేరకు పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను తనకు అందచేయాలని ఆదేశించారు. ప్రతీ లే అవుట్ లోనూ కార్యాలయాలను ఏర్పాటు చేసి, నిర్మాణ పనులు పర్యవేక్షించేందుకు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు.

**-అలసత్వం వహిస్తే ఉపేక్షించబోం :-**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులు పలు చోట్ల మందకొడిగా సాగుతున్నాయని, ఇలాగే కొనసాగితే ఎప్పటికీ పూర్తి చేస్తారని అధికారులు, పలువురు గుత్తేదారులపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లే-అవుట్ ల వారీగా పనులను సమన్వయం చేసుకుని త్వరగా పూర్తి చేయాలని, ఈ అంశంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎమ్ఆర్.పెదబాబు, డిప్యూటీ మేయర్ ఎన్.సుధీర్ బాబు, గృహ



నిర్మాణ శాఖ పీడీ రవికుమార్, నగర కమిషనర్ వెంకటకృష్ణ, తహసిల్దార్ సోమశేఖర రావు, మెప్మా పీడి బొడ్డు ఇమ్మానుయేల్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నివారణకు సమైక్యంగా పనిచేయాలి

## బార్ అధ్యక్షులు దానయ్య నాయుడు

ప్రభాతవార్త నరసాపురం :ఎయిడ్స్ సోకకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, ఎయిడ్స్ బాధితులు మనోధైర్యం కలిగి ఉండాలని, వైద్యపరంగా ఎంతో అభివృద్ధి చెందాలని, యువతీయువకులు దురలవాట్లకు బానిస కాకుండా జాగ్రత్త వహించాలని" నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు



మండల న్యాయ సేవా సంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నరసాపురం రుస్తుంబాదలో ఉన్న బెతెస్థ లెప్రసీ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు దానయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నారిన శ్రీనివాసరావు, ప్యానల్ న్యాయవాదులు వెంకటేశ్వరరావు, నక్కా ఆనందబాబు, . చాముండేశ్వరి, సంస్థ సంఘ సేవకులు సతీష్ కుమార్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ చరణ్ తదితరులు పాల్గొని పలు చట్టాలపై అవగాహన కల్పించారు.

# సొంత నిధులతో కూడా రోడ్డు పొయ్యనివ్వరా

చాట్రాయి, డిసెంబర్ 1, ప్రభాతవార్త : ఎన్నో ఏళ్ల నుండి లింక్ రోడ్లు నడవడానికి కూడా ఇబ్బందికరంగా ఉండటంతో ఇటీవల చిన్నంపేట గ్రామానికి వచ్చిన నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్యకు ఆ గ్రామ ప్రజలు మా రోడ్లు దుస్థితి పట్టించుకోమని మొరపెట్టుకున్నారు. తాను సొంత నిధులు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నానని మీరే స్వయంగా రోడ్లు మరమ్మతులు చేయించుకోవాలని నిధులుకు ఎటువంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. దీనిపై ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు చిన్నంపేట నుండి శివాపురం వెళ్లే దారిలో ముస్లిం బజారు ముళ్ళకంపతో నిండిపోయి ఉండటంతో పాటు కాలినడక కూడా కష్టంగా ఉండటంతో ఆ రోడ్డు పోసేందుకు రామకోటయ్య అనుచరులు మాజీ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు, కొమ్ము సుజనరావు లు గ్రావిల్ తోలేందుకు సిద్ధమయ్యారు. అయితే అనుమతి లేకుండా గ్రావెల్ తోలుతున్నారని గ్రామ రెవెన్యూ అధికారి సత్యనారాయణకు తాసిల్దార్ కార్యాలయం నుంచి సమాచారం అందడంతో గ్రావిల్ నిలిపి వేయాలని ఆదేశించారు. దీనిపై సుజనరావు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనుమతి లేకుండా మట్టి గ్రావెలు ఇష్టానుసారంగా తోలారని అప్పట్లో ఎందుకు ఆపలేదని నిలదీశారు. ప్రభుత్వ నిధులు కేటాయించకపోగా దాత ముందుకు వచ్చి మా గ్రామాల్లో రోడ్లు మరమ్మతులు చేయించుకునేందుకు సహకరిస్తుంటే అధికారులు అడ్డు చెప్పటంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు . ఇప్పటినుండి ఎవరైనా అనుమతి లేకుండా గ్రావిల్ తోలుతే చర్యలు తీసుకుంటారా లేదా అని ప్రశ్నించారు. దీనిపై వీఆర్వో సత్యనారాయణ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆపినట్లు స్పష్టం చేశారు. ఏది ఏమైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు ముందుకు వచ్చిన వారికి సహకరించకపోవడం అమానుషమని మాజీ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు అన్నారు. అయితే రోడ్డు పనులు ప్రస్తుతానికి




నిలిపివేశారు.

# రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతోంది

## - చెలికాని సత్య ధర్మారావు

పోలవరం(చాట్రాయి), డిసెంబర్ 1, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినటువంటి పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని పోలవరం సహకార సంఘ అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు(బాబ్జి)అన్నారు. పల్లెకి పోదాం కార్యక్రమం శుక్రవారం పోలవరం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపోలవరం గ్రామంలో 42 కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలు



ద్వారా లబ్ధిదారుల ఖాతాలో జమ అయ్యాయని చెప్పారు. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టే అమలు చేస్తున్నారని ప్రజలు ఆయనకు అండగా నిలవాలని ఆయన కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సకాలంలో పెన్షన్ అందిస్తున్నామని, నవరత్నాల పేరుతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా పథకాలను రూపకల్పన చేయటంతో పాటు అమలు చేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. గతంలో పాలకులు హామీ ఇస్తే నెరవేరుస్తారు అనే నమ్మకం ఉండేది కాదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారంటే పని పూర్తి అవుతుందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్తెనపల్లి లక్ష్మి, గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# పత్రికా రంగానికి వానపల్లి - సేవలు చిరస్మరణీయం

## ప్రథమవర్ధంతి సభలో వక్తల నివాళి

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 1 ప్రభాత వార్త : నాలుగు దశాబ్దాల పాటు వివిధ పత్రికల్లో విలేఖరిగా సేవలు అందించిన వానపల్లి సుబ్బారావు సేవలు చిరస్మరణీయమని , ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకునిగా, ఏ.పి.యు.డబ్ల్యు.జే. రాష్ట్ర నాయకునిగా జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేసారని, పలువురు వక్తలు ఘనంగా నివాళులు అర్పించారు. సీనియర్ పాత్రికేయుడు వానపల్లి సుబ్బారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఏ.పి.యు.డబ్ల్యు.జే. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం కపర్ధి భవన్ లో అధ్యక్షుడు తమ్మిసెట్టి రంగసురేష్ అధ్యక్షతన జరిగింది. రంగసురేష్ మాట్లాడుతూ వివిధ పత్రికల్లో విలేఖరిగా, సుదీర్ఘకాలం పనిచేసిన వానపల్లి కొత్త తరం పాత్రికేయులకు మార్గదర్శిగా వ్యవహరించేవారని, అందర్నీ అబ్బాయ్ అంటూ చెరదీసేవారని అన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి వానపల్లి సుబ్బారావు ఎన్నో సేవలు అందించారని, పెద్దవారిలో పెద్దగా, కుర్రవాళ్ళతో కుర్రవానిగా కలిసిపోయే భోళా మనస్తత్వం సుబ్బారావు సొంతమని పేర్కొన్నారు. వానపల్లి సుబ్బారావు ఆశయాలను ఆదర్శాలను, నేటితరం పాత్రికేయులు పాటించాలని రంగ సురేష్ కోరారు. ఐజేయూ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా వానపల్లితో తన ఉద్యమానుబంధం కొనసాగుతూ వచ్చిందని, వృత్తిలో, ఉద్యమంలో , పట్టణంలో పలుసంస్థల కార్యకలాపాల్లో ఇద్దరం కలిమెలిసి పని చేశామని గుర్తు చేసుకున్నారు. వివిధ వర్గాలనుండి పాత్రికేయులకు బెదిరింపులు వచ్చినా , దౌర్జన్యాలు జరిగినా వానపల్లి నిలదీసేవారని , అలాంటి సందర్భాల్లో పాత్రికేయులం అందరం ఐక్యంగా పోరాడి జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుంటూ వచ్చామని సోమసుందర్ గుర్తు చేశారు. యూనియన్ కార్యక్రమాలకు సమావేశాలకు మానకుండా హాజరై సంఘ పటిష్టానికి కృషి చేసారని గుర్తు చేశారు. వృత్తి ప్రమాణాలు , వృత్తి గౌరవం కోసం పాత్రికేయులు కృషి చేయాలని , అదే వానపల్లికి అర్పించే నిజమైన నివాళి కాగలదని ఆయన అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చింతకాయల బాబూరావు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తికి ,జర్నలిస్టుల సంక్షేమానికి అంకితమై వానపల్లి జీవించారని, ఆయనది నిర్భయంగా, ముక్కుసూటిగా ఉన్నది ఉన్నట్లు ముఖం మీదనే మాట్లాడే తత్వమని , ఎవరిమీద ఆయన కోపం పెంచుకునే వారు కాదని అన్నారు. యూనియన్ కు సుదీర్ఘకాలం నిబద్ధతతో సేవలు అందించారని బాబూరావు నివాళులు అర్పించారు. ఏ.ఐ.టి.యు.సి. ఏరియా కమిటీ



కార్యదర్శి ఓసూరి వీరాజు మాట్లాడుతూ పాత్రికేయులకు మంచి చెడ్డలు చెప్పే పెద్దతరం వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. వృత్తిలో వానపల్లి పాటించిన విలువలను నేటితరం కొనసాగించాలని కోరారు. ప్రెస్ క్లబ్ పూర్వాధ్యక్షుడు చిక్కాల రామకృష్ణ , ప్రెస్ క్లబ్ కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు , సీనియర్ పాత్రికేయులు చిట్యాల రాంబాబు , తేతలి గంగాధర రెడ్డి , ఆలమండ వెంకట నరసింహారావు , కోలాటి మోషేబాబు , ఎన్.వెంకటరావు, ఆకుల నవదుర్గా ప్రసాద్, రొక్కాల నాగబుజ్జి , వానపల్లి సుబ్బారావు కుమారుడు వానపల్లి దేవేంద్ర ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ వానపల్లి సుబ్బారావు తో తమకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత వానపల్లి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చింతకాయల బాబూరావు , పూలమాల వేసి నివాళులు అర్పించారు. పాత్రికేయులు పుష్పాంజలి ఘటించారు.

# ఎయిడ్స్ నివారణకు సమైక్యంగా పనిచేయాలి

## బార్ అధ్యక్షులు దానయ్య నాయుడు

ప్రభాతవార్త నరసాపురం : ఎయిడ్స్ సోకకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, ఎయిడ్స్ బాధితులు మనోధైర్యం కలిగి ఉండాలని, వైద్యపరంగా ఎంతో అభివృద్ధి చెందాలని, యువతీయువకులు దురలవాట్లకు బానిస కాకుండా జాగ్రత్త వహించాలని" నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు మండల న్యాయ సేవా సంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నరసాపురం రుస్తుంబాదలో ఉన్న బెతెస్థ లెప్రసీ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు దానయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నారిన శ్రీనివాసరావు, ప్యానల్ న్యాయవాదులు వెంకటేశ్వరరావు, నక్కా ఆనందబాబు, . చాముండేశ్వరి, సంస్థ సంఘ సేవకులు సతీష్ కుమార్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ చరణ్ తదితరులు పాల్గొని పలు చట్టాలపై అవగాహన కల్పించారు.




# ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన వనిత క్లబ్ కృషి



నరసాపురం ప్రభాతవార్త ప్రపంచ ఎయిడ్స్ నివారణాదినోత్సవాన్ని పురస్కరించుకుని యునైటెడ్ కాపు వనితా క్లబ్ వారు స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల తో ర్యాలీ నిర్వహించి అవగాహన కలిపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు,పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మరియు కాపు వనితా క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డా.రాజ్యలక్ష్మి శిరిగినీడి మాట్లాడుతూ ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని,ఇది హ్యూమన్ ఇమ్యునో డెఫిసియన్సి వైరస్ ద్వారా ప్రబలుతుందనీ కాబట్టి ప్రతి ఒక్కరు మంచి మార్గాన నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు ఉమా మహేశ్వరి,కోశాధికారి భరణి, వైస్ ప్రెసిడెంట్ ఉషా కమల్,రాజకుమారి,వెంకటరమణ,మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్లేరు సమస్యలపై పిసిసిఎఫ్ ని కలిసిన ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు డిసెంబర్ 1 (ప్రభాతవార్త) ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ పిసిసిఎఫ్ వై. మధుసూదనరెడ్డిని శుక్రవారం అరణ్య భవన్లో కొల్లేరు వైల్డ్ లైఫ్ డిఎఫ్ వో రవి శంకర్ తో కలిసి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కొల్లేరు భూములపై చర్చించారు. ఈ సందర్భంగా పీసీసీఫ్ వై. మధుసూదనరెడ్డికి కొల్లేరు సమస్యలపై ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ వినతిపత్రం అందజేశారు. అనంతరం కొల్లేరులో లైగర్ సర్వే జరుగుతున్న నేపథ్యంలో 120 జివో, హై కోర్ట్ జడ్జిమెంట్, సిఇసి రిపోర్ట్ ప్రకారం సుప్రీం కోర్ట్ వారు 2006 లో ఇచ్చిన జడ్జిమెంట్ ప్రకారం 77,138 ఎకరాలు , 308 స్క్వేర్ కిలోమీటర్ల లోనె ఉండాలని,ఎగ్జిస్టింగ్ రోడ్స్ ఏవైతే ఉన్నాయో వాటికీ పర్మిషన్ ఇవ్వాలని,ఇకో సెన్సిటివ్ జోన్ బౌండ్రి నుంచి 500 మీటర్ల వరకే పరిమితమై ఉండాలని, లేదేంటే జనవాసానికి ఇబ్బంది అవుతుందని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పిసిసిఎఫ్ మధుసూదన్ రెడ్డిని కోరగా ఆయన తక్షణమే స్పందించి సుప్రీమ్ కోర్టు పరిధి లోబడే ఉండాలని డి.ఎఫ్.ఓ రవి శంకర్ కి మౌకిక అదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్సీ తెలిపారు.



# ఆడపిల్లలు ఎందులోనూ తీసిపోరు

. అత్తిలి – డిసెంబర్ 1( ప్రభాత వార్త ): ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా చూడాలని , వారు ఎందులోనూ తక్కువకాదని ఐసిడిఎస్ తణుకు ప్రాజెక్ట్ పర్యవేక్షకురాలు ఎం . శ్రీదేవి అన్నారు. గుమ్మంపాడు గ్రామంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం క్రింద తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. ఆడపిల్లలను పుట్టనిద్దామని వారిని ఎదగనిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. బాల్యవివాహాలు చేయించరాదని , వారి భవిష్యత్తుకోసం చదివించాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంగతాయారు , ఎమెస్క్ వి . దయా మణి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**అత్తిలి యానాదుల పుంతలో ......**

అత్తిలి యానాదుల పుంతలో గల అంగన్వాడీ కేంద్రం వద్ద బేటీ బచావో బేటీ పడవో కార్యక్రమాన్ని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు కె . కృష్ణకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. జ్యోతి కుమార్ , అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టాలు తొలగించిన ముఖ్యమంత్రి జగన్‌బీ మంత్రి కారుమూరి



అత్తిలి – డిసెంబర్ 1( ప్రభాత వార్త ): ఇంటివద్దకే తెల్లారక ముందే ఒకటో తేదీకల్లా పింఛన్ అందచేస్తున్న ముఖ్యమంత్రి జగనే అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. స్కిన్నెర పురం లో జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో మంత్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయంలో పెన్షన్ కోసం వృద్దులు పంచాయతీ కార్యాలయాలవద్ద పడిగాపులు పడాల్సి వచ్చేదని అన్నారు. మళ్ళీ ఆ కష్టాలు రాకూడదంటే సీఎం గా జగన్ కావాలన్నారు. అడగకుండానే అర్హులకు పింఛన్ అందచేస్తున్న ప్రభుత్వం తమదన్నారు. విద్యారంగంలొ రాష్ట్రము 3 వ స్థానంలోకి ఎగపాకటానికి నాడు నేడు పథకం దోహదం చేసిందన్నారు. ఎవరైనా ఆధార్ కార్డు , ఓటీపీ లు అడిగితె ఇవ్వవద్దన్నారు. సంక్షేమ పథకాలవల్ల పేదరికం తగ్గిందన్నారు. అనంతరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంతవరకు 20 కొట్ల 16 లక్షల 33 వేల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. ఎఎంసి చైర్మన్ భరణి ప్రసాద్ , వైసీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ , జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ , గ్రామ సర్పంచ్ అద్దాల భాను లలిత , ఎంపిటిసి కూరాకుల లక్ష్మి , బిసి సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు , జేఏసీ కన్వినర్ పెన్మెత్స రామరాజు , కాకర్ల విశాలాక్షి , తమ్మబత్తుల సత్యనారాయణ , చిటికన వెంకట్రావు , కూనపరెడ్డి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూరు లో ఎయిడ్స్ పై అవగాహనా ర్యాలీ



అత్తిలి – డిసెంబర్ 1 ( ప్రభాత వార్త ):ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి అవగాహన దినంగా డిసెంబర్ 1 వ తేదీని గత రెండు దశాబ్దాలుగా గుర్తించి ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు వేల్పూరు పిహెచ్సి వైద్యాధికారి కె ఎం ఆర్ కిషోర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యం లో వేల్పూరు లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, సిబ్బంది నీ ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పటికే ఈ వ్యాధి బారిన పడిన వారిని గుర్తించి మానవతా దృక్పథంతో ప్రజలు వారి పట్ల, వారి ఆరోగ్య సమస్య ల పట్ల సానుకూలంగా స్పందించి ధైర్యం చెప్పాలని అన్నారు. ప్రజలందరూ ఈ వ్యాధి ఎలా సంక్రమిస్తుంది అనేది తెలుసుకోవడం అప్రమత్తం గా ఉండి కుటుంబ సభ్యుల కు కూడా అవగాహన కల్పించి సురక్షిత జీవన విధానాల తో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారిణి సాయి భవాని , డీపీఎంవో త్రిమూర్తులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తన అలవారచుకున్న వారి రౌడీ షీట్ తొలగించాం :ఎస్ పి రవిప్రకాష్



భీమవరం డిసెంబర్ 1 ప్రభాతవార్త :పశ్చిమ గోదావరి జిల్లాలో పోలీసు స్టేషన్ జాబితాలో చెడు ప్రవర్తన కలిగిన వారి కదలికలపై నిరంతర నిఘా పెట్టి వారు చేసే నేరములు నిరోదించేందుకు గతంలో తెరిచిన సస్పెక్షన్ కె డి , డీసీ రౌడీ షీట్స్ వారి సత్ప్రవర్తన ఆధారముగాతొలగించి నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. గత అయిదు సంవత్సరముల నుండి ఎటువంటి నేరములలో ప్రమేయము లేని వారిని గుర్తించి 653 సస్పెక్ట్ షీట్స్ , 35కె డి షీట్స్ , 2డి సి షీట్స్, 170 రౌడీ షీట్స్ అనగా మొత్తము 860 %ంప్త్రవవెం% మూసి వేస్తున్నట్టు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటినుండి అయిన షీట్స్ మూసివేసినవారు, సత్ప్రవర్తనతో మెలుగుచూ సమాజంలో మంచి పేరుతో జీవించాలని లేనియెడల ఎవరైనా తిరిగి నేర ప్రవృత్తిని ఎంచుకొంటే వారిపై తిరిగి షీట్స్ ఓపెన్ చేసి కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. మిగిలిన షీట్స్ హోల్డర్స్ అందరూ భవిష్యత్తులో మంచి నడవడిక కలిగి ఉండి, ఎటువంటి నేరములలో ప్రమేయము లేకుండా ఉన్నట్లయితే వారిపై కూడా షీట్స్ మూసివేస్తామని తెలిపారు.

## రైతులకు పారదర్శకంగా పట్టాల పంపిణీ : ఎమ్మెల్యే



పోడూరు, డిసెంబర్లం 01, ప్రభాత వార్త : భూములను సాగుచేసే రైతులకు పట్టాల పంపిణీ పారదర్శకంగానే జరుగుతుందని ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సిద్ధాంతానికి చెందిన %×%లంక భూముల రైతులు ఆయనను కలిసి పట్టాలని ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి ప్రలోభాలకు లొంగవద్ద అర్హులందరికీ పట్టాలను అందజేస్తామన్నారు. అయోధ్యలంకకు చెందిన కొప్పాడి రాంబాబు తన కుమార్తె అరుదైన వ్యాధిని నయం చేసినందుకు కృతజ్ఞతగా జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి, శ్రీరంగనాథరాజు ఎమ్మెల్యేగా మళ్లీ కావాలని కోరుతూ అయోధ్యలంక నుంచి శబరిమల పాదయాత్ర బయలుదేరుతూ ఫ్లెక్సీని ఆయన విడుదల చేశారు.

## పెదపులేరులో బేటి బచావో బేటి బడావు కార్యక్రమం



ఉండి. డిసెంబర్ 1.ప్రభాత వార్త : మండల పరిధిలోని పెద్ద పుల్లేరు గ్రామంలో బేటి బచావో బేటి బడావో పై అవగాహన కార్యక్రమం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగనవాడి సూపర్వైజర్ ఎన్. నాగలక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగలక్ష్మి మాట్లాడుతూ ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన తల్లిదండ్రుల పిల్లలు చదువుకు దూరం కాకూడదన్నారు. ప్రతి ఒక్కరికి చదువు పట్ల అవగాహన కల్పించాలన్నారు. చదువుకు దూరంగా ఉన్న ప్రతి ఒక్కరిని అంగనవాడి కేంద్రంలో చేర్పించాలన్నారు. చదువే ఉన్నత స్థితికి చేర్పిస్తుందనే విషయాన్ని తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరు చదువు ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. 21 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయరాదన్నారు. వివాహాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. 21 సంవత్సరాలు నిండకుండ వివాహాలు చేస్తే జరిగే అనర్ధాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్. నాగలక్ష్మి, పి. లక్ష్మి, ఎం. జి, కుమారి, ఆర్. రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు నిరోధించాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం డిసెంబర్ 1 ప్రభాతవార్త :బాల్య వివాహాలను నిరోధించడంలో సంబంధిత అధికారులు కఠినంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై బాల్య వివాహాలు, పోషకాహార లోపం కలిగిన పిల్లలు, వైయస్సార్ సంపూర్ణ కిట్స్, ప్రీ స్కూల్ పిల్లల హాజరు, తదితర అంశాలపై సమీక్షించారు. బాల్య వివాహం చేసుకుంటే ఫోక్సో యాక్ట్ కింద కేసు పెట్టడంతో పాటు, సంబంధిత ఫోటోలు ఆధారంగా బైండోవర్ కేసులను బుక్ చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాల పై ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరాదని, జిల్లాలో ఒక్క కేసు నమోదు అయిన సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రతినెల చైల్డ్ కేర్ మీటింగ్ ను ఆర్డీవో స్థాయిలో నిర్వహించాలన్నారు. నెలలో మొదటి సోమవారం మూడో సోమవారం మండల కమిటీ తో సమావేశం నిర్వహించాలన్నారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను ఆ సమావేశాల్లో అవగాహన చేపట్టాలన్నారు. పోషకాహార లోపం కలిగిన పిల్లలను, రక్తహీనత కలిగిన గర్భవతులను గుర్తించి సరైన పోషకాహారాన్ని, వైద్యసహాయాన్ని అందించాలన్నారు. వంద రోజులు కార్యక్రమం నిర్ణయించుకుని కనీసం 50 శాతం మందిని సంపూర్ణ ఆరోగ్యంగా చేయాలన్నారు. వైయస్సార్ సంపూర్ణ కిట్స్ నూరు శాతం అందేలా చూడాలన్నారు. 6 నెలల నుండి మూడు సంవత్సరాలు మధ్య వయసు కలిగిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రం ద్వారా ఇంటి వద్దకే నూరు శాతం పోషకాహారాన్ని అందజేయాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం నూరు శాతంనమోదుకావాలన్నారు. సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ పిడి బి.సుజాత రాణి, సిడిపిఓలు టి.సరస్వతి, సిహెచ్ ఇందిరా, వాణి విజయరత్నం, బి.ఊర్మిళ, తదితరులు పాల్గొన్నారు.


**వార్త**

**విలేకరులు కావలెను**

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

**ఏలూరు జిల్లా...**

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

**పశ్చిమ గోదావరి జిల్లా...**

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## భీమవరం లో ఎయిడ్స్ దినోత్సవం




భీమవరం డిసెంబర్ 1 ప్రభాతవార్త :మండల న్యాయ సేవాధికారా సంస్థ, మూడవ అదనపు జిల్లా జడ్జి భీమవరం ఆదేశాల మేరకుశుక్రవారం భీమవరం ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీ, న్యాయ విజ్ఞాన సదస్సులో ప్యానల్ లాయర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక న్యాయం గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో హెచ్ ఐ వి /ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యాయం , హెచ్ఐవి ఎయిడ్స్ చట్టం 2017 ప్రాముఖ్యతను గురించి వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. మండల లీగల్ సర్వీస్ కమిటీ తరపున సుధీర్, పులిదిండి అంబేద్కర్, రవి కిరణ్ , బంటుమిల్లి సురేష్ పాల్గొని పౌష్టిక ఆహారం అందించారు. కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా డి ఎం హెచ్ ఓ ఉ మామహేశ్వరరావు, హాస్పటల్ సూపరిండెంట్ వీరస్వామి , డాక్టర్ గోవింద బాబు డాక్టర్ రాంబాబుఏ ఆర్ టి కౌన్సిలర్ దాసి ప్రభాకర్ రావు ,ఎన్ జి ఓ ప్రతినిధులు ,హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ ఐ వి వ్యాధిగ్రలపట్ల వివక్ష చూపొద్దు



భీమవరం డిసెంబర్ 1 ప్రభాతవార్త : హెచ్ఐవి సోకిన వ్యక్తుల పట్ల వివక్షతకు గురికాకుండా వారు సమాజంలో ఒక భాగమని గుర్తించి వారికి ప్రేమ ఆప్యాయతలను పంచవలసిన బాధ్యత మనందరిపై ఉందని ప్రముఖ వైద్యులు చీడే సత్యనారయణ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో సిఎస్ఎన్ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. సత్యనారాయణ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సకుమళ్ళ సత్యనారయణ మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారికి ఎన్నో సంక్షేమ, ఆరోగ్య కార్యక్రమాలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. హెచ్ఐవి సోకిన వారు తప్పనిసరిగా టిబి తదితర వైద్య పరీక్షలు చేయించుకుని క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. కార్యక్రమంలో సెయింట్ మేరిస్ లెప్రసి సెంటర్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉమ్మడి ప్రభుత్వం : పితాని



పోడూరు, నవంబర్ 01, ప్రభాత వార్త : అధిక దిగుబడినిచ్చే వరి రకాన్ని సాగు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే అడ్డుకుంటుందని, రాబోయే తెదేపా, జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో అన్ని రకాలను కొనుగోలు చేస్తామని తెదేపా రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు పితాని సత్యనారాయణ అన్నారు. కవిటంలో శుక్రవారం తెదేపా అధ్యక్షుడు జి. అప్పన్నస్వామి అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. రబీకి పీ ఆర్ 126 విత్తనాలను కొనుగోలు చేశామని, చేయవద్దంటున్నారని, పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రకాన్ని కేంద్ర ప్రభుత్వం బ్యాన్ చేయలేదని వైకాపా ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేయడం పరిపాటిగా మారింది, తాజాగా ఈ ప్రకటన ఆందోళన పరిస్థితి నెలకొందన్నారు. రైస్ మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై తేమ, నూక పేరిట రైతులును దోచుకుంటుంటే ఆ సంఘం నాయకుడిగా ఈ ఎమ్మెల్యే రంగరాజు ప్రశ్నించడం లేదన్నారు. ప్రశ్నించిన వారికి పథకాలు ఆపేస్తామని బెదిరించడం అప్రజాస్వామికమని స్పష్టం చేశారు. గ్రామానికి చెందిన 30 మంది యువకులకు ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు మేడపాటి గంగాధరరెడ్డి, ఊడిగ శ్రీనివాసరావు, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు పిల్లా యామిని, బి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు కు శంఖుస్థాపన

. అత్తిలి – డిసెంబర్ 1 ( ప్రభాత వార్త ): అత్తిలి పెద్దపేట లో పాఠశాలకు వెళ్లే రోడ్డు ను సిసి రోడ్డుగా మారుస్తూ శంఖుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.



అత్తిలి సర్పంచ్ గంటా విజేత నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో వైసీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ , జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్ , బిసి సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు చిటికన వెంకట్రావు , రాజేష్ , దిరిశాల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోసిన ధాన్యాన్ని భద్రపర్చుకోవాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రానున్న మూడు, నాలుగు రోజుల్లో తుపాను ప్రభావం ఉంటుందని, ఈ నేపథ్యంలో రైతులు కోసిన ధాన్యాన్ని భద్రపర్చుకోవాలని మండల వ్యవసాయాధికారి కేవీఎన్.పోశారావు సూచించారు. శుక్రవారం జంగారెడ్డిగూడెం మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించారు. లక్కవరంలో జరిగిన సమావేశంలో ఏవో పోశారావు మాట్లాడుతూ మండలంలో 11,410 ఎకరాల వరి సాగు ఉందని, ఇప్పటి వరకు ఐదు వేల ఎకరాల్లో కోతలు కోసి రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టడం జరిగిందన్నారు. నిబంధనల ప్రకారం తేమ శాతం సరైనదిగా ఉన్నదో వారు వెంటనే ఆర్బీకేల వారిని సంప్రదించి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి.వెంకటరమణ, ఉప సర్పంచ్ నిమ్మ రామకృష్ణ, సొసైటీ ప్రెసిడెంట్ బడి దుర్గారావు, దల్లి నాగేశ్వరరావు, నిమ్మ గుర్నాథరావు, చల్లా దుర్గారెడ్డి, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఆదరించాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను ప్రతీ ఒక్కరూ ఆదరించాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షుడు దల్లి కేదారేశ్వరరెడ్డి అన్నారు. ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రిలో హెచ్ఐవీ, ఎయిడ్స్ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేదారేశ్వరరెడ్డి మాట్లాడారు. వ్యాధిగ్రస్తులను సమాజంలో ఒకరిగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గద్దె సత్యనారాయణ, కోశాధికారి ఇమ్మంది మాధవరావు, కార్యవర్గ సభ్యుడు లంకా రఘురామ్, జిల్లా కన్వీనర్ త్రిపుర సుందరి, పెనుమర్తి సురేష్‌బాబు, కర్పూరం వెంకన్నబాబు, హెచ్ఐవీ విభాగం కౌన్సిలర్ టీవీ.శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి ప్రభుత్వ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



చింతలపూడి ప్రభాతవార్త డిసెంబర్ 1.... చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచఎయిడ్స్ దినోత్సవం ఒకటవ తారీఖున ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడి నందు విద్యార్థులు అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం చింతలపూడి మెయిన్ రోడ్డు నందు మానవహారాన్ని నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎయిడ్స్ను తరిమికొట్టే మరియు నిర్మూలించే మార్గాలను విద్యార్థులకు వివరించారు. ఎయిడ్స్ దినోత్సవం 2023 సందేశమైన సంఘాలను నడిపించనివ్వండి మరియు దాని ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అదేవిధంగా ఎయిడ్స్ నిర్మూలన నినాదాలతో కళాశాల నుండి నగరానికి ర్యాలీగా వెళ్లడం జరిగింది.

## చింతలపూడిప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఏలూరు స్మార్ట్ సిటీ ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ



చింతలపూడి ప్రభాతవార్త డిసెంబర్ 1..... చింతలపూడిలో వసుంధర వాలంటరీ బ్లడ్ బ్యాంక్, ఏలూరు స్మార్ట్ సిటీ లైన్స్ క్లబ్ ,ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ, ఆధ్వర్యంలో,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినివిద్యార్థులు , ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా, చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఫైర్ స్టేషన్ మీదగా ఎండిఓ ఆఫీస్ నుంచి కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు, తదుపరి ఎయిడ్స్ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్కైలాబ్ వసుంధర వాలంటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ మార్గాన్ని శ్రీనివాస్ ట్రేస్ ఇండియా ట్రస్ట్ చైర్మన్ డిడ్ల ఆంజిలో ఎల్సిఐఎఫ్ క్లబ్ కోఆర్డినేటర్ తాతపూడి అబ్రహం లింకన్ , చింతలపూడి భారతీయ జనతా పార్టీ మండలఅధ్యక్షులు స్కసావ్ఎల్సి ఎస్ కే ఎల్ సి ప్రసాద్ చింతలపూడి మండలం ప్రధానకార్యదర్శి, బర్మా శశి,లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## డిసెంబర్ 9 10 తేదీల్లో ఏలూరులో జరిగే ఏటీసీ జిల్లా ప్రధమ సభ లను విజయవంతం చేయాలి.



చింతలపూడి ప్రభాతవార్త డిసెంబర్ 1.: 9 10 తేదీలలో ఏలూరులో జరిగే ఏఐటియుసి జిల్లా ప్రధమ మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి చింతలపూడి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు తొర్లపాటి బాబు కంకిపాటి బుచ్చిబాబు పిలుపునిచ్చారు ఈరోజు ఏఐటీయూసీ ఏరియా సమితి సమావేశం తొర్లపాటి బాబు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా బాబు బుచ్చిబాబు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా భారతదేశ స్వతంత్ర పోరాటంలో భాగంగా 1920 అక్టోబర్ 31న ఏర్పడిన తొలి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని కార్మికుల శ్రమ శక్తి దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి అనేక చట్టాలను సాధించడంలో ఏఐటీయూసీ పాత్ర ఘనమైనదని 1990లో ప్రారంభించిన నూతన ఆర్థిక విధానాలలో భాగంగా కార్మిక సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ పరిరక్షణ పారిశ్రామిక అభివృద్ధి కనీస వేతనాల పెంపు కాంట్రాక్ట్ ఔర్సోర్సింగ్ ఉద్యోగుల స్థానంలో శాశ్వత ఉ ద్యోగుల కల్పన కోసం ఏ ఐ టి యు సి సారవతో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో నిర్వహించడం జరిగిందని ఇంతటి ఘన చరిత్ర ఉన్న ఏఐటియుసి జిల్లా ప్రథమ మహాసభలో ఏలూరులో నిర్వహిస్తున్నారని వీటిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ చింతలపూడి మండలం అధ్యక్ష కార్యదర్శులు గంధం అంజమ్మ రాచప్రోలు మరియమ్మ మాట్లాడుతూ అంగన్వాడి సమస్యల మీద ఈనెల ఎనిమిదో తేదీ నుంచి జరిగే రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఈనెల మూడో తేదీన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా ప్రథమ మహాసభ చింతలపూడి పట్టణంలో జరుగుతుందని దీనిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రథమ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు ఏరియా కౌన్సిల్లో ఏరియా ఉపాధ్యక్షులు కంచర్ల గురవయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చేపల్లి శ్రీనివాసరావు ముఠా కార్మికులు రాంప్రసాద్ వీరబాబు అప్పారావు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమమే అజెండా..జనమే మాకు అండ : ఆళ్ల నాని




ప్రభాతవార్త–ఏలూరు : అన్ని వర్గాల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు ఎల్లవేళలా అండగా ఉంటారని ఆళ్ళ నాని పేర్కొన్నారు. 131వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం స్థానిక 30 డివిజన్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. వారి సమస్యలను, అవసరాలను తెలుసుకొని పరిష్కారానికి యంత్రాంగానికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వరరావు, నగర మేయర్ షేక్ నూర్జహాన్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్.పెదబాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, డిప్యూటీ మేయర్లు నూకపెయ్యి సుధీర్ బాబు గుడిదేసి శ్రీనివాసరావు, వైసిపి నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, కో–ఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, నగర కమిషనర్ వెంకటకృష్ణ, తహసిల్దార్ సోమశేఖరరావు, పలువురు కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను అపహరించి వివాహం చేసుకున్న కేసులో ముద్దాయిలు అరెస్టు : డిఎస్పి శ్రీనివాసులు

ప్రభాతవార్త–ఏలూరు : ఒక మైనర్ బాలికను అపహరించి మాయమాటలు చెప్పి వివాహం చేసుకున్న కేసులో 3 ముద్దాయిలను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు ఏలూరు డిఎస్పి ఈ.శ్రీనివాసులు చెప్పారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. దెందులూరు మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ రమేష్ బాబు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి అపహరించి, ఆపై వివాహం చేసుకున్నాడు. ఈ వివాహానికి రమేష్ కుటుంబ సభ్యులైన అక్క చందోలు వీరమ్మ, వదిన కొక్కిలిగడ్డ వనితలు సైతం మైనర్ బాలికను ప్రేరేపించి రమేష్ తో వివాహం జరిగేందుకు సహకరించారు. అయితే ఈ ఏడాది మే 15వ తేదీన ఏలూరు నగరంలో కళాశాలకు వెళ్లిన మైనర్ బాలిక ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు దెందులూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏలూరు త్రీ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం విస్తృత గాలింపు చర్యల చేపట్టి మైనర్ బాలికను గుర్తించి, ఆమె వాంగ్మూలం నమోదు చేసి, వైద్య పరీక్షలు నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు పంపించి వాంగ్మూలంలోని అందించిన సమాచారం ఆధారంగా, ఫోక్సో కేసు జత చేసి దర్యాప్తును ఏలూరు డిఎస్పి ఈ. శ్రీనివాసులుకి అప్పగించారు. దీంతో ముద్దాయిలందరూ సత్యనారాయణపురంలో ఉన్నారని సమాచారంతో వారందరినీ అరెస్టు చేసి మొబైల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.

# నూకాలమ్మ చీరకు వెండి వితరణ

జంగారెడ్డిగూడెం – (ప్రభాతవార్త) : జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీనూకాలమ్మ వారి చీర నిమిత్తం పోలుకొండ లలిత కుమారి, కుటుంబ సభ్యులు పది తులాల వెండి, పరిమి వెంకట్రావు శ్రీలక్ష్మి దంపతులు ఒక గ్రాము బంగారం, నల్లూరి సత్యనారాయణ దంపతులు ఐదు తులాల వెండిని సమర్పించారని ఆలయ చైర్మన్ దాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) శుక్రవారం తెలిపారు. తొలుత అమ్మవారికి నిత్య పూజలతో పాటు ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ విటికెన రాంబాబు, నూకాంబిక సేవా బృందం సభ్యులు, గ్రామ భక్తులు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మంతెన సీతారాం విమర్శించారు. జంగారెడ్డిగూడెం పట్టణం రోటరీ హాలు ప్రాంగణంలో సీపీఎం పార్టీ ఏలూరు జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తెల్లం రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎ.రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంతెన సీతారాం మాట్లాడుతూ ప్రజల్ని మభ్యపెట్టేందుకు కొత్త పథకాలు, హామీలతో సిగ్గులు ఏకుదా ప్రకటనలు, మేనిఫెస్టోలు విడుదల చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్, ప్రైవేట్‌సంస్థలకు తాకట్టు పెడుతుందని దుయ్యబట్టారు. ఇంత జరుగుతున్నా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి సీఎం జగన్మోహన్‌రెడ్డి వత్తాసు పలుకుతున్నారని, అధికారంస్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర భవిష్యత్‌ను తాకట్టు పెట్టడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగమణి, పి.కిషోర్, ఆర్.లింగరాజు, కే.రాజు, జిల్లా కమిటీ సభ్యులు తెల్లం దుర్గారావు, కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకే నా జీవితం అంకితం: ఏలూరు ఎంపి శ్రీధర్

వీరవాసరం, (ప్రభాతవార్త, డిసెంబర్ 1: ప్రజాసేవకే నా జీవితం అంకితం అని, ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రజలకు మంచి స్నేహితుడిగా ఉంటూ ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ అన్నారు. వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వీరవాసరం గ్రామంలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా ప్రసన్నశ్రీ, ప్రసాదరావు దంపతులు, ఆకివీడు మున్సిపల్ చైర్మన్ జామి హైమావతిలకు అభినందనసభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు పార్లమెంట్ సభ్యులు శ్రీధర్ మాట్లాడుతూ వెలమ కులస్తులకు రెండే విషయాలు తెలుసునని ఒకటి సాయం, రెండు వ్యవసాయం అని అన్నారు. అందరికీ ఎంతగానో సాయపడుతూ నిత్యం ప్రజలతో ఉండే నాయకుడు గ్రంధి శ్రీనివాస్ అని ఆయనకు మన సంఘం




ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందించాలన్నారు. కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్, భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ కోటగిరి శ్రీధర్ గత ఎన్నికల్లో తన గెలుపు కోసం మండలంలో ప్రత్యేక శ్రద్ధతో సహకరించారన్నారు.





నర్సాపురం ఎన్టీఆర్ కాలనీలో జరిగిన జగన్ రాష్ట్రానికి మళ్లీ ఎందుకు సీఎం కావాలి అనే కార్యక్రమంలో పాల్గొన్న ముదునూరు ప్రసాదరాజు చైర్మన్ రమణ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు వార్డు కౌన్సిలర్ భూసారపు జయప్రకాష్ తదితరులు (ప్రభాతవార్త నరసాపురం



టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన ఎమ్మెల్యే నిమ్మల.. ఉండవల్లిలో శుక్రవారం సాయంత్రం టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఆయన నివాసంలో కలిశాను. చంద్రబాబు ఆప్యాయతగా పలకరించడం ఎంతో సంతోషానిచ్చి, ఆనందాన్నిపోకలిగించిందని రామానాయుడు అన్నారు పాలకొల్లు ప్రభాతవార్త

## జాబ్ కార్డు లో నమోదు తప్పనిసరి: ఎన్.ఆర్.జి.ఎస్ పిడి

పోడూరు, డిసెంబర్ 01, ప్రభాత వార్త : పని చేసిన అనంతరం జాబ్ కార్డ్ లో నమోదు తప్పనిసరిగా చేయించే బాధ్యత మనందరిపై ఉందని ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.టి.వి.రాజేశ్వరరావు అన్నారు. మండలంలోని పోడూరు మండలపరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం 2022–23వ ఆర్థిక సంవత్సరం,16వ విడత సామాజిక తనిఖీలో భాగంగా ఎంపీడీ సబ్బితి సుమంగళి అధ్యక్షతన తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో పీల్డ్ అసిస్టెంట్ ద్వారాను తనిఖీ చేసి లోటు పాట్లు ఉన్నవారిని పని నిర్వహణలో సక్రమంగా పనిచేయాలని హెచ్చరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు చేసే పని ప్రస్తకంలో సంతకం పెట్టించాలన్నారు. ముఖ్యంగా ఎస్ టి, ఎస్సి,ఒంటరి మహిళలకు, వికలాంగులకు ముందుగా 200రోజులు పనికల్పించాలన్నారు. వారిలేనిపక్షంలో బిసి, ఓసి లకు పని కల్పించాలన్నారు.



పనికల్పించుటలో అవకతవకలు ఉన్నా సహించేదిలేదన్నారు. పనినిర్వహణలో సక్రమంగా లేకపోతే ముందు ముందు వేరే పరిమాణాలకు దారితీస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ ఏ వి. విజయలక్ష్మి, డీఆర్పి డివిఎం మురళీకృష్ణ,ఎస్ ఆర్ పి సోషల్ ఆడిట్ కె మన్మధరావు,ఏ సాగర్,ఎ. ఆనంద్ ఇ సి,ఎస్ ఆర్ ఇ జి ఎస్ సిబ్బంది మరియు సామాజిక తనిఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు నిరోధించాలి :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం డిసెంబర్ 1 (ప్రభాతవార్త : బాల్య వివాహాలను నిరోధించడంలో సంబంధిత అధికారులు కఠినంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై బాల్య వివాహాలు, పోషకాహార లోపం కలిగిన పిల్లలు, వైయస్సార్ సంపూర్ణ కిట్స్, ప్రీ స్కూల్ పిల్లల హాజరు, తదితర అంశాలపై సమీక్షించారు. బాల్య వివాహం చేసుకుంటే ఫోక్సో యాక్ట్ కింద కేసు పెట్టడంతో పాటు, సంబంధిత ఫోటోలు ఆధారంగా బైండోవర్ కేసులను బుక్ చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాల పై ఎల్లి పరిస్థితుల్లో ఉపేక్షించరాదని, జిల్లాలో ఒక్క కేసు నమోదు అయినా సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రతినెల ఫెల్ కేర్ మీటింగ్ ను ఆర్డీవో స్థాయిలో నిర్వహించాలన్నారు. నెలలో మొదటి సోమవారం మాతో సోమవారం మండల కమిటీ తో సమావేశం నిర్వహించాలన్నారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను ఆ సమావేశాల్లో అవగాహన చేపట్టాలన్నారు. పోషకాహార లోపం కలిగిన పిల్లలను, రక్తహీనత కలిగిన



గర్భవతులను గుర్తించి సరైన పోషకాహారాన్ని, వైద్యసహాయాన్ని అందించాలన్నారు. వంద రోజులు కార్యక్రమం నిర్ణయించుకుని కనీసం 50 శాతం మందిని సంపూర్ణ ఆరోగ్యంగా చేయాలన్నారు. వైయస్సార్ సంపూర్ణ కిట్స్ నూరు శాతం అందేలా చూడాలన్నారు. 6 నెలల నుండి మూడు సంవత్సరాల మధ్య వయసు కలిగిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రం ద్వారా ఇంటి వద్దకే నూరు శాతం పోషకాహారాన్ని అందజేయాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం నూరు శాతంనమోదుకావాలన్నారు. సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత మాధుర్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ పిడి బి.సుజాత రాణి, సిడిపిఓలు టి.సరస్వతి, సిహెచ్ ఇందిరా, వాణి విజయరత్నం, బి.ఉర్మిళ, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లని రక్షిద్దాం చదివిందాం



గణపవరం (ప్రభాతవార్త డిసెంబర్ 1: గణపవరంబాలికల ఉన్నత పాఠశాలలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఎండి హసీనా రామకోటి మాట్లాడుతూ ఆడపిల్లని రక్షించుకుందాం చదివించుకుందాం అనే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో ఆడపిల్లకు చదువు ముఖ్యమని ప్రతి ఆడపిల్లను చదివించి పురుషులతో పాటు సమానంగా ఉద్యోగాలు చేసే స్థాయికి ఆడపిల్ల ఎదగాలని అన్నారు ఆడపిల్లను ఇంటికి పరిమితం చేయకుండా ప్రతి ఆడపిల్లను చదివించాలని అన్నారు తల్లిదండ్రులకి ఆడపిల్లకు చదువు ఎంత ముఖ్యమో అంగన్వాడీలు తెలియచెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ద్వారా యానిమేటర్లు బాలికలు పాల్గొన్నారు భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు

## ప్రతి ఒక్కరు ఎయిడ్స్ పై అవగాహన పెంచుకోవాలి

### జిల్లా పి.ఎం.పి అధ్యక్షులు పరమేశ్వర్లు



గణపవరం (ప్రభాతవార్త డిసెంబర్ 1: ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పై అవగాహన పెంచుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా సిపిపిహెచ్పి(పిఎంపి) జిల్లా అధ్యక్షులు ఏ ఆర్ కె పరమేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పశ్చిమగోదావరి జిల్లా, గణపవరం మండలం (పిఎంపి అసోసియేషన్) సి పి పి హెచ్ పి, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గణపవరం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి ఎం పి అసోసియేషన్ గణపవరం మండల అధ్యక్షులు మందా సత్యనారాయణమూర్తి, సెక్రెటరీ వి శివ శ్రీనివాసరావు, గణపవరం పీహెచ్ సివైద్యాధికారి దాక్టర్లు పి. హెచ్ ఆర్ ఎస్ సంతోష్ నాయుడు, సి హెచ్ ఓ జె విల్సన్ బాబు, ఎం ఎస్ యోహాన్ ,కృష్ణ నల్లయ్య, ప్రభాకర్ రావు, కొటకల అప్పారావు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నులపండుగగా అమ్మవారి దీక్ష



భీమవరం డిసెంబర్ 1 (ప్రభాతవార్త : శుక్రవారం మావుళ్ళమ్మ దేవస్థానం వద్ద మండలిమాల దీక్షాపరులచే సామూహిక కుంకుమ పూజలను ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ నిర్వహించారు. ధర్మకర్తలమండలి సభ్యులు సి. హెచ్. శేషగిరి ఆలయసహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజీ పాల్గొన్నారు. సామూహిక కుంకుమ పూజలు భక్తులతో పోటెత్తింది.

## ఎయిడ్స్ పట్ల అవగాహనతో మెలగాలి.....



చింతలపూడి ప్రభాతవార్త డిసెంబర్ 1,ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహనతో ఉండాలని బిసి నిర్మూలన సామాజిక బాధ్యతగా చేపట్టాలని ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్కె అబ్బాస్ హుస్సేన్ పేర్కొన్నారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని ప్రగడవరం జడ్పీ హైస్కూల్లో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎయిడ్స్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రాణాంతకం అయినా ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని నిర్మూలనకు కృషి చేయాలన్నారు.కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని నాశనం చేస్తుందని దానితో వ్యాధిగ్రస్తులు మృతి చెందే అవకాశం ఉందన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విమల దేవి మాట్లాడుతూ విద్యార్థి దేశానికి మంచి అలవాట్లతో జీవనం సాగించాలన్నారు.కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు అమ్మతవల్లి ,కార్యదర్శి రాజేశ్వరి, ఉపాధ్యాయులు సంజయ్, వేమారెడ్డి తదితరులు ప్రసంగించారు

## 3వ క్రొవ్విడిలో జనంలోకి జనసేన కార్యక్రమం

నిడమర్రు, డిసెంబర్ 1, ప్రభాతవార్త : నిడమర్రు మండలం క్రొవ్విడి గ్రామంలో ఈ నెల 3వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉంగుటూరులోని జనసేన పార్టీ కార్యాలయవర్గాలు తెలిపాయి. నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, జనసైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చాయి.

## హెచ్ఐవీ, ఎయిడ్స్‌కు నియంత్రణే మార్గం

నిడమర్రు, డిసెంబర్ 1, ప్రభాతవార్త : హెచ్ఐవీ, ఎయిడ్స్‌కు నియంత్రణే మార్గమని, మండు లేదని ప్రధానోపాధ్యాయుడు పీవీ.సత్యనారాయణ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని పెదనిండ్రకొలను జవహర్ లాల్ నెహ్రూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సత్యనారాయణ మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధి బారిన పడిన వారిని సమాజంలో ఆదరించాలన్నారు. క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం ద్వారా వ్యాధిని నియంత్రించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టిహెచ్.యాకోబు, గోపాలకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.





## రక్షణ లేని లైంగిక సంబంధాలతో ఎయిడ్స్

నిడమర్రు, డిసెంబర్ 1, ప్రభాతవార్త : రక్షణ లేని లైంగిక సంబంధాల వల్ల హెచ్ఐవీ, ఎయిడ్స్ సంక్రమిస్తుందని పెదనిండ్రకొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కే.తేజశ్రీ అన్నారు. ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిడమర్రు మండలం పెదనిండ్రకొలను పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దాక్టర్ తేజశ్రీ మాట్లాడుతూ వ్యాధి బారిన పడిన వారితో కలిసి తిరగడం, తాకడం వల్ల ఈ వ్యాధి రాదన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ ప్రియదర్శిని, పీహెచ్ఎన్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు కృపావరం తదితరులు పాల్గొన్నారు.



## పాలమూరు లో టిడిపి, జనసేన రచ్చబండ కార్యక్రమం

పెనుమంట్ర–(ప్రభాతవార్త : మండలంలోని పాలమూరు గ్రామంలో తెలుగుదేశంపార్టీ, జనసేన ఆధ్వర్యంలో వైకాపా పాలనలో అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మరియు స్థానిక సమస్యలపై భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మరియు తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైకాపా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలకు సవివరించారు. ప్రజలకు సుపరిపాలన అందించాలంటే తెలుగుదేశం జనసేన పార్టీలను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తనవాడ శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) పెనుమంట్ర గ్రామ



పార్టీ ప్రెసిడెంట్ గంటా వాసు, పాల మూరు గ్రామం పార్టీ ప్రెసిడెంట్ పెనుమత్స వివేక రాఘవేంద్ర రాజు, చింతపల్లి రామకృష్ణ, బుల్లి రామిరెడ్డి, గూడూరి మురళి, తెలుగుదేశం–జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై ప్రతీ ఒక్కరు అవగాహన కల్గి ఉండాలి

పాలకొల్లు, డిసెంబర్ 01, ప్రభాత వార్త : మండలంలోని పాలకొల్లు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వద్ద ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చినిమిల్లి గణపతిరావు, చెన్నా విజయ్ లు మాట్లాడుతూ నేడు ప్రభుత్వం ఎయిడ్స్ నియంత్రణ కు అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా ఎయిడ్స్ రోగులకు పెన్షన్ సౌకర్యం కూడా కలుగ చేయటమే కాకుండా వారికి మెరుగైన మందులు, పౌష్టిక ఆహారం, రోగ నిరోధక శక్తిని పెంచే విధంగా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ రోగులకు తగిన విధంగా ధైర్యం చెప్పి ఆక్కున చేర్చు కోవాలని, ఎయిడ్స్ అంటు వ్యాధి కాదు అని, ప్రతి ఒక్కరూ పచ్చ



బొట్లు, ఇంజెక్షన్లు, బయట షేవింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ విజయ కుమారి, డాక్టర్ లు సుధీర్, రాంబాబు, రిచర్డ్ జూన్, పియుష, సుధీర, ప్రశాంతి, భవాని, రేణుక, హెడ్ నర్స్ పద్మావతి, పాతిమా బీ, సుజాత, సాయి, సుబ్రమణ్యం, మీన, కృష్ణ, రమేష్, శ్రీహరి, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## తన కూతురు ప్రాణాలు సీఎం జగన్ కాపాడినందుకు...!

### శబరిమలైకు ఓ తండ్రి పాదయాత్ర

పెనుమంట్ర–(ప్రభాతవార్త : ఆచంట మండలం అయోధ్య లంక గ్రామంలో అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ కూతురికి అండగా నిలిచి పునర్జన్మనిచ్చిన ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మరొకసారి ముఖ్యమంత్రి కావాలని, ఆచంట నియోజకవర్గం నుంచి శ్రీరంగనాథరాజు మరల విజయం సాధించాలని కోరుకుంటూ అయోధ్య లంకకు చెందిన కొప్పాడి రాంబాబు శబరిమలకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా తూర్పు పాలెం క్యాంప్ కార్యాలయంలో పోస్టర్ ను శాసనసభ్యులు శ్రీ చెరుకువాడ శ్రీ రంగనాథరాజు విడుదల చేసి ఆశీస్సులు అందజేశారు.



## పోలీసుల సంక్షేమానికి పెద్దపీట వేస్తాం : ఎస్పీ ప్రశాంతి

(ప్రభాతవార్త–ఏలూరు : పోలీస్ శాఖలో పని చేస్తున్న సిబ్బంది సమస్యల పరిష్కారించి వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి స్పష్టం చేశారు. శుక్రవారం ఏలూరు నగరంలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిజిపి కెవి.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలపై "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే వాటి పరిష్కారానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా



వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే ఈ సంక్షేమ దివాస్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ప్రధాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.





పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ ద్వారా నిమ్మల రామానాయుడు ఎయిడ్స్ డే సందర్భంగా సేవలు పాలకొల్లు ప్రభాతవార్త

## చంద్రబాబుతోనే భవిష్యత్తు గ్యారెంటీ

జీలుగుమిల్లి–(ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ అని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పి అంకంపాలెం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వ విధానాలను, రాష్ట్రంలో దుస్థితిని గ్రామస్తులకు వివరించారు. రాష్ట్రం బాగుపడాలన్నా, యువతకి విద్య ఉపాధి అవకాశాలు కల్పించాలన్నా మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. స్థానిక ఎంపీటీసీ నాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ జాబు రావాలంటే బాబు ని గెలిపించాలని యువతను కోరారు. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారం కోస్తే ప్రజల కష్టాలన్నీ తీరిపోతాయని నాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాసిన రాజబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లాలో అర్హులైన యువతను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేక చర్యలు : కలెక్టర్ వెంకటేష్

### -2,3, తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం

ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలో 18–19 మధ్య వయస్సు కలిగిన యువతను గుర్తించి ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారికి వివరించారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటించిన (డ్రాఫ్ట్ పబ్లికేషన్) రోజున పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ప్రత్యేకంగా 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫారమ్‌లు మరియు ఎస్ఎస్ఆర్– 2024 సమయంలో స్వీకరించిన ఫారమ్‌లు, అనోమలీస్ పెండింగ్, ముసాయిదా జాబితాపై ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, పెండింగ్ ఉన్న రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఈరోల్స్‌పై రిపోర్ట్ లు, ఎపిక్ కార్డుల జనరేషన్ %ం% పంపిణీ, పీఎస్‌ఈలు, డీఎస్‌ఈలు, నోడల్ అధికారులు %ం% సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారుల నియామకం, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్షించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో 18–19 వయస్సును నిండిన యువతను గుర్తించేందుకు జూనియర్, ఇతర కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐకెపిఎన్ వారి వద్ద నున్న డేటా అనుసంధానం చేసుకొని ఓటు హక్కు అర్హత పొందుతున్న యువతను గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. జిల్లాలో ఈనెల 2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం అన్ని పోలింగ్ స్టేషన్లలో నిర్వహించి అర్హులైన ఓటర్లను నమోదు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించే నాటికి 312 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని ముసాయిదా జాబితా ప్రకటించిన అనంతరం అందిన 6,7,8 దరఖాస్తుల్లో చేర్పులు, మార్పులు, తొలగింపుల కోసం 45 వేల 042 దరఖాస్తుల్లో ఇంకా 12 వేల 150 పరిష్కరించవలసి ఉందన్నారు. మొత్తం మీద ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించిన



నాటికి 15,88,622 మంది ఓటర్లు నమోదైవుండగా అనంతరం చేర్పులు, మార్పులు, తొలగింపుల తర్వాత నవంబరు 30 నాటికి 15,96,711 మంది ఓటర్లు నమోదైయున్నారని వివరించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి 16 మంది నోడల్ అధికారులను, 206 మంది సెక్టార్ అధికారులను, 206 మంది సెక్టార్ పోలీస్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, ఇఆర్‌ఓలైన నూజివీడు సబ్ కలెక్టర్ అదర్శ్ రాజేంద్రన్, జెడ్పి సిఇఒ కెఎస్ఎస్. ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ వల్లన్ దొర, ఎఇఆర్ఓ బి.సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వేలమందికి ఉపాధినిస్తూ కోట్ల వ్యాపారం..

'ఇంట్లో నుంచి రూపాయి కూడా వాడొద్దు. వ్యాపారం పెట్టాక.. అద్దె చెల్లించాలి' శీలా చిట్లిలపిల్లి వ్యాపారం చేస్తానన్నప్పుడు ఆమె భర్త పెట్టిన నిబంధనలివి! గృహిణి.. ఏ మాత్రం అనుభవం లేకుండా ఒంటరిగా ప్రయాణం ప్రారంభించారామె. వేలమందికి ఉపాధినిస్తూ రూ.కోట్ల సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించగలిగారు?



'నాన్నది దుస్తులు, నగల వ్యాపారం. భర్త ఎలక్ట్రానిక్ పరికరాల సంస్థ 'వీగార్డ్' అధిపతి. కావాల్సినంత డబ్బు, సౌకర్యాలు, పేరు ప్రఖ్యాతలు. ఇంకా నీకేం తక్కువైంది? నా ఆలోచన విన్నాక తోటివారే కాదు.. నా భర్త కుచవ్‌సేఫ్ కూడా ఇదే ప్రశ్న అడిగారు. నా ఉనికి భార్య, కూతురుగానేనా అనడిగా. అప్పుడాయన ఆశ్చర్యపోయి ఆఫీసులో తనకు సాయం చేయమన్నారు. నాకూ అప్పటికి ఏ ఆలోచనా లేకపోవడంతో సరేనన్నా'నంటారు శీలా. ఈమెది కేరళలోని త్రిస్సూర్. బిఎస్‌సీ హోమ్‌సైన్స్ చేశారు. హాకీ క్రీడాకారిణి కూడా. కానీ పెళ్లయ్యాక ఇంటికే పరిమితం అయ్యారు. ఇద్దరు పిల్లలూ కాస్త పెద్దయ్యాక సొంతంగా ఏదైనా చేయాలనుకున్నారు. భర్త సలహా మేరకు ఆఫీసుకి వెళ్లినా అది తన వల్ల కాదన అర్థమైందామెకు.

**దక్షిణాది వారికోసం...** ఎంత ప్రయత్నించినా ఆ ఎలక్ట్రానిక్ వస్తువులు నాకు ఆసక్తి కలిగించలేదు. అలాగని ఖాళీగా ఉండటం ఇష్టం లేదు. అందుకే నాకు ఆసక్తి ఉన్న వస్త్ర వ్యాపారాన్ని ప్రయత్నిస్తానన్నా. అప్పుడు మావారు 'కుటుంబ ఆదాయంలోంచి రూపాయి ఇవ్వను. ఆఫీసు నిర్వహించుకోవడానికి స్థలమిస్తా. కానీ దానికీ అద్దె ఇవ్వాలన్నారు. నేనూ సరేనన్నా. కొంత అప్పుగా తీసుకుని పదిమందితో 1995లో 'మీ స్టార్ ప్రారంభించా. అప్పుటో దక్షిణ భారతదేశంలో పెళ్లైన మహిళలకు వస్త్రధారణంటే చీరలే. ప్రసవమై ఇబ్బందిగా ఉన్నా అవే కట్టుకునేవారు. పెద్ద షాపుల్లో చుడీదార్లు దొరికినా మెరుపులతో మనవాళ్లకు తగ్గట్టుగా ఉండేవి కాదు. నేను వాటిపై దృష్టిపెట్టా. మీ గార్డ్ అప్పటికే పేరున్న బ్రాండ్ కాబట్టి.. నా ప్రయాణం సులువేన అనుకున్నా. నెలలు గడిచినా ఒక్క ఆర్డరూ రాలేదు. శాంపిల్ చూడటానికి అంగీకిరంచేవారు కాదు.కానీ నేను పట్టుబట్టి భిన్న వస్త్రాలు, ఎంబ్రాయిడరీ ప్రయత్నించేదాన్ని. స్వయంగా షాపులకు వెళ్లి చూపించేదాన్ని. ఇతరులకు పరిచయం చేయడానికి నేనే వేసుకునేదాన్ని కూడా. అలా కొనుగోళ్లు మొదలయ్యాయి అని గుర్తు చేసుకుంటారామె.

**వారికి సాయపడాలని....** అప్పట్లో లోదుస్తులు ముంబయి నుంచి వచ్చేవి. సకాలంలో సరఫరా అయ్యేవి కాదు. అప్పుడు ఓ డీలర్ కోరిక మేరకు వాటి తయారీపై దృష్టిపెట్టారు శీలా. లోదుస్తులు తయారీపై అవగాహనే లేదు. కొన్ని రకాల తెచ్చివాటిని విడదీసి పరిశీలించా. సౌకర్యంగా ఉంచే వస్త్రాల కోసం వెదికి తయారీ ప్రారంభించా. ఇక్కడా సమస్యే! తయారు చేశాక లోకల్ బ్రాండ్లు వద్దనేవారు. ఫొటోలు తీసి మ్యాగజీన్లలో యాడ్ కోసం ఇస్తే వేయనన్నారు. దీంతో చిన్న చిన్న బోర్డులు, హోర్డింగులు తయారు చేయించా. అది చూసి మావారి స్నేహితులు 'ఏంటి ఈ నామోషీ పనులు? మీ ఆవిడ నీ సంస్థ పరువంతా తీస్తోందన్నారట. దీంతో ఆయన కోపగించుకున్నారు. అది నా వ్యాపారమని నచ్చజెప్పాక అర్థం చేసుకున్నారు. లోదుస్తులే కాదు షేప్‌వేర్, బ్లవుజులు, లెగ్గింగ్స్ ఇలా కాలానికి అనుగుణంగా తయారు చేసుకుంటూ వచ్చా. ఇప్పుడు మా ఉత్పత్తులు అమెరికా, యూకె, దుబాయి, గల్ఫ్ దేశాలకూ ఎగుమతి అవుతున్నాయంటారు శీలా. దేశంలోని సంపన్న మహిళల్లో ఈమె కూడా ఒకరు. తన వ్యాపారం గత ఏడాది రూ. 540కోట్లు. వ్యాపారవేత్తగా ఎన్నో ఒడుదొడుకులు చూశారామె. అందుకే అలాంటివారికి సాయపడాలని 2017లో 'వెన్-విమెన్ ఆంత్రప్రెన్యూర్స్ నెట్‌వర్క్' ప్రారంభించారు. మహిళా వ్యాపారవేత్తలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి వారికి మెంటారింగ్, అవసరమైన శిక్షణతోపాటు అవకాశాలనూ కల్పిస్తున్నారు.

**'వద్దు.. చేయలేవు..** మీ ఆయన పరువు తీయకు అంటూ మొదట్లో నాకెన్నో ఉచిత సలహాలు. ఏపని చేసినా వ్యతిరేకించే వారెప్పుడూ ఉంటారు. మీ మనసు చెప్పిందా.. చేసుకుంటూ వెళ్లండి. మొదట నేనొక్కదాన్నే ఇప్పుడు కేవలం మహిళలే వెయ్యిమంది నా ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఓ సామాన్య గృహిణిని.. నేను చేసినప్పుడు మీరూ చేయగలరు' అంటారు శీలా. ❑

# పని అలసట తప్పాలంటే !

వర్క్ బర్నవుట్.. ఈ మధ్య ఎక్కువగా వినిపిస్తోన్నమాట. పనిపై విరక్తి, సహ ఉద్యోగుల పట్ల విముఖత, విపరీతమైన అలసట. . దీని చిహ్నాల్లో కొన్ని. ఇల్లు, ఆఫీసు మధ్య నలిగిపోయే మనలో ఇదెక్కువగా కనిపిస్తోందట. ఫలితంగా కెరియర్‌ని వదులుకుంటున్న వారూ ఎందరో దీన్నుంచి తప్పించుకోవాలా? నిపుణుల సూచనలివిగో !



- సకాలంలో పని అవ్వాలన్న తొందర మనకు. విరామాలనీ పట్టించుకోకుండా చేసేస్తుంటాం. రోజులకొద్దీ అలాగే కొనసాగితే శరీరం ఎలా తట్టుకుంటుంది? ఆఫీసులో కొన్ని విషయాలు తెలియవు. పోనీ అర్థం చేసుకోవడానికి సమయం పడుతుంది. ఇదీ మానసిక అలసటకు దారితీస్తుందట. పక్కవాళ్లు వెక్కిరిస్తున్నారనో, ఏమనుకుంటున్నారో అన్న ఆలోచనలూ మెదడుపై భారం చూపుతాయి అంటున్నారు నిపుణులు. కాబట్టి పనిని భారం అనుకోవద్దు.
- పనన్నాక పొరపాట్లు మామూలే. పెద్దవైతే సరే! చిన్నవాటికీ తిడుతోంటే బాధనిపిస్తుంది కదూ. ఇంకోసారి ఎక్కడ పొరపాటు దొర్లుతుందో అన్న కంగారు. ఇదీ మెదడుకు భారంగా మారుతుందట. అలాకాక నెమ్మదిగా చెబితే మనమే ఇంకోసారి అలా జరకుండా జాగ్రత్త పడుతుంటాం కదా అనిపిస్తుంది. నిజానికి ఆ తీరు ఇంకా బాగా చేయాలి. తప్పులకు తావివ్వొద్దన్న ఆలోచనని ప్రేరేపిస్తుందట. మరి మీరూ ఇతరుల విషయంలో అలానే చేస్తున్నారా? లేకపోతే ఇప్పట్నుంచైనా అనుసరించండి. ఒక మంచి పని చేసినప్పుడు మనసుకుతెలియని ఆనందం. దాన్ని ఆఫీసులోనూ పాటించండి. సరిచేసుకునే వీలుంటే అవకాశమివ్వండి. ఇదీ సాయమే.
- ఆఫీసుకు సమయం మించి పోతుందని హడావుడి. తిరిగి ఇంటికి చేరాలనే హడావుడి. దీంతో అలసట మామూలే. ఆ సమయంలోనూ చిన్న వ్యాపకాలను పెట్టుకోండి. అంటే.. డెస్క్ మీద ఓ మొక్కను పెట్టుకొని అలసటగా అనిపించినప్పుడు దాని బాగోగులు చూసుకోవడం, స్నేహితులతో భోజనాన్ని నింపాదిగా ముగించడం, వీలుంటే చిన్న కునుకు.. అలాగన్న మాట. స్నేహితులు, ఇంట్లో వాళ్ల బాగోగులు చూసుకోవడానికి వెనుకాడం. దాన్ని అతి ముఖ్యమైందిగా భావిస్తాం. మీ గురించి మీరూ అంతే శ్రద్ధ చూపండి. స్వీయప్రేమకు మించిన ఒత్తిడి తగ్గించే కారకం మరోకటి ఉండదు. ❑

**చెలి చిట్కా**

బఠాణీన్ని ఉడికించేటపుడు చిటికెడు వంట సోడా కలిపితే నీరు పొంగదు. అవీ త్వరగా ఉడుకుతాయి. ❑

# వేడుకల్లో పరికిణీ ఓణీ

వేడుకలు, పండగ వచ్చిందంటే చాలు.. పరికిణీ ఓణీలకే పట్టం కడతారు అమ్మాయిలంతా. అలాగని ఎప్పుడూ ఒకే స్టైల్‌లో ధరించడానికి మాత్రం ఇష్టపడరు. ఆధునిక శైలిని అందిపుచ్చుకుంటూ సరికొత్త డ్రేప్‌లతో వారెవ్వా అనిపిస్తున్నారు. మీరూ అలా తయారవ్వాలనుకుంటే ఈ చిట్కాలు చక్కగా ఉపయోగపడతాయి.







నవతరం ఆడపిల్లల్ని ఎక్కువగా మెప్పిస్తోన వాటిల్లో క్రాప్‌టాప్ హెంగాలొకటి. వీటితోనే వేడుకలకు హాఫ్ శారీ లుక్ తెచ్చేద్దాం. ఇందుకోసం ఓణీగా చక్కటి పట్టు చీరను ఎంచుకోండి. దీంట్లో కుచ్చిళ్లన్నీ నడుము వెనుక పరుచుకునేలా చేసి ఆపై రెండు కొనల్ని తీసుకుని సాధారణ ఓణీలా కట్టేయండి. బుట్టబొమ్మలా కనిపిస్తారు. సన్నగా ఉన్నవారికి ఈ ఎంపిక బాగుంటుంది.

చీర కట్టుకోవడంపై ఆసక్తి లేనివారు.. దానితోనే హాఫ్ శారీ కట్టే ప్రయత్నం చేయొచ్చు. ఇందుకోసం చక్కటి అంచున్న పరికిణీ ఎంచుకోవాలి. దీనికి కాంట్రాస్ట్‌గా ఓ పట్టు చీరను తీసుకుని పల్లూ భాగాన్ని వదిలి. మరోకొన నుంచి పావు వంతుకిపైగా కుచ్చిళ్లు పోసుకోవాలి. వీటిని పరికిణీ ముందు భాగంలో కదలకుండా పెట్టాలి. తర్వాత మిగిలిన చీరను తీసుకుని కొంగుకి ప్లీట్స్ పెట్టి వెనుక నుంచి ముందుకు తెచ్చి వదులుగా ఎడమ భుజంపై నుంచి వేసుకుంటే సరి. లుక్ అదిరి పోతుంది.

కావాల్సినంత పొడవులో కొంగుకోసం కుచ్చిల్లు పోసి భుజం మీద వేసుకుని కదలకుండా పిన్ను పెట్టేయండి. ఇప్పుడు కుచ్చిళ్ల మడతలకు అనుగుణంగా ముందు వైపు మిగిలిన భాగాన్ని వదులుగా వెనక్కి తీసుకొచ్చి పరికిణీ లోపలికి కదలకుండా పెట్టేయాలి. ఆ పైన దానికి మ్యాచింగ్‌గా మరో ఓణీని నయా స్టైల్‌తో మెరిసి పోవచ్చు.

**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో దృష్టి లోపాలు- 2



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

**హైపరోపియా :** దీన్నే దూర దృష్టి, ప్లస్ పవర్ దృష్టి లోపం, దూరదృష్టి, హైపర్ మెట్రోసియా అంటారు. పిల్లల్లో 16.5% మంది దగ్గరి వస్తువులు చూడలేరు. దూరంగా ఉన్నవి చూస్తారు ఐ బాల్ ఆక్సిస్ తక్కువగా ఉండడం వల్ల రెటీనా వెనుక వైపు ప్రతిబింబం పడుతుంది. ఇది మగపిల్లల్లో ఎక్కువ..

**3 అస్టిగ్ మాటిజిమ్ :** ఇది పిల్లల్లో 218% ఉంటుంది. రెటీనా మీది కాంతి సమానంగా పర్చుకోవడం వల్ల రెండు కన్నుల్లో దృష్టి లోపాలుంటాయి. ఒక కన్నులో దగ్గరి దృష్టి ఉంటే, మరొక దానిలో దూరదృష్టి ఉంటుంది. కార్నియా అబ్‌నార్మల్ (కర్వేచర్) వంపు కల్గి ఉండడం వల్ల రెండు డిఫరెంట్ లోకేషన్స్‌లో ప్రతిబింబం ఏర్పడుతుంది.

**వ్యాధి లక్షణాలు :** బ్లాక్ బోర్డుమీద అక్షరాలు సరిగా కనిపించకపోవడం, కళ్ళు చికిలించి చూడడం, కళ్ళు మాటిమాటికి అర్వడం, తప్పులు రాయడం, కళ్ళు వాల్చి వ్రాయడం, దగ్గరిగా కూర్చోవడం, తలనొప్పి, కళ్ళు నీరు కారడం, చూపు మసకగా ఉండడం, కళ్ళు రుద్దడం, అలసలు, కంటిపై వత్తిడి పెరగడం, మెల్ల, సరిగా చదవలేకపోవడం, స్కూల్‌కి వెళ్ళాలనిపించకపోవడం, దురదలు (6%) కంటినొప్పి (18%) చూపులో తేడా (71%) వంటి లక్షణాలుంటాయి.



**నిర్ధారణ :** సైక్లోప్లీజిక్ రిఫ్రాక్షన్ చేసి ఎంత దృష్టిలోపం ఉందో కనుక్కోవడం, విజన్ టెస్ట్, డైలెటేడ్ ఎగ్జామినేషన్, స్లిట్‌ల్యాంప్ టెస్ట్ ఆటోరిఫ్రాక్టరీ మీటర్, ఫండస్ ఎగ్జామి నేషన్, రెటినోస్కోపీ, టోఫోగ్రఫీ ద్వారా కార్నియల్ లోపాలు న్నాయా అని కనుగొనాలి.

**కాంప్లికేషన్స్ :** మయోపిక్ రెటినల్ డిటాచ్‌మెంట్, రెటీనల్ డిజినేరేషన్ మెల్ల, కార్నియల్ వీక్‌నెస్, అంధ్యత్వం, ఐస్ట్రెయిన్, చూపు మసకగా, తలదిమ్ము వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**జాగ్రత్తలు :** పిల్లల్లో వీటిని తేలికగా గుర్తించలేము. వీటికి ప్రివెన్షన్ లేదు. సకాలంలో ట్రీట్ చేయడం వల్ల ముదిరి పోకుండా చూడాలి. కంటి ఎదుగుదలని బట్టి 6 నెలల కొకసారి చెక్ చేయించాలి నిర్లక్ష్యం చేయరాదు. స్కూల్లో, ఇంట్లో చదవడానికి ఇబ్బందిపడుతుంటే కంటి పరీక్షలు చేయించాలి. పిల్లలకి దృష్టిలోపం ఉన్నా లేకున్నా ప్రతి సంవత్సరం టెస్ట్ చేయించడం అన్ని విధాలా మంచిది. కాంతి కిరణాల్ని మెదడుకి తీసుకోనిపోయేది రెటీనా ఇది సంక్లిష్టమైనది. కంటి చూపు ఉండి కూడా ఎటువంటి దృష్టిలోపాలు లేకుండా చూడాలి. గాలి, వెలుతురు ఉన్న ప్రదేశంలో ఉండాలి. నాల్గుగోడలకీ పరిమితం కాకుండా, ఆరుబైట ఎక్సర్‌సైజ్‌లు, ఆటలు ఆడుకోవడం మంచిది. దృష్టిలోపాల్ని సరిదిద్దడానికి సులభమైన, సురక్షితమైన చికిత్స కంటి అద్దాలు. మయోపియా ఉన్నవారికి పుటాకార (కాన్‌కెన్) అద్దాలు, హైపరోపియా ఉన్నవారికి కుంభాకార కటకం ఉన్న అద్దాలు అస్టిగ్‌మా టిజిమ్ ఉన్నవారికి సిలంబ్రికల్ అద్దాలు వాడాల్సి ఉంటుంది. కాంటాక్ట్ లెన్స్, సర్జరీ కూడా (18 సంవత్సరాల తర్వాత) అవసరమవుతుంది. కంటి అద్దాలు కంటిన్యూగా, 12 సంవత్సరాల వరకు వాడాల్సి ఉంటుంది. హోమియో

**చికిత్స : మయోపియా:** యుఫ్రేషియా 30- కండ్ల నుండి బరువు, మంటతో నీరు కారడం, సాయంకాలం, ఇంటిలో, వెచ్చదనం వల్ల తాకిన కండ్లు వాచి, మంటతో, నొప్పి ఉంటుంది.

**ఎగారికస్ :** తలనొప్పులు, మెలకువగా ఉన్నప్పుడు కండరాలదరడం, వేడిసూదులతో గ్రుచ్చినట్లు నొప్పి ఉండి చల్లదనాన్ని భరించలేరు. ఇవేగాక రూస్టాక్స్, ఆరంమూర్ , జెల్స్ మియం మందుల్ని వాడుకోవచ్చు.

**హైరోపియా :** పడుకున్నప్పుడు తలను కదిపిన, కనుల్ని కదిపినా, ప్రక్కకి తిరిగినా కన్నులు తిరగడం, కళ్ళు చికిలించి చూడడం రాత్రిళ్ళు మేలుకొని చదివేపిల్లల్లో తలదిమ్ము, వెలుతుర్ని చూడలేరు.

**సైలీషియా:..** తలనొప్పి మెడనుండి కండి కన్ను వరకుండి, ఐ స్ట్రెయిన్ వల్లపైకి చూచిన పడిపోవునట్లుండి, వెచ్చదనం వల్ల రిలీఫ్ ఉంటుంది. ఇవేగాక, డ్రోసిరా, సల్ఫర్, కాల్కేరియా కార్బ్, ఫాస్పరస్ మందుల్ని లక్షణాల్ని బట్టి వైద్యపర్యవేక్షణలోవాడుతూ గ్లాస్ కూడా వాడాల్సి ఉంటుంది. ❑

# వచ్చేను అలమేలుమంగ..

విష్ణుదేవుడిని దర్శించ వచ్చిన భృగుమహర్షిని గమనించలేదని, క్రోధంతో తన్నిన ఆయనను విష్ణువు ఆయన మూడవ నేత్రాన్ని చిదిమేసి, ఆ రుషి అహంకారాన్ని అణచివేసినా, ఆ అవమానం భరించలేని లక్ష్మి, భర్తను విడిచి, భూలోకం చేరింది. వైకుంఠం వీడిన భార్యలక్ష్మి కోసం శ్రీమహావిష్ణువు, ఆమెకోసం ఎంతో తపించి, గాలించాడు. చివరకు కోపం వదలి లక్ష్మీదేవి తిరుపతి దాపునే ఉన్న, తిరుచానూరు చేరి, పద్మావతిగా అవతరించి, అక్కడే కొలువై ఉన్న ఆమెను, 'వచ్చేను అలవేలుమంగ' అని తన సంకీర్తనలలో కీర్తించిన వారే, శ్రీ తాళ్లపాక అన్నమయ్య అనే పదకవితా పితామహుడు. అలివేలు మంగాపురంగా ప్రసిద్ధిగాంచిన, ఈ పుణ్యక్షేత్రాన్ని తిరుమలలో శ్రీ వేంకటేశ్వరుని దర్శనానంతరం భక్తులందరూ, పద్మావతిదేవిని వీక్షించి తమయాత్రను పూర్తిచేసుకుంటారు. కోరిన వెంటనే మరాలిచ్చే పద్మావతీ దేవిని ఏమని పొగడుడుమే ఇక నిను ఆమని 'సొబగులఅలమేల్మంగ' అంటారు. అన్నమ్య. అంతేకాక పరమాత్ముడైన అహరిపట్టపురాణివి నీవు అంటూ, భక్తులు వేడిన వెంటనే వచ్చేసే, వెన్నెల బొమ్మగాఅమ్మవారిని వర్ణిస్తారు. మరో ఆసక్తికర అంశం ఏమొటంటే ఏడుకొండలవాడు కొండ దిగి, దేవేరి చెంతకు చేరినపుడు తమ మొరలేవీ ఆ వెంకటేశుడు సరిగా వినడం లేదని, మేముకరుణపొంద డానికి కలవారి మికామా! మరికరుణామయుడని ఆయనకి ఆ బిరుదుఎందుకని సూటిగా, అడిగే అలిమేలు మంగమ్మ భక్తులు. ఆమెకు వెంకన్నబాబుపై ఫిర్యాదులు కూడా చేస్తూ ఉండటం, మనం చూస్తూ ఉంటాము. దయామయి అయిన ఆదేవి, పుణ్యపుష్కరిణి కలిగి ఉండి, కన్నుపండువుగా కనపడుతూ, నిత్యకుంకుమ పూజలు, కల్యాణొత్స వాలతో తన వద్దకు వచ్చే వారికి శుభ ఫలాలు, ఆశీర్వాదాలు ఇచ్చే, పద్మావతీదేవి అందరికీ ఆరాధ్యదేవత. బ్రహ్మాండనాయకుడి బ్రహోత్సవాలు తిరుమలలో, శ్రీ వేంకటేశ్వరుడికి జరుపబడే విధానం మాదిరిగా, పవిత్రకార్తీక బ్రహోత్సఆలు, అలివేలుమంగాపురవాసినిఐన పద్మావతీదేవికి, కూడా వైభవంగా నిర్వహింపడం, నవరాత్రి పూజలు జరగడం ఆటపాటలు, కోలాటాల, సందడితో, భక్తజన సందోహంతో, ఆలయ ప్రాంగణం విద్యుద్దీపకాంతులతో, విరాజల్లుతూ, శోభాయమానంగా వెన్నెలలు వెదజల్లుతుంది. ఎన్నోమహిమలు కలిగిన మహాలక్ష్మి మహిలో అవతరించిన మహాశక్తి మూర్తి. కోటివరాలిచ్చే కొంగుబంగారం అంటే అలవేలుమంగమ్మ. సాక్షాత్తు కలియుగ దైవం అయిన వెంకటేశ్వరుని అర్ధాంగి.

**- యం.వి.రమణకుమారి.**

**ఆధ్యాత్మికం**

# సగ్గుబియ్యం టిక్కీ



**కావలసినవి :** సగ్గుబియ్యం-కప్పు, వేయించిన పల్లీలు-కప్పు, బంగాళదుంపలు-రెండు, అల్లం-రెండు అంగుళాల ముక్క, పచ్చిమిర్చి-రెండు, జీలకర్ర-టీస్పూను, కొత్తిమీర తరుగు-పావుకప్పు, నిమ్మకాయ-అరచెక్క ఉప్పు-రుచికి సరిపడా.

**తయారీ విధానమిలా:..**

- సగ్గుబియ్యాన్ని దోరగా వేయించి, చల్లారాక పొడిచేసి పెట్టుకోవాలి. పల్లీలను బరకగా గ్రైండ్‌చేసి సగ్గుబియ్యం పొడిలో కలపాలి.
- బంగాళ దుంపలను తొక్కతీసి ముక్కలుగా తరగాలి. పచ్చిమర్చి, అల్లం కూడా ముక్కలుగా తరగాలి.
- ఇప్పుడు బంగాళదుంప ముక్కలు, అల్లం, పచ్చిమర్చి, జిలకర్ర కొత్తిమీర తరుగు వేసి గ్రైండ్ చేయాలి.
- నలిగిన మిశ్రమన్నీ, సగ్గుబియ్యం పొడిలో వేసి, రుచికి సరిపడా ఉప్పు, నిమ్మ చెక్కను పిండి రసం వేసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి.
- పదిహేను నిమిషాల తరువాత పిండిని టిక్కీల ఆకారంలో వత్తుకుని డీప్‌ఫ్రై చేస్తే సగ్గుబియ్యం టిక్కీలు రెడీ కొత్తిమీర చట్నీతో ఈ టిక్కీలు చాలా రుచిగా ఉంటాయి. ❑

# పెంకితనాన్ని ఆపేయండిలా !

ఏ తల్లి దండ్రులా తమ పిల్లలు చెడిపోవాలని కోరుకోరు. అయితే, కొన్నిసార్లు వారు మాట వినకపోవడానికీ, పెంకితనం చేయడానికీ ఇంట్లోని పెద్దలే కారణం కాపోవచ్చు. అసలు సమస్యకు మూలం అర్థం చేసుకుంటే వారికి గాడిలో పెట్టొచ్చు. అదెలాగంటే..



- ఇంట్లో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలుంటే వారితో తరచూ గొడవపడటం, తిట్టడం చేస్తుంటారు కొందరు చిన్నారులు. అంతమందిలో తమ ప్రాధాన్యత తగ్గిందనే అభద్రత, తమని తక్కువగా చూస్తున్నారనే అపోహ లాంటివి ఏవైనా దీనికి కారణాలు కావొచ్చు. వారికి కాస్త సమయం కేటాయించి అడిగి తెలుసుకోండి. మీకు అందరూ సమానమేనన్న విషయాన్ని అర్థమయ్యేలా చెప్పంది.
- పిల్లల్లో అభద్రత పెరిగినప్పుడు తమ మాట అందరూ వినాల్సిందేనని మంకుపట్టు పడతారు. తల్లిగా వారు ఏ పరిస్థితుల్లో ఆ పనిచేస్తున్నారో మీరు అర్థం చేసుకోగలరు. పాపాయి బాధను తెలుసుకోండి. ఆత్మన్యూనతకు గురవుతుందా? ఎవరి వల్లైనా ఇబ్బంది పడుతోందా గమనించండి. అప్పుడు పరిష్కారం చూపించగలిగితే తను మారుతుంది. ❑

# ఐపిఎల్ వేలంలో 1166 మంది ప్లేయర్లు




## 336 మంది ఫారిన్ ప్లేయర్లు, 830 మంది భారత్ క్రికెటర్లు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2024 టోర్నీలో ఆడేందుకు విదేశాలకు చెందిన పలువురు స్టార్‌క్రికెటర్లుకూడా దరఖాస్తుచేసారు. వచ్చే ఏడాది సీజన్‌కు సంబంధించిన వేలం డిసెంబరు 19న జరుగుతుంది. ఈనేపథ్యంలో వేలంకోసం 1166 మందిక్రికెటర్లు తమ పేర్లు నమోదుచేసుకున్నారు. వీరిలో 830 మంది ఇండియన్‌క్రికెటర్లుకాగా 336 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. వేలంలో 77 మంది ప్లేయర్లను మాత్రమే కొనుగోలుచేసే ఛాన్స్ ఉంది. డిసెంబరు 19వ తేదీ వేలం నిర్వహిస్తారు. ఐపిఎల్ వేలం కోసం స్టార్‌క్రికెటర్లు కూడా ఫామ్‌లో ఉన్నారు. ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ మాత్రం వేలం కోసం పేరు నమోదుచేసుకోలేదు.

రిలీజ్ అండ్ రిటెన్షన్ ప్రక్రియలో ముంబయి ఇండియన్స్ జోఫ్రా ఆర్చర్‌ను వదిలేసింది. మరో సారి వేలంలో పాల్గొ నేందుకు ఈ క్రికెటర్‌కు ఆసక్తిలేదు. వేలంకోసం మిచెల్‌స్టార్క్, పాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్, డానయరీ మిచెల్, రచిన్ రవీంద్ర వంటి స్టార్లు నమోదుచేసుకున్నారు. ఈసారి ఆడతాడా లేదా అనే అనుమానాలు వ్యక్తం అయినప్పటికీ జోష్ హేజిల్ వుడ్ సైతం దరఖాస్తు సమర్పించాడు. వేలంకోసం దరఖాస్తు చేసుకున్న ప్లేయర్లలో 830 మంది భారతీయ క్రికెటర్లు ఉన్నారు. 336 మంది విదేశీ క్రికెటర్లపేర్లు నమోదయ్యాయి. లిస్టులో 212 మంది క్యాప్డ్, 909 మంది అన్‌క్యాప్డ్, 45 మంది అసోసియేట్ ప్లేయర్లు ఉన్నారు. భారతీయుల్లో 18 మంది టీమిండియాకు ఆడిన వారున్నారు.

వరుణ్ ఆరోన్; కెఎస్‌భరత్, కేదార్‌జాదవ్, సిద్ధార్థ్‌కౌలహ్, ధావల్ కులకర్ణి, శివమ్ మావి, షాబాద్; నదీమ్, కరుణ్‌నాయర్; మనీష్‌పాండే, హర్షల్ పటేల్, చేతన్ సకారియా, మన్‌దీప్‌సింగ్, బరిందర్‌శ్రాన్; శార్దూల్‌ఠాకూర్; జైదేవ్ ఉనద్కత్, హనుమ విహారి, సందీప్ వారియర్, ఉమేష్ యాదవ్‌లు ఉన్నారు. ఇండియన్ క్యాప్డ్ ప్లేయర్లలో కేవలం హర్షల్‌పటేల్ కేదార్‌జాదవ్, శార్దూల్ ఠాకూర్; ఉమేష్ యాదవ్‌మాత్రమే తమ కనీస ధరను రెండుకోట్లుగా నిర్ణయించుకున్నారు. మిగిలిన 14 మంది ప్లేయర్ల రిజర్వు ధర మాత్రం 50 లక్షలుగా ఉంది.



# నేటి నుంచి 'ప్రో కబడ్డీ' పోటీలు

## తెలుగు టైటాన్స్-గుజరాత్ జెయింట్స్ మధ్య తొలిమ్యాచ్

**అహ్మదాబాద్:** పురాతన ఆటకబడ్డీకి, భారత ప్రజలకు మధ్య ఏన్నో ఏళ్లనుంచి బలమైన అనుబంధం ఉంది. 2014లో ప్రోకబడ్డీ లీగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఈక్రీడకు ప్రాముఖ్యత పెరిగి ప్రజాదరణ లభించింది. లీగ్ రూపకర్త మాషల్ స్పోర్ట్స్ 30సెకన్లరైడ్స్, డూ-ఆర్-డై రైడ్స్,సూపర్ రైడ్స్, సూపర్ టాక్సిల్స్ వంటి వినూత్న నియమాలను ఆమలు చేసి ఈఆటకు కొత్తఊపు తీసుకువచ్చింది. ఈక్రమంలో తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకున్న ఈమెగా లీగ్ పదో ఎడిషన్‌లోకి అడుగుపెడుతుంది. ఈచారిత్రాత్మక టోర్నీ శుక్రవారం అహ్మదాబాద్‌లోని అక్షర్ రివర్ క్రూజ్‌లో లీగ్‌పదోసీజన్ లాంఛనంగా ప్రారంభమైంది. మాషల్‌స్పోర్ట్, ప్రోకబడ్డీ లీగ్ కమిషనర్ అనుపమ్ గోస్వామి ఈప్రత్యేక సీజన్‌ను తొమ్మిదో ఎడిషన్ విజేత జట్టు జైపూర్ పింక్ పాంథర్స్ కెప్టెన్ సునీల్ కుమార్, పదోసీజన్ తొలిమ్యాచ్‌లో పోటీపడే కెప్టెన్లు పవన్ సెహ్రావత్ (తెలుగు టైటాన్స్), ఫజెల్ అత్రాచలి (గుజరాత్ జెయింట్స్)తో కలిసి ప్రారంభించారు. కాగా శనివారం నుంచి ప్రారంభమయ్యే ఈమ్యాచ్‌లో మొత్తం 12 నగరాల్లో జరగనున్నాయి. అహ్మదాబాద్ (డిసెంబర్ 2-7), బెంగళూరు (డిసెంబర్ 8 -13), పూణే (డిసెంబర్ 15- 20) చెన్నై (డిసెంబర్ 22- 27), నోయిడా (డిసెంబర్ 29-జనవరి 3) ముంబై (జనవరి 5-10), జైపూర్ ( జనవరి 12-17) హైదరాబాద్ (జనవరి 19-24) పాట్నా (జనవరి 26-31), కోల్‌కతా (ఫిబ్రవరి 9-14), పంచకుల (ఫిబ్రవరి 16-21)వరకు జరుగుతాయి.

**నేడు తెలుగు టైటాన్స్ -గుజరాత్ జెయింట్స్ మధ్య తొలిమ్యాచ్ ..**

శనివారం అహ్మదాబాద్ ఈకెఏవీ ఏరీనాలో జరిగే పదోసీజన్ బ్లాక్‌బస్టర్ మ్యాచ్‌కు తెలుగు టైటాన్స్‌తో గుజరాత్ జెయింట్స్‌తలపడనుంది. ఈనేపథ్యంలో టైనాన్స్ కెప్టెన్ పవన్ సెహ్రావత్ మాట్లాడుతూ తనజట్టు మొదటిగేమ్‌కు సిద్ధమైందని తెలిపారు. తాను మ్యాట్‌పై అడుగుపెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని..గత సీజన్‌కు దూరంగా ఉండటం నిరాశ కలిగించిందన్నారు. ఈటోర్నీలో తెలుగు టైటాన్స్‌ను ముందువరుసలో నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# క్రికెట్ స్టేడియంకు కరెంటు కష్టాలు

## ఆసీస్‌తో మ్యాచ్‌కు జనరేటర్లతో విద్యుత్తు



**రాయ్‌పూర్:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య జరిగే నాలుగో టి20 మ్యాచ్ జరుగుతున్న స్టేడియంకు కరెంటు కష్టాలు వచ్చాయి. రాయ్‌పూర్‌లోని షాహీద్ వీర్ నారాయణ్‌సింగ్ స్టేడియంలో రాత్రి ఏడుగంటలకు మ్యాచ్‌ప్రారంభం కానుంది. అయితే ఈ మ్యాచ్‌వేళ మైదానంలో కొన్ని చోట్ల విద్యుత్ వెలుగులు ఉండవని అంచనా. ఈస్టేడియంను కొంతకాలంనుంచి కరెంటు కష్టాలు వెంటాడుతున్నాయి. గడచిన కొన్నేళ్లుగా విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో మైదానానికి కరెంట్ సరఫరాలేదు. దీనితో నేటి మ్యాచ్‌ను జనరేటర్లతో నడిపించనున్నారు. ఈ స్టేడియంను నిర్మించిన తర్వాత నిర్వహణను ప్రజాపనులశాఖకు అప్పగించారు.మిగిలిన ఖర్చులు క్రీడాశాఖ భరిస్తోంది. 2009నుంచి ఈ స్టేడియం కరెంట్ బిల్లులను చెల్లించడంలేదు. ఆ బకాయిలు పెరిగి 3.16 కోట్లకు చేరాయి. బకాయిలపై ప్రజాపనులశాఖ, క్రీడాశాఖకు పలుసార్లు నోటీసులు పంపించినా ఎలాంటి స్పందన లేదని చెపుతున్నారు. చేసేదిలేక 2018లో ఈమైదానానికి విద్యుత్‌సరఫరా నిలిపివేసారు. ఆ సమయంలో ఇక్కడ హాఫ్ మారథాన్‌ను నిర్వహించారు. మైదానంలో కరెంట్ సరఫరాలేకపోవడంతో పాల్గొన్న అథ్లెట్లు ఆందోళన వ్యక్తంచేసారు. దీనితో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

తర్వాత ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అభ్యర్థనమేరకు స్టేడియంలో తాత్కాలిక కనెక్షన్ ఏర్పాటుచేసారు. అయితే ఆ కరెంట్‌కేవలం స్టేడియంలోని గదులు, వీక్షకుల గ్యాలరీ, బాక్సుల్లో లైట్లకు మాత్రమే సరిపోతోంది. దీనితో మూదానంలో ఫ్లడ్‌లైట్లకోసం ప్రత్యేక జనరేటర్లు ఏర్పాటుచేసారు. 2018నుంచి ఈ స్టేడియంలో మూడు అంతర్జాతీయ మ్యాచ్‌లు జరిగాయి. అన్నిసార్లు తాత్కాలిక కనెక్షన్ జనరేటర్లతోనే నడిపించారు. తాజా మ్యాచ్‌కు తాత్కాలిక కనెక్షన్ సామర్థ్యాన్ని పెంచాలని క్రికెట్ అసోసియేషన్ విద్యుత్ అధికారులను కోరింది. అనుమతులు వచ్చినా ఎలాంటిపనులు చేపట్టలేదు. భారత్ ఆసీస్ మ్యాచ్‌కు జనరేటర్లతోనే ఫ్లడ్‌లైట్లను వెలిగిస్తున్నట్లు అసోసియేషన్ వెల్లడించింది.

# ఐపిఎల్ టోర్నీకి అడ్డొస్తున్న ఎన్నికలు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ టోర్నీకి షెడ్యూల్ సమస్య వస్తోంది ఓవైపు లోక్‌సభ ఎన్నికలు, మరోవైపు టి20 ప్రపంచకప్ టోర్నీతో ఐపిఎల్ తేదీలపై సందిగ్ధత నెలకొంది. దీనితో ఎన్నికల షెడ్యూలు వచ్చేంతవరకూ వేచి చూడాలని బిసిసిఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాతనే ఐపిఎల్ షెడ్యూలు ఖరారుచేయనున్నట్లు అంచనాలు జోరందుకుంటున్నాయి. ఐపిఎల్ షెడ్యూలు గురించి చర్చించేందుకు ఈ టోర్నీ గవర్నింగ్ కౌన్సిల్, ఫ్రాంచైజీల ప్రతినిధులు, బిసిసిఐ సీనియర్ అధికారులు తాజాగా సమావేశం అయ్యారు. ఐపిఎల్‌ను ఎప్పుడు నిర్వహించాలన్న దానిపై సుదీర్ఘంగాచర్చించాం.

కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల తేదీలను ప్రకటించేంతవరకూ ఎదురుచూడటం తప్ప మాకు మరో అవకాశం లేదు అని సమావేశంలో పాల్గొన్న సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ మేనెలల మధ్య దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయి. అటూ ఇటూగా అదే సమయంలో ఐపిఎల్ టోర్నీ నిర్వహిస్తారు. ఎన్నికల నేపత్యంలో ఐపిఎల్‌ను వాయిదా వేయాలన్నా అది సాధనయపడే పరిస్థితిలేదు. జూన్3నుంచి 2024 టి20 ప్రపంచకప్ టోర్నీ జరగనుంది. ఆటగాళ్లకు విశ్రాంతి దొరకడంకోసం టోర్నీకి కొద్దివారాలముందుగానే ఐపిఎల్‌ను ఇర్వహించాల్సి ఉంటుంది. దీనితో ఐపిఎల్ షెడ్యూలు ఇపుడు బిసిసిఐకి సవాల్‌గా మారింది. గతంలో 2009, 2014, 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో కూడాఐపిఎల్‌కు ఇదే సమస్య వచ్చింది. 2009లో ఈ టోర్నీమొత్తం దక్షిణాఫ్రికాలో నిర్వహించారు. తర్వాత 2014లో తొలిసగం మ్యాచ్‌లను యుఎఇలో నిర్వహించారు. 2019లో తొలి 19 మ్యాచ్‌లకు తొలుత షెడ్యూలు ప్రకటించారు.

తర్వాత స్థానిక అధికారులు పోలింగ్ తేదీలతో సమన్వయం చేసుకుని మిగిలిన మ్యాచ్‌లు నిర్వహించారు. 2024 ఐపిఎల్ టోర్నీనికూడా విదేశాల్లో నిర్వహించే అవకాశాలు లేకపోలేదు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన తర్వాత పరిశీలించి నిర్ణయిస్తామని బిసిసిఐ అధికారులు చెపుతున్నారు. టి20 ప్రపంచకప్ నేపథ్యంలో ఐపిఎల్‌ను ఇంకాసనత ముందుగానే నిర్వహించాలి. వచ్చే ఏడాది మార్చిలో భారత్ ఇంగ్లండ్ మధ్య టెస్ట్ సిరీస్ జరగనుంది. ఆ సిరీస్ పూర్తయిన వెంటనే ఐపిఎల్‌నుప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలా అయితే లోక్‌సభ ఎన్నికలకు ముందే చాలావరకూ టోర్నీని పూరినతచేయవచ్చని బిసిసిఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# వరల్డ్‌కప్ వివాదంపై స్పందించిన మార్ష్

**మెల్‌బోర్న్:** వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో టీమిండియాపై విజయం సాధించిన ఆస్ట్రేలియా జట్టు ఆటగాడు మిచెల్‌మార్ష్ వ్యవహరించిన తీరు వివాదాస్పదం అయింది. వరల్డ్‌కప్‌పై కాళ్లుపెట్టి ట్రోలింగ్‌కు లోనయ్యాడు. ఇలా చేయడం సరికాదని మాజీ క్రికెటర్లు, అభిమానులు ఆక్షేపించారు. తనపై వస్తున్న విమర్శలు ట్రోలింగ్‌పై దాదాపు రెండువారాల తర్వాత మిచెల్‌మార్ష్ స్పందించారు సోషల్‌మీడియాలో వస్తున్న ఆఫోటోలో ఎలాంటి అమర్యాద ప్రవర్తన కనిపించడంలేదు. దానిగురించి తీవ్రంగా ఆలోచించాలని అనుకోవడంలేదు.అసలు నేను సోషల్‌మీడియాను ఎక్కువ చూడనని కానీ సహచరులు, స్నేహితులు దానిగురించే చెప్పారని, కానీ నాకుమాత్రం అందులో ఎలాంటి తప్పుకనిపించడంలేదని వెల్లడిం చాడు. వన్డే ప్రపంచకప్‌ను సాధించిన అనంతరం ఆసీస్‌క్రికెటర్లు సంబరాలుచేసుకున్నారు. ఈక్రమంలో మార్ష్‌ట్రోఫీపై కాళ్లుపెట్టిన ఫోటోలను ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీగా పెట్టాడు. దీనితో మార్ష్‌పై సోషల్‌మీడియాలో విమర్శలు వెల్లువెతానతయి. ఇదే క్రమంలో భారత్‌లో మార్ష్‌పైనా కేసునమోదుకావడంగమనార్హం. ఉత్తరప్రదేశ్ ఆలీగడ్‌కు చెందిన ఆర్టీఐ కార్యకర్త పండిట్‌కేశవ్ ఇచ్చిన ఫిరానయదుమేరకు ఢిల్లీగేట్‌పోలీసులు కేసునమోదుచేసారు. ఇలా ట్రోఫీని అవమానించడంతోపాటు 140 కోట్లమంది భారతీయుల మనోభావాలను గాయపరిచాడని కేశవ్ తన ఫిర్యాదులో తెలిపాడు.

# సంపన్నుల్లో నంబర్ వన్ డీమార్ట్ దమానీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశంలో సంపన్నుల గురించిన ఆసక్తికరమైన జాబితాను హురున్ సెల్ఫ్ మేడ్ విడుదల చేసింది. ఆసక్తికరంగా ఇందులో ప్రఖ్యాత స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్, డీమార్ట్ స్టోర్ల వ్యవస్థాపకుడు రాధాకిషన్ దమానీ మొదటిస్థానాన్ని కైవసం చేసుకున్నారు. తన వ్యాపార సామ్రాజ్యాన్ని సొంతంగా నిర్మించుకున్న వ్యాపారవేత్తగా రిటైల్ చెయిన్ డీమార్ట్ వ్యవస్థాపకుడు రాధాకిషన్ దమానీ నిలిచారు. రూ.2.38 లక్షల కోట్ల మార్కెట్ విలువతో రాధాకిషన్ దమానీ హురున్ మిలీనియం 2023 టాప్-200 జాబితాలో మొదటి స్థానాన్ని పొందారు. ఇక రెండవ స్థానంలో ఫ్లిప్‌కార్ట్ వ్యవస్థాపకుడు బిన్నీ, సచిన్ బన్సాల్ నిలిచారు. వీరి మార్కెట్ విలువ రూ.1,19,472 కోట్లుగా ఉంది. మూడో స్థానంలో ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటోకు చెందిన దీపిందర్ గోయల్ రూ.86,835 కోట్ల మార్కెట్ విలువతో నిలిచారు. అలాగే



డ్రీమ్ 11 వ్యవస్థాపకులు హారిష్ జైన్, భవిత్ సేథ్ ఈక్విటీ సంపద విలువ రూ.66,452 కోట్లుగా ఉంది. నాలుగో స్థానంలో స్విగ్గీ వ్యవస్థాపకులు హర్ష్ మజేటి, నందన్ రెడ్డి నిలిచారు. అలాగే టాప్-10లో రేజర్‌పేకు చెందిన హర్షిల్ మాథుర్, శశాంక్ కుమార్ రూ.62,384 కోట్లు, మాక్స్ హెల్త్‌కేర్ అభయ్ సోయి రూ.55,085 కోట్లు, పేటిఎం విజయ్ శేఖర్ శర్మ రూ.54,328 కోట్లు, జేరోధాకు చెందిన నిఖిల్ సోదరులు రూ.50,630 కోట్ల మార్కెట్ విలువ కలిగి ఉన్నట్లు హురున్ నివేదిక ప్రకారం వెల్లడైంది. మొత్తం సంపన్నుల జాబితాలో 38 మంది కంపెనీల వ్యవస్థాపకులు ఐఐటి ఢిల్లీ నుంచి, 24 మంది ఐఐటి బాంబే నుంచి, 20 మంది ఐఐటి ఖరగ్‌పూర్ విద్యార్థులున్నారు. ఇక నగరాల వారీగా జాబితాను పరిశీలిస్తే, జాబితాలో ఉన్న వ్యవస్థాపకులు 23 నగరాలకు చెందినవారు. ఇందులో బెంగళూరు నుంచి 129 మంది, ముంబై నుంచి 78 మంది, గురుగావ్-న్యూఢిల్లీ ప్రాంతం నుంచి 49 మంది ఉన్నారు. ఈ జాబితాలో జెప్టో స్థాపకుడు కైవల్య వోహ్రా 21 యేళ్లతో అత్యంత పిన్న వయస్కుడుగా నిలిచారు.

# మరోసారి పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర

**ముంబై, డిసెంబరు 1:** డిసెంబర్ మొదటి తారీఖున ఎప్పటి మాదిరిగానే దేశంలోని చమురు కంపెనీలు గ్యాస్ ధరలను సవరించాయి. ప్రస్తుతం తాజాగా పెరిగిన ధరలు శుక్రవారం నుంచి అమల్లోకి వస్తాయని గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ప్రకటించాయి. దీనికి ముందు నవంబరు 16న ఛత్ పండుగ రోజున కమర్షియల్ సిలిండర్ ధరలను రూ.50 చొప్పున తగ్గించిన కంపెనీలు డిసెంబరు 1న మాత్రం ఒక్కో సిలిండరుపై రూ.21 పెంచుతున్నట్లు ప్రకటించాయి. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో కొనసాగుతున్న ద్రవ్యోల్బణ సమయంలో ప్రజల పెరిగిన 19 కేజీల గ్యాస్ సిలిండర్ల ధరలను పరిశీలిస్తే, దేశ రాజధాని ఢిల్లీలో రూ.1,796.50గా ఉండగా, కోల్‌కతాలో రూ.1,908 వద్ద విక్రయించబడుతున్నాయి. ఇదే క్రమంలో ముంబైలో కమర్షియల్ సిలిండర్ పెరిగిన ధర రూ.1,749గా ఉండగా, చెన్నైలో అత్యధికంగా రూ.1,968.50గా కొనసాగుతున్నాయి. ఇక హైదరాబాద్‌లో 19 కిలోల సిలిండర్ రేటు రూ.2,002గా ఉంది. ఇదే




పై మరింత భారం పడే ప్రకటన వెలువడింది. వ్యాపారులు వినియోగించే 19 కేజీల వాణిజ్య సిలిండర్ల ధరలను చమురు కంపెనీలు మరోసారి పెంచాయి. క్రమంలో గృహ వినియోగదారుల 14 కిలోల డొమెస్టిక్ సిలిండర్ల ధరలను చమురు కంపెనీలు యధాతథంగా కొనసాగిస్తున్నాయి. దీపావళి సమయంలో భారీగా ఒక్కో సిలిండర్ ధరను తగ్గిస్తూ దేశ ప్రజలకు ఉపశమనం కలిగించిన విషయం విదితమే. ఈ క్రమంలో ప్రధాన నగరాల్లో రేట్లను పరిశీలిస్తే, ఢిల్లీలో రూ.903, కోల్‌కతాలో రూ.929, ముంబైలో రూ.902.50, చెన్నైలో 918.50 రూపాయల వద్ద విక్రయించబడుతున్నాయి.

# ఫ్లెయిర్ రైటింగ్ లిస్టింగ్ భేష్

**ముంబై, డిసెంబరు 1:** ప్రముఖ పెన్నుల తయారీ సంస్థ 'ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్' షేర్లు శుక్రవారం స్టాక్ ఎక్ఛేంజీల్లో నమోదయ్యాయి. ఈ మధ్య ఐపిఒకి వచ్చిన ఇతర కంపెనీల తరహాలోనే ఫ్లెయిర్ కూడా ఇన్వెస్టర్లకు మంచి లాభాలను తీసుకొచ్చింది. ఇష్యూ ధర రూ.304తో పోలిస్తే దాదాపు 65శాతం లాభంతో షేర్లు లిస్టయ్యాయి. బిఎస్ఇలో రూ.503 వద్ద, ఎన్ఎస్ఇలో రూ.501 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఫలితంగా కంపెనీ మార్కెట్ విలువ లిస్టింగ్‌లో రూ.4,771 కోట్లుగా నమోదైంది. ఐపిఒలో




షేర్లు అలాట్ అయిన వారు కనీసం 49 షేర్లపై రూ.14,896 పెట్టుబడిగా పెట్టారు. ఈ లెక్కన వీరు కనీసం రూ.9,653 లిస్టింగ్ లాభాలను పొందారు. ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ ఐపిఒకు మొత్తంగా 46.68 రెట్ల స్పందన కనిపించింది. ఇష్యూలో భాగంగా 1,44,13,188 షేర్లు జారీ చేయగా, 67,28,33,455 షేర్లకు బిడ్లు నమోదయ్యాయి. మొత్తం రూ.593 కోట్ల సమీకరణ లక్ష్యంతో పబ్లిక్ ఇష్యూకి రాగా, దాదాపు రూ.20వేల కోట్లు విలువ చేసే షేర్లకు బిడ్లు అందాయి. క్యూఐబి విభాగంలో 115.60 రెట్లు, ఎన్ఐఐల నుంచి 33.37 రెట్లు, రిటైల్ విభాగంలో 13.01 రెట్ల స్పందన వచ్చింది. ఐపిఒ ద్వారా సమకూరిన నిధులను కంపెనీ గుజరాత్‌లో తయారీ కేంద్రాన్ని నెలకొల్పడానికి ఉపయోగించనుంది. మరికొన్ని నిధులను నిర్వహణ మూలధన అవసరాలకు వాడుకోనున్నట్లు తెలిపింది. రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకూ కొన్ని నిధులను కేటాయిస్తామని వెల్లడించింది. 'ఫ్లెయిర్' బ్రాండ్‌తో 45 యేళ్లుగా ఈ కంపెనీ పెన్నులను విక్రయిస్తోంది.

# రూ.2వేల నోట్లు గడువుపై వెసులుబాటు: ఆర్బీఐ

**ముంబై, డిసెంబరు 1:** దేశంలో పెద్దనోట్లను క్లీన్ నోట్ పాలసీ కింద కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకున్న విషయం విదితమే. ఈ క్రమంలో రూ.2వేల నోట్లను ప్రజల నుంచి బ్యాంకులు, పోస్టాఫీసులు, రిజర్వ్ బ్యాంకు కార్యాలయాల ద్వారా ఆర్‌బిఐ వెనక్కి తీసుకుంటున్న విషయం విదితమే. ఈ క్రమంలో డిసెంబర్ 1, 2023న వీటికి సంబంధించి ఆర్‌బిఐ కీలక ప్రకటనను విడుదల చేసింది. ఇప్పటి వరకు మొత్తం సర్క్యులేషన్లోని రూ.2 వేల నోట్లలో 97.26 శాతం వెనక్కి తిరిగి వచ్చాయని ప్రకటించింది. ఇదే క్రమంలో ఇంకా వెనక్కి రావాల్సిన 2.74 శాతం నోట్ల చెలామణి విలువ రూ.9,760 కోట్లుగా ఉన్నట్లు స్పష్టం చేసింది. ఇప్పటికీ ఇంకా నోట్లను హోల్డ్ చేస్తున్న వ్యక్తులు వాటిని వెసులుబాటును కొనసాగిస్తోంది. వాస్తవానికి బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేయడం ద్వారా రూ.2వేల నోట్లను వెనక్కి తీసుకునేందుకు గడువు రెండు నెలల కిందటే ముగిసింది. మే 19, 2023లో రూ.2వేల నోట్లను ప్రవేశపెట్టిన ప్రయోజనం పూర్తైందని, అందువల్ల వాటిని చెలామణి నుంచి వెనక్కి తీసుకోవాలని నిర్ణయించినట్లు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. మే 19వ తేదీ నుంచి జులై 31వ తేదీ నాటికి 88 శాతం మేర నోట్లు తమ వద్ద జమ అయినట్లు రిజర్వ్ బ్యాంకు గతంలో నివేదించింది. దేశంలో పెద్దనోట్లను క్లీన్ నోట్ పాలసీ కింద కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకున్న విషయం విదితమే. ఈ క్రమంలో రూ.2వేల నోట్లను ప్రజల నుంచి బ్యాంకులు, పోస్టాఫీసులు, రిజర్వ్ బ్యాంకు కార్యాలయాల ద్వారా ఆర్‌బిఐ వెనక్కి తీసుకుంటున్న విషయం విదితమే. ఈ క్రమంలో డిసెంబరు 1, 2023న



వీటికి సంబంధించి రిజర్వ్ బ్యాంకు కీలక ప్రకటనను విడుదల చేసింది. ఇప్పటి వరకు మొత్తం సర్క్యులేషన్‌లోని రూ.2వేల నోట్లలో 97.26శాతం వెనక్కి తిరిగి వచ్చాయని ప్రకటించింది. ఇదే క్రమంలో ఇంకా వెనక్కి రావాల్సిన 2.74 శాతం నోట్ల చెలామణి విలువ రూ.9,760 కోట్లుగా ఉన్నట్లు స్పష్టం చేసింది. ఇప్పటికీ ఇంకా నోట్లను హోల్డ్ చేస్తున్న వ్యక్తులు వాటి వెసులుబాటును కొనసాగిస్తున్నారు.

## వాణిజ్యం

వాస్తవానికి బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేయడం ద్వారా రూ.2వేల నోట్లను వెనక్కి తీసుకునేందుకు గడువు రెండు నెలల కిందటే ముగిసింది. మే 19, 2023లో రూ.2వేల నోట్లను ప్రవేశపెట్టిన ప్రయోజనం పూర్తైందని, అందువల్ల వాటిని చెలామణి నుంచి వెనక్కి తీసుకోవాలని నిర్ణయించినట్లు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. మే 19వ తేదీ నుంచి జులై 31వ తేదీ నాటికి 88 శాతం మేర నోట్లు తమ వద్ద జమ అయినట్లు ఆర్‌బిఐ గతంలో నివేదించింది. రిజర్వ్ బ్యాంకు దేశంలో తనకు ఉన్న 19కేంద్రాల్లో 2వేల నోట్లను మార్చుకునేందుకు వెసులుబాటును కొనసాగిస్తోంది. అయితే తాజాగా ముంబైలోని బేలాపూర్ రిజర్వ్‌బ్యాంకు కార్యాలయం వద్ద అనేక మంది రూ.2వేల నోట్లను మార్చుకునేందుకు భారీగా రావడంతో పెద్ద క్యూ ఏర్పడింది. మహారాష్ట్రలోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు తమ వద్ద చిన్న మొత్తంలో ఉన్న నోట్లను మార్చుకునేందుకు వచ్చారు. అయితే ముంబై మహానగరంలో స్థలం కొరత కారణంగా రోడ్డు పక్కను కార్యాలయం ఉండడం వల్ల ఇతర ఆఫీసుల్లోమాదిరిగా టెంట్ వంటి ఏర్పాటు చేయడం కుదరలేదని అధికారులు చెబుతున్నారు.

# సిమెంట్ స్టాక్స్‌పై ఎగ్జిట్‌పోల్స్ ఎఫెక్ట్

**ముంబై, డిసెంబరు 1:** సిమెంట్ ధరలపైఅసెంబ్లీ ఎన్నికల ప్రభావం దండిగా ఉంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్‌పోల్స్ వెల్లడి కావడంతో సిమెంట్ కంపెనీల స్టాక్స్ ర్యాలీ తీసాయి. ఈ ఎగ్జిట్‌పోల్స్ సర్వేలవల్ల వచ్చే ప్రభుత్వం యధావిధిగా ఉంటే కార్మికులు అందుబాటులోకి వస్తారని అంటున్నారు. డిమాండ్, కార్మికుల అందుబాటు వంటి వాటిపై ఎఫెక్ట్ చూపిస్తాయని చెపుతున్నారు. అదానీ గ్రూప్ పరిధిలోని ఎసిసి, అంబుజా సిమెంట్ బిర్లా కార్పొరేషన్, జెకెలక్ష్మి సిమెంట్, ప్రిస్మ్‌జాన్సన్, హీడెల్‌బర్గ్ సిమెంట్ ఇతర సంస్థలు అన్నీ కూడా ముందుకు నడిచాయి. బిఎస్ఇలో అదానీ ఎసిసి, అంబూజా సిమెంట్ షేర్లు 1-2శాతం పెరిగాయి. బిర్లా కార్పొరేషన్, ప్రిస్మ్, హీడెల్‌బర్గ్ షేర్లు 4-5 శాతంపెరిగాయి. ఇండియా సిమెం ట్స్ ఒకటిశాతం, శ్రీసిమెంట్, ది రామ్కో సిమెంట్స్ 1-2శాతం చొప్పున పెరిగాయి. అతిపెద్ద సిమెంట్‌స్టాక్ అల్ట్రాటెక్‌సిమెంట్స్ మాత్రం స్వల్పంగా తగ్గింది. కేశోరామ్‌తో సంస్థచేసుకునే డీల్‌ప్రభావం ఈ షేర్లపై పడింది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రాగలదన్న అంచనాలు, మధ్యప్రదేశ్‌లో బిజెపికే బలం అన్న విశ్లేషణలు ఇందుకు ఊతం ఇస్తున్నాయి. ఇపుడు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా ఇపుడు తెలంగాణా, మిజోరమ్‌లలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయని చెప్పక తప్పదు.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైన బెంచ్‌మార్క్ సూచీలు చివరికి అదే జోష్‌లో కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 493 పాయింట్లు పెరిగి 67,481.90వద్ద నిలిచింది. నిఫ్టీ 135 పాయింట్లు పెరిగి 20,267.90 పాయింట్ల నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 333 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 474 పాయింట్ల మేర లాభపడింది. ఈ క్రమంలో ఆటో రంగానికి చెందిన షేర్లు మార్కెట్లను నష్టాలతో కిందకు లాగినప్పటికీ, పవర్, ఎఫ్ఎంసిజి రంగాల షేర్లు మంచి లాభాలతో సపోర్ట్ చేశాయి. ఎన్ఎస్ఇలో ఐటిసి, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, ఎల్‌టి, బ్రిటానియా, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, కోల్ ఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అపోలో హాస్పిటల్స్, యుపిఎల్, టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌టిఐఎం, పవర్ గ్రిడ్‌కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే, బిపిసిఎల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హిందాల్కో, గ్రాసిమ్ ఇండియా, టాటా కన్స్యూమర్‌తో పాటు మరిన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో విప్రో, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, హీరో మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ లైఫ్, బజజ్ ఆటో, డాక్టర్ రెడ్డీస్, మారుతి సుజుకి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా మోటార్స్, కోటాక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఒఎన్‌జిసి, ఇన్ఫోసిస్, టైటాన్, హెచ్‌సిఎల్ టెక్, దివీస్ ల్యాబ్స్, ఐషర్ మోటార్స్, టెక్ మహీంద్రా కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.